ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
చిత్తూరు
బుధవారం, 23 ఆగస్టు 2017 | 16



నిధులున్నా వినియోగమేదీ?

మదనపల్లె మున్సిపాలిటీలో మురిగిపోతున్న నిధులు

కాలం చెల్లిపోయి వెనక్కి వెళ్లిపోతున్న రూ.కోట్లు

వివరాలు 6వ పేజీలో

మదనపల్లె పట్టణంలో కాలువలకు కూడా నోచుకోని సుబ్బయ్యపేట (పై చిత్రం) లాంటి వీధులెన్నో వున్నాయి.అభివృద్ధి చేయడానికి వివిధ పథకాల కింద మున్సిపాలిటీకి మంజూరవుతున్న కోట్లాది రూపాయలను వినియోగించు కోవడంలో పాలకవర్గం నిర్లక్ష్యం వహిస్తుండడం ప్రజలపాలిట శాపంగా మారింది.చివరకు ఆ నిధులకు కాలం చెల్లిపోవడంతో పనులు రద్దు కావడం, యథావిధిగా నిధులు వెనక్కి వెళ్లిపోవడం షరా మామూలైపోయింది.

బోసిపోయిన బ్యాంకులు

6

ఉద్యోగుల సమ్మెతో స్తంభించిన రూ.వెయ్యికోట్ల లావాదేవీలు

పని చేసిన ప్రైవేటు బ్యాంకులు



'తాత్కాలికుల' రెగ్యులరైజేషన్ X !

- ఈసీ ఎదుట 'ద్రావిడ' ప్రతిపాదన
- రగులుతున్న 'అవుట్ సోర్సింగ్'
- టైమ్ స్కేల్‌కోసం ఆందోళనాపథం

2

అడిగినవన్నీ ఇస్తా.. 3 నెలలు చూస్తా

- ఆపై పనితీరును లెక్కగడతా
- రుయా ఆస్పత్రి సందర్శనలో వైద్య సిబ్బందితో కలెక్టర్ ప్రద్యుమ్న

వివరాలు 15లో..



రుయా వైద్యులతో కలెక్టర్ ప్రద్యుమ్న సమీక్ష



కదం తొక్కిన జానపదం

16

జనపదం వీడిన జానపదం అక్కడ చిందేసి ఆడింది. తెలియని హాయేదో చూపరుల మనసును ఆవరించింది. ద్రావిడ విశ్వవిద్యాలయంలో మంగళవారంనాటి జానపద దినోత్సవ అంగరంగ వైభవమిది.

ప్రభుత్వ భూములను మార్కెట్ ధరకు కొనడం.. భూ సమీకరణ ద్వారా ప్రైవేటు భూములను సేకరించడం...ల్యాండ్ బ్యాంకింగ్‌పై తుడా కసరత్తు ప్రారంభించింది. నాలుగు నియోజక వర్గాల పరిధిలోని 9 మండలాల్లో భారీఎత్తున భూములను సేకరించడంపై దృష్టి పెట్టింది. తుడాకు మెరుగైన ఆర్థిక వనరుల్లేని క్రమంలో సేకరించనున్న భూముల్లో లేఔట్లు వేయాలని నిర్ణయించింది.



ల్యాండ్ బ్యాంకుపై తుడా కసరత్తు

- ప్రభుత్వ భూముల గుర్తింపునకు శ్రీకారం
- పూలింగ్ ద్వారా ప్రైవేటు భూముల సేకరణ
- సహకరించాలని రెవెన్యూ యంత్రాంగాన్ని అభ్యర్థించిన చైర్మన్ నరసింహయాదవ్

వివరాలు 15లో..

'ద్రావిడ'లో 'తాత్కాలికుల' రెగ్యులరైజేషన్ !

● ఎగ్జిక్యూటివ్ కమిటీ ఎదుట ప్రతిపాదన

● టైమ్ స్కేల్‌కోసం 'అవుట్ సోర్సింగ్' ఉద్యోగుల ఆందోళన పథం

● నేడు వీసీ సత్యనారాయణతో భేటీ



ద్రావిడ వర్శిటీ ముఖద్వారం

కుప్పం: నియామకాలే ప్రశ్నార్థకమైన చోట, రెగ్యులరైజేషన్ ప్రతిపాదనలు ఊపందుకుంటున్నాయి. న్యాయబద్ధమైన తమ డిమాండును పట్టించుకోకుండా, అక్రమాలకు నెలవైన 'తాత్కాలిక' ఉద్యోగులను ఎలా రెగ్యులరైజ్ చేస్తారంటూ ద్రావిడ విశ్వవిద్యాలయంలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు రగిలిపోతున్నారు.

ద్రావిడ విశ్వవిద్యాలయం వీసీగా కడప రమణయ్య రాజ్యం నడుస్తున్న కాలంలో 2010వ సంవత్సరం ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి ఓ నోటిఫికేషన్ విడుదల చేశారు. 'పూర్తి తాత్కాలిక ప్రాతిపదికన' 34మందిని వివిధ స్థాయిల్లో భర్తీ చేశారు. ఈ సమయంలో పలు అక్రమాలు చోటు చేసుకున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నియామకాలపై హైకోర్టులో ఇప్పటికీ కోర్టులో కేసు నడుస్తోంది. అంతేకాదు.. అర్హత లేని కారణంతో 'తాత్కాలిక' ఉద్యోగుల్లో నలుగురిని తొలగించమంటూ కోర్టు ఆదేశాలు కూడా ఇచ్చిం ది. వీసీగా డాక్టర్ చల్లప్ప ఉన్న సమయంలో మిమ్మల్ని ఉద్యోగాలనుంచి ఎదుకు తొలగించరాదో పది రోజుల్లోగా వివరణ ఇవ్వాలంటూ అప్పట్లో పేర్కొన్నారు. కోర్టులో ఒక పక్క ఈ 'తాత్కాలిక' నియామకాలపై కేసు నడుస్తుండగానే, మరోవైపు ఇదే తాత్కాలిక ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలంటూ ఈనెల 9న రాష్ట్ర రాజధానిలో జరిగిన ద్రావిడ వర్సిటీ ఈసీ సమావేశం అజెండాలో ఓ అంశాన్ని చేర్చారు. ఇక్కడే అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు రంగంలోకి దిగారు. తమకు టైమ్ స్కేల్ అమలు చేయందే తాత్కాలిక ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసేందుకు తాము అంగీకరించబోమని, కచ్చితంగా అడ్డుకుని తీరుతామని వారు స్పష్టంగా ప్రకటించారు. ఇదే విషయాన్ని మంగళవారం అవుట్ సోర్సింగ్ ఉద్యోగులందరూ కలిసి ద్రావిడ విశ్వవిద్యాలయం వీసీ ఇ.సత్యనారాయణను కలిసి తెలిపారు. కనీసం మానవత్వంతో స్పందించి తమకు టైమ్ స్కేల్ అమలు చేయాలని వారు అభ్యర్థించారు. ఇదే అంశమై బుధవారంనాడు సమావేశమై చర్చించడానికి వీసీ అంగీకరించారు.

● కాలే కడుపులతో..

ద్రావిడ విశ్వవిద్యాలయంలో ప్రస్తుతం 291 మంది అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన 151 జీవోతో వీరి వేతనాలు కాస్తంత పెరిగాయి. అంటే ఎంతో కాదు- అటెండరు కేడరుకు రూ.12,000, క్లరికల్ విధులు నిర్వర్తించేవారికి రూ.15,000, సీనియర్ అసిస్టెంట్, ఆపై స్థాయి వారికి రూ.17,500 మాత్రమే. ఈ చిరు వేతనాలతోనే అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు కుటుంబాలను పోషించుకోవాల్సిన పరిస్థితి. అలాగని ఈ ఉద్యోగాలను వదిలిపెట్టి పోదామంటే.. వయసు మీరిపోయింది.

● ఏజెన్సీ ఓ భ్రమ..

చిత్తూరుకు చెందిన గౌసియా వాలంటరీ సొసైటీ అనే ఏజెన్సీ ద్వారా అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల నియామకం జరిగిందని, అందువల్ల వారితో తమకు ఎటువంటి సంబంధం లేదని ద్రావిడ విశ్వవిద్యాలయం ఉన్నతాధికారులు చెబుతుంటారు. ఈ ఏజెన్సీ అనేది ఒట్టి భ్రమ మాత్రమే. తమకు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులతో ఎటువంటి ప్రత్యక్ష, పరోక్ష సంబంధం లేదని గతంలో ఓ సందర్భంలో ఏజెన్సీ ప్రతినిధి రూ.100 విలువ కలిగిన బాండు పేపర్‌పై రాసి సంతకం పెట్టి ఇచ్చి ఉన్నాడు. అంతేకాదు.. అవుట్ సోర్సింగ్ ఉద్యోగులుగా వ్యవహరించే ఉద్యోగుల పీఎఫ్‌కు సంబంధించి ఉత్తర ప్రత్యుత్తరాలన్నీ నేరుగా ప్రభుత్వం, విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ద్వారానే జరుగుతున్నాయి. కాబట్టి తాము నేరుగా ద్రావిడ వర్శిటీకే చెందుతాము కానీ, ఏజెన్సీ ద్వారా నియామకమైన వారంకామని అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల వాదన. ఒకవైపు కోర్టులో కేసు నడుస్తుండగా తాత్కాలిక ప్రాతిపదికన నియమించిన 34 మంది ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయడానికి తొందరపడడం చట్టవిరుద్ధమని అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల వాదన. అయినా సరే, దాన్ని గురించి తాము ప్రశ్నించడంలేదని, తాత్కాలిక ఉద్యోగుల నియామకం తేదీ నాటికి అవుట్ సోర్సింగ్ ఉద్యోగులుగా పేర్కొంటున్నవారు ఎంతమంది విధుల్లో ఉన్నారో, వారందరికీ టైమ్ స్కేల్ అమలు చేయాలని మాత్రమే తాము కోరుతున్నామని అడుగుతున్నారు. ఇది జరగని నాడు.. తాత్కాలిక ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసే ప్రక్రియను అడ్డుకుని తీరుతామని హెచ్చరిస్తున్నారు.

ప్రకృతి వ్యవసాయంపై ఆసక్తి పెంచండి: కలెక్టర్

చిత్తూరు కలెక్టరేట్: సంపూర్ణ ప్రకృతి వ్యవసాయంపై రైతులు ఆసక్తి చూపాలని కలెక్టర్ పీఎస్ ప్రద్యుమ్న అన్నారు. మంగళవారం రాత్రి కలెక్టరేట్‌లో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై వివిధ శాఖల అధికారులతో సమీక్షాసమావేశాన్ని నిర్వహించారు. పాలీ హౌసెస్‌లో జిల్లాలో పండిస్తున్న పంటలు, ఎకరానికి ఏ మేర పంట ఉత్పత్తి జరుగుతున్నదీ వివరాలను ఉద్యానశాఖ అధికారి నుంచి అడిగి తెలుసుకున్నారు. పట్టు పురుగుల పెంపకం గదిని రైతులు నిర్మించుకునే విధంగా రైతులను జాగృతపరచాలని ఆదేశించారు. పట్టుదారం తీయడానికి అవసరమైన యంత్రసామగ్రిని ప్రభుత్వం 75శాతం సబ్సిడీతో అందిస్తుందని, దీన్ని రీలర్లు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పట్టు పురుగుల పెంపకానికి ట్రేలు, నేత్రికలను ప్రభుత్వం 75 శాతం సబ్సిడీతో ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జేసీ-2 చంద్రమౌళి, ట్రైనీ కలెక్టర్ కీర్తి చేకూరి, డీఆర్‌డీఏ పీడీ రవిప్రకాష్‌రెడ్డి, వ్యవసాయ, పశుసంవర్థక శాఖ, పట్టుశాఖల జేడీలు విజయ్‌కుమార్, వెంకట్రావ్, దేవకుమార్ పాల్గొన్నారు.



ప్రకృతి వ్యవసాయంపై అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రద్యుమ్న

రూ.వెయ్యికే మేలు జాతి విత్తన పొట్టేళ్లు



విత్తన పొట్టేళ్లను పంపిణీ చేస్తున్న పశు విశ్వవిద్యాలయ ఉపకులపతి డాక్టర్ హరిబాబు

పలమనేరు రూరల్: రూ.వెయ్యికే మేలు జాతి విత్తన పొట్టేళ్లను రైతులకు అందిస్తున్నామని, వీటి వల్ల సంతానోత్పత్తి చేసి తిరిగి వంద పొట్టేళ్లలో రెండు పొట్టేలు పిల్లలను పరిశోధనా కేంద్రానికి విక్రయించాలని పశు వైద్య విశ్వవిద్యాలయం వీసీ డాక్టర్ హరిబాబు తెలిపారు. రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకంలో భాగంగా మేలు జాతి పొట్టేళ్ల ఉత్పత్తే ధ్యేయంగా పశు వైద్య విశ్వవిద్యాలయం కృషి చేస్తోందన్నారు. పలమనేరు మండల క్యాటిల్ ఫారం వద్ద ఉన్న పశు పరిశోధనా కేంద్రంలో మంగళవారం కుప్పం రైతులకు విత్తనపు పొట్టేళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొర్రెల పెంపకందారులకు ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందని, దీనిని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కుప్పం నియోజకవర్గం చింతలపాళ్యం, దసమానాపల్లె, కె.గొల్లపల్లె, పొగురుపల్లె, అత్తినాటము గ్రామాలకు చెందిన 23 మంది రైతులకు విత్తనపు పొట్టేళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ రాఘవరావు, రిజిస్ట్రార్ అండ్ సైంటిస్టు డాక్టర్ గంగరాజు, ఫారం మేనేజర్, సైంటిస్టు సతీష్‌కుమార్, వెటర్నరీ డాక్టర్ వంశీ తదితరులు పాల్గొన్నారు.

బిల్లుల పెండింగుతో ఇళ్లు కట్టుకోలేకపోతున్నాం

హౌసింగ్ ఎండీకి లబ్ధిదారుల ఫిర్యాదు

కుప్పం: ప్రభుత్వం నుంచి రావాల్సిన బిల్లులు దీర్ఘకాలం పెండింగులో ఉండిపోతుండడంతో గృహ నిర్మాణాలు పూర్తి చేయలేకపోతున్నామని హౌసింగ్ ఎండీ కాంతిలాల్ దండేకు లబ్ధిదారులు ఫిర్యాదు చేశారు. కుప్పం మండలంలోని డీకేపల్లె, ఉర్లవోబనపల్లె, చీమనాయనిపల్లె పంచాయతీల్లో మంగళవారం కాంతిలాల్ పర్యటించారు. ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకంలో ఇళ్లు మంజూరైన లబ్ధిదారులను పలకరించారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ రూ.1.5 లక్షలతో ఇళ్లను నిర్మించుకోవడం కష్టంగా మారిందన్నారు. అన్నింటి ధరలు పెరిగిపోయిన ఈ కాలంలో ఈ చిన్నపాటి మొత్తం సరిపోవడం లేదని వాపోయారు. ఎలాగోలా చేతిలో డబ్బేసి నిర్మించు కుందామంటే, కనీసం బిల్లులు సకాలంలో మంజూరు కావడంలేదని ఫిర్యాదు చేశారు. ఏవేవో కంప్యూటర్ సమస్యలని చెబుతూ హౌసింగ్ సిబ్బంది బిల్లులు మంజూరు చేయకుండా ఆలస్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వివిధ దశల్లో ఇందువల్లే పక్కా ఇళ్లు పూర్తికాకుండా ఆగిపోతున్నాయని వివరించారు.బిల్లులు సత్వరం మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటామని లబ్ధిదారులకు కాంతిలాల్ హామీ ఇచ్చారు. గృహ నిర్మాణ శాఖ సీఈ శ్రీరాములు, డీఈ సుబ్రమణ్యం, ఏఈలు పాల్గొన్నారు.



ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథక లబ్ధిదారుల సమస్యలను వింటున్న కాంతిలాల్

నేడు మంత్రి అయ్యన్నపాత్రుడు రాక

చిత్తూరు కలెక్టరేట్: రాష్ట్ర రహదారులు, భవనాలశాఖ మంత్రి సీహెచ్ అయ్యన్నపాత్రుడు బుధ, గురువారాల్లో జిల్లా పర్యటనకు వస్తున్నట్లు కలెక్టర్ ప్రద్యుమ్న తెలిపారు. మంత్రి బుధవారం విజయవాడ నుంచి రైలులో బయలుదేరి రాత్రి 9.45 గంటలకు చిత్తూరు ఆర్‌అండ్‌బీ అతిథిగృహానికి చేరుకుని రాత్రికి అక్కడే బస చేస్తారు. గురువారం ఉదయం7.30గంటల నుంచి 10 గంటల వరకు చిత్తూరులో స్థానికంగా జరిగే కార్యక్రమాల్లో పాల్గొంటారు. 10 గంటలకు చిత్తూరు నుంచి కారులో బయలుదేరి 11.30 గంటలకు తిరుపతి ఆర్‌అండ్‌బి అతిథి గృహానికి చేరుకుంటారు. మధ్యాహ్నం 2.15 గంటలకు తిరుపతి నుంచి బయలుదేరి రేణిగుంట విమాశ్రయం చేరుకుంటారు. అక్కడనుంచి హైదరాబాదుకు వెళతారని తెలిపారు.

కొనసాగుతున్న తపాలా ఉద్యోగుల సమ్మె

మోటర్ బైక్ ర్యాలీ ● డీఆర్వోకు వినతిపత్రం



కలెక్టరేట్ వరకు ర్యాలీగా వెళ్తున్న తపాలా ఉద్యోగులు

చిత్తూరు కలెక్టరేట్: పెంచిన వేతనాలు అమలు చేయాలని, రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తిస్తూ సదుపాయాలు వర్తింపజేయాలని, పింఛను సౌకర్యం కల్పించాలని కోరుతూ గ్రామీణ తపాలా సేవకులు (జీడీఎస్) చేస్తున్న నిరవధిక సమ్మె మంగళవారం ఏడో రోజుకు చేరింది. జిల్లావ్యాప్తంగా రెండు వేల మందికి మించి డాక్ సేవకులు ఈనెల 16నుంచి నిరవధిక సమ్మె చేస్తున్నారు. సమ్మెలో భాగంగా మంగళవారం డాక్ ఉద్యోగులు హెడ్ పోస్టాఫీసు వద్ద నుంచి మోటర్ బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ ప్రకాశం రోడ్డు, రాజీవ్ గాంధీ రోడ్, గిరింపేట, రెడ్డిగుంట మీదుగా కలెక్టరేట్ చేరింది. జిల్లా రెవెన్యూ అధికారి ఎస్.రజియా బేగంను సంఘనేతలు కె.దామోదర్ నాయుడు, నారాయణస్వామి, జి.రామమూర్తిలు కల్సి వినతి పత్రం అందజేసారు. మోటర్ బైక్ ర్యాలీలో 400 మంది ఉద్యోగులు పాల్గొన్నారు. నిరసన దీక్షా శిబిరం వద్ద సీఐటీయూ నేతలు కల్సి తమ సంపూర్ణ మద్ధతు ప్రకటించారు. కాగా జీడీఎస్ ఉద్యోగులకు మద్ధతుగా బుధవారం తపాలా ఉద్యోగుల సంఘం (గ్రూప్-సీ) సమ్మెలో పాల్గొంటామని నాయకుడు ప్రసాద్ తెలిపారు.

చెక్‌బౌన్స్ కేసులో ఆరు నెలలు జైలు

చిత్తూరు లీగల్ : చెక్‌బౌన్స్ కేసులో ఓ మహిళకు చిత్తూరు 4వకోర్టు న్యాయమూర్తి ఆరు నెలలు జైలుశిక్ష విధించారు. చిత్తూరు వెంగళరావు నగర్ కాలనీకి చెందిన మాణిక్యమ్మ వ్యాపారం నిమిత్తం గిరింపేటకు చెందిన యుగంధర్ వద్ద రూ. 4 లక్షలు అప్పు తీసుకుని తీర్చలేకపోయింది. ఆమె ఇచ్చిన చెక్కు బౌన్స్ కావడంతో యుగంధర్ కోర్టును ఆశ్రయించారు. పూర్వాపరాలు పరిశీలించిన న్యాయమూర్తి మాణిక్యమ్మకు ఆరు నెలలు జైలుశిక్ష విధించారు. యుగంధర్‌కు బకాయి పడిన సొమ్ము మూడు నెలల్లో తీర్చాలని ఆదేశించారు.

తిరుమల ఏఎన్సీ కాటేజీలో చోరీ

3 సెల్‌ఫోన్లు, 8 గ్రాముల బంగారు చైనX , రూ.15 వేల నగదు అపహరణ

ఓ దొంగ అరెస్టు, పరారీలో ఇద్దరు



గదిలో చిందరవందరగా పడి ఉన్న వస్తువులు

తిరుమల: ఏఎన్సీ కాటేజీలోని రెండు గదుల్లో చోరీలు జరిగాయి. మూడు సెల్‌ఫోన్లు, ఎనిమిది గ్రాముల బంగారు చైనX , రూ.15వేల నగదు అపహరించుకెళ్లారు. సకాలంలో పోలీసులు స్పందించి ఓ దొంగను అరెస్టు చేయగా, ఇద్దరు పరారీలో ఉన్నారు. క్రైం సీఐ తుల సీరామ్ కథనం మేరకు.. శ్రీకాకుళం, కరీంనగర్‌కు చెందిన భక్తులు శ్రీవారి దర్శనార్థం సోమవారం తిరుమలకు వచ్చారు. ఏఎన్సీ (అంజనాద్రి కాటేజీ)లోని 369 నెంబరులోని ఏ, సీ గదులను అద్దెకు తీసుకున్నారు. గదులకు తాళాలు వేసి శ్రీవారి దర్శనార్థం క్యూలైన్‌లోకి వెళ్లారు. ఆ తర్వాత సోమవారం రాత్రి ముగ్గురు వ్యక్తులు గదులకు వేసి తాళాలను తొలగించి లోపలకు వెళ్లారు. ఓ గదిలో రెండు సెల్‌ఫోన్లు, మరో గదిలో ఓ సెల్‌ఫోన్‌తో పాటు రూ.15 వేల నగదు, ఎనిమిది గ్రాముల బంగారు చైన్‌ను అపహరించుకెళ్లారు. మంగళవారం భక్తుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు వేలి ముద్రలను సేకరించి దర్యాప్తు వేగవంతం చేశారు. గంటల వ్యవధిలోనే సెల్‌ఫోన్ ఆధారంగా గుంటూరుకు చెందిన సూర్యనాయుడు అనే దొంగను అరెస్టు చేశారు. అలాగే పరారీలో ఉన్న విజయవాడకు చెందిన నాని, శివ అనే ఇద్దరు దొంగల కోసం గాలిస్తున్నారు. వీరిని కూడా త్వరలోనే అరెస్టు చేస్తామని సీఐలు తులసిరామ్, వెంకటరవి తెలిపారు.



భక్తులను విచారిస్తున్న పోలీసులు

పోలీసు కస్టడీకి ధనంజయులు నాయుడు

ఏర్పేడు: ఏర్పేడు ప్రమాద ఘటన, ఇసుక అక్రమ రవాణా కేసులో మూడవ నిందితుడుగా ఉన్న ధనంజయులు నాయుడుకు శ్రీకాళహస్తి న్యాయస్థానం 14 రోజులు రిమాండు విధించింది.దీంతో ఆయన సోమవారం సాయంత్రం నుంచి శ్రీకాళహస్తి సబ్‌జైల్‌లో ఉన్నారు. సోమవారం అర్ధరాత్రి ధనంజయులు నాయుడికి గుండె నొప్పి రావడంతో కోర్టు అనుమతితో శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ ఛాతికి సంబంధించిన వైద్యులు లేకపోవడంతో తిరుపతి రుయాకు రెఫర్ చేశారు. ప్రస్తుతం ఆయన రుయాస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. కాగా, ఆయనను పోలీసు కస్టడీకి అనుమతించాలని ఏర్పేడు పోలీసులు కోరడంతో కోర్టు మంగళవారం అనుమతించింది. దీంతో 23వ తేదీ బుధవారం ఉదయం 10 గంటల నుంచి 26వ తేదీ వరకు ఆయనను పోలీసు కస్టడీకి తీసుకుంటామని ఏర్పేడు ఎస్ఐ వెంకటరమణ తెలిపారు.

మూడేళ్ల చిన్నారికి డెంగ్యూ

కేవీపల్లె: మండలంలోని గర్నిమిట్ట పీహెచ్‌సీ పరిధిలో ఉన్న చింతమంచులపల్లె గ్రామంలో కె.యశశ్రీ (3) డెంగ్యూవ్యాధికి గురైంది.ఆ చిన్నారిని తిరుపతి రుయాకు తరలించినట్లు మలేరియా సబ్‌యూనిట్ అధికారి లక్ష్మీనారాయణ తెలిపారు. మంగళవారం గ్రామంలో ఆయనతోపాటు సూపర్‌వైజర్ బహువుద్దీన్ తదితరులు ఆరోగ్య పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించారు. దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించి, మురుగునీటి కాలువల్లో అబెట్ స్ప్రే చేయించారు. జ్వరాలు సోకినట్లయితే వెంటనే ప్రభుత్వాసుపత్రిలో పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.

మదనపల్లెలో దారుణహత్య

విషమ పరిస్థితిలో మరోవ్యక్తి..

పోలీసుల అదుపులో ఒకరు





హత్యకు గురైన వ్యక్తి - విషమ పరిస్థితిలో వున్న వ్యక్తి

మదనపల్లె అర్బన్: మదనపల్లె పట్టణం ఆంజనేయస్వామిగుడి వీధిలోని బాహుదా కాలువ పక్కన 30 ఏళ్ల గుర్తు తెలియని దారుణహత్యకు గురయ్యాడు. పట్టణ సీఐ నిరంజనX కుమార్ తెలిపిన వివరాల మేరకు.. కాలువ పక్కనే గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం పడివుండటం, ఆ పక్కనే గుర్తుతెలియని మరోవ్యక్తి తీవ్రంగా గాయపడి అపస్మారక స్థితిలో పడివుండటాన్ని గమనించి పోలీసులకు స్థానికులు సమాచారం అందించారు. సీఐ నిరంజనX కుమార్, ఎస్ఐ గంగిరెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన వ్యక్తిని ప్రభుత్వాసుపత్రికి తరలించి, అనంతరం మృతదేహాన్ని పరిశీ లించారు. మృతదేహంపై గాయాలు ఉండటాన్ని గుర్తించారు. అయితే మృతదేహాన్ని పక్కనే వున్న ఓ గుడిసెలో నుంచి ఈడ్చుకొచ్చి కాలువ పక్కన పడేసినట్లు గుర్తులు స్పష్టంగా కనబడుతుండటంతో పోలీసులు గుడిసె లోపల పరిశీలించారు. గుడిసెలో మద్యం బాటిళ్లు, వాటర్ ప్యాకెట్లు, రక్తపు మరకలు పడివుండటాన్ని గమనించారు. దీన్ని హత్యగా భావించిన పోలీసులు గుడిసెలో నివాసముంటున్న శవాల భాస్కర్‌ను అదుపులోకి తీసుకుని విచారించారు. ముగ్గురు కలసి మద్యం తాగేందుకు రాత్రి 9 గంటల సమయంలో గుడిసె వద్ద కొచ్చారని, అర్ధరాత్రి 2 గంటల తరువాత వారు ముగ్గురూ కర్రలతో పరస్పర దాడులు చేసుకున్నట్లు చెప్పాడు. రెండు గంటల తరువాత తాను గుడిసెలో నిద్రపోయానని, తెల్లవారుజామున 5 గంటల సమయంలో నిద్రలేచి చూ డగా గుడిసె పక్కన వ్యక్తి మృతి చెంది ఉండటం, మరోవ్యక్తి తీవ్రంగా గాయపడి ఉం డటాన్ని గమనించినట్లు వివరించాడు. ఆ ముగ్గురి పేర్లు, చిరునామా తనకు తెలియ దని.. వారంరోజుల కిందట ఓ మద్యం దుకాణం వద్ద పరిచయమైనట్లు తెలిపాడు. అప్పటి నుంచి మద్యం తాగేందుకు రాత్రిపూట గుడిసె వద్దకు వస్తున్నారని పోలీసులకు చెప్పాడు. అయితే మృతుడి కుడిచేయి, రొమ్ము ఎడమవైపు భాగంలో లక్ష్మి అని ఇంగ్లీష్ అక్షరాలతో పచ్చబొట్లు ఉన్నాయి. దీన్నిబట్టి చూస్తే ఇది మద్యం మత్తులో జరిగిన హ త్యా లేక వేరే ఇతర కారణాల వల్ల జరిగిందా అనే కోణంలో పోలీసులు ఆలోచిస్తున్నా రు. గాయపడి విషమ పరిస్థితిలో వున్న ఆ వ్యక్తికి ఆసుపత్రి డాక్టర్లు మెరుగైన చికిత్స అందిస్తున్నారు. కాగా పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. భాస్కర్ చెప్పిన వివరాల మేరకు పలు కోణాల్లో కేసు దర్యాప్తు ముమ్మరం చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ హత్యకు సంబంధించి పట్టణానికి చెందిన వెంక టేష్ అనేవ్యక్తి పరారీలో ఉన్నట్లు పోలీసులు చెబుతున్నారు. హతుడి పేరు, చిరునామా తెలియకపోవడంతో కేసు దర్యాప్తుపై పోలీసులు సతమతమవుతున్నారు. కాగా హతుడికి సంబంధించిన కుటుంబీకులు, బంధువులు ఎవరైనా ఉంటే వెంటనే టూటౌనX పోలీస్ స్టేషనX వద్దకు రావాలని ఎస్ఐ గంగిరెడ్డి తెలిపారు. ఈ హత్యకు సంబంధించిన వివరాలు పోలీసుల విచారణలో తేలాల్సి ఉంది.

గేదెను కాపాడబోయి

విద్యుదాఘాతంతో బాలుడి మృతి

నారాయణవనం: గేదెను మేతకు తోలుకు వెళ్లిన ఓ బాలుడు విద్యుదాఘాతానికి గురై మృతి చెందాడు. నారాయణవనం మండలంలోని తిరువట్యం దళితవాడకు చెందిన ఏకోబు, లక్ష్మి కుమారుడు కె.జానX (15) మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు. మూడు రోజులుగా జానX పాఠశాలకు వెళ్ళకపోవడంతో అతన్ని మందలించిన తల్లిదండ్రులు మంగళవారం ఇంట్లోని గేదెలను మేత కోసం తోలుకెళ్లమన్నారు. వాటిని మేత కోసం తీసుకెళ్తుండగా పొలంలో విద్యుతX స్తంభానికి కట్టిన స్టేవైరుకు ఓ గేదె రాసుకుంటూ వెళ్లి విద్యుదాఘాతానికి గురై కుప్ప కూలింది. గేదెను లేపడం కోసం దాన్ని పట్టుకున్న జానX విద్యుదాఘాతానికి గురయ్యాడు. చుట్టుపక్కల రైతులు గమనించి విద్యుతX సరఫరా నిలిపివేసి జానX ను ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. విద్యుతX శాఖ అధికారుల నిర్లక్ష్యంతోనే తమ బిడ్డ మృతి చెందాడంటూ బాలుడి తల్లిదండ్రులు, గ్రామస్తులు చెన్నై-తిరుపతి జాతీయ రహదారిపై బైఠాయించారు. తహసీల్దార్ వచ్చి న్యాయం చేసేంత వరకు తాము ధర్నా విరమించబోమని తేల్చి చెప్పారు. డీఎస్పీ నాగభూషణరావు సంఘటనా స్థలానికి చేరుకుని ప్రభుత్వపరంగా అన్ని విధాలా ఆదుకుంటామని చెప్పడంతో ధర్నా విరమించారు. ఆయన వెంట నారాయణవనం ఎస్ఐ బాబు, పుత్తూరు ఎస్ఐ హనుమంతప్ప ఉన్నారు.





మృతి చెందిన బాలుడు

మృత్యువాత పడ్డ గేదె



ధర్నా చేస్తున్న గ్రామస్థులు

రూ.3.64లక్షల విలువైన

గంజాయి పట్టివేత

రేణిగుంట రైల్వేస్టేషన్లో ఇద్దరు ఒడిశావాసుల అరెస్టు

రేణిగుంట: రేణిగుంట రైల్వేస్టేషనX లో మంగళవారం సాయంత్రం రూ.3.64 లక్షల విలువైన గంజాయిని పట్టుకుని, ఇద్దరిని అరెస్టు చేశారు. ఒడిశాకు చెందిన శంకరాచారి (30), సంతోష్ నాహక్ (28) అనే ఇద్దరు 26 గంజాయి బండిళ్లను తీసుకుని గుజరాత్ వెళ్లడానికి రైల్వేస్టేషన్‌లోని ప్లాట్‌ఫారం ఒకటిలో వేచి ఉన్నారు. రైల్వే ఆర్‌పీఎఫ్, జీఆర్‌పీ పోలీసులు వారిపై అనుమానంతో అదుపులోకి తీసుకున్నారు. విచారణలో గంజాయి తీసుకెళుతున్నట్లు తేలింది. దీంతో వారి వద్ద ఉన్న బండిళ్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అరెస్టు చేసి, ఎన్‌డీపీఎస్ యాక్ట్‌తో పెట్టారు. నిందితులను నెల్లూరు రైల్వే కోర్టుకు తరలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



గంజాయి బండిళ్లు, నిందితులు

టీ కొట్టు యజమాని దారుణహత్య

- ఇనుపరాడ్లతో కొట్టి చంపారు
- రేణిగుంట పారిశ్రామికవాడలో దుర్ఘటన
- సైకో తిరుగుతున్నాడంటున్న స్థానికులు!

రేణిగుంట: ఓ టీకొట్టు యజమాని రేణిగుంట పారిశ్రామిక వాడలో దారుణహత్యకు గురయ్యాడు. పోలీసుల కథనం మేరకు.. పూతలపట్టు మండలం వడ్డేపల్లె గ్రామానికి చెందిన బాబు (45) రేణిగుంట - తిరుపతి ప్రధాన రహదారిలోని పారిశ్రామికవాడలో స్థిరపడ్డాడు. 20 ఏళ్లుగా ఇక్కడ టీ, చిల్లర కొట్టు పెట్టుకుని జీవనం సాగిస్తున్నాడు. కుటుంబ కలహాల కారణంగా కొన్నేళ్లుగా ఆయన భార్య వేరుగా ఉంటున్నారు. దీంతో తన ఇద్దరు పిల్లలు ఆకాష్, సువర్ణలను హాస్టల్‌లో ఉంచి చదివిస్తున్నాడు. రోజులాగానే టీ కొట్టులో నిద్రపోతున్న బాబును సోమవారం అర్ధరాత్రి గుర్తుతెలియని దుండగులు ఇనుపరాడ్లతో కొట్టి అతిదారుణంగా చంపారు. కేసును పక్కదారి పట్టించడానికి టీ కొట్టుకు నిప్పు పెట్టి పరారయ్యారు. విషయం తెలుసుకున్న ఆయన బిడ్డలు సంఘటనా స్థలానికి వచ్చి బోరున విలపించారు. బాబు అన్న రవినాయుడు, స్థానికుల ఫిర్యాదుతో రేణిగుంట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు మంగళవారం ఉదయం హత్యా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎస్వీ మెడికల్ కళాశాలకు తరలించి, కేసు నమోదు చేశారు. ఇదిలా ఉంటే.. పారిశ్రామికవాడలో సైకో తిరుగుతున్నాడని స్థానికులు కొందరు పోలీసులకు తెలిపారు. ఓ వ్యక్తి రక్తపు మరకలున్న దుస్తులతో తిరుగుతుండగా తాము చూశామని ఇంకొందరు చెప్పారు. ఈ నేపథ్యంలో హత్యకు కుటుంబ కలహాలు కారణమా? లేక సైకో పనా? అన్న కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



రక్తపు మడుగులో బాబు మృతదేహం



రోదిస్తున్న బిడ్డలు

చందాలు వసూలు చేస్తే కఠిన చర్యలు

గుడిపాల: వినాయక చవితిని పురస్కరించుకొని ఎవరైనా చందాలు వసూలుకు పాల్పడితే కఠినచర్యలు తప్పవని గుడిపాల ఎస్ఐ చంద్రశేఖర్ హెచ్చరించారు. పండగను నిర్వహించాలని డబ్బులు వసూలు చేయడం నేరమని తెలియజేశారు. ప్రతి గ్రామంలో చవితిని ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఆయన పిలుపు నిచ్చారు. చిత్తూరు-వేలూరు- చెన్నై హైవేపై వాహనాలను నిలబెట్టి వసూలు చేయవద్దని సూచించారు.



సీఎంను కలిసిన తవణంపల్లె టీడీపీ నేతలు

చిత్తూరు రూరల్: పూతలపట్టు నియోజకవర్గంలోని తవణంపల్లె మండల టీడీపీ నాయకులు నియోజకవర్గ ఇన్‌ఛార్జి లలితకుమారి ఆధ్వర్యంలో మంగళవారం రాజధాని అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును కలిశారు. మండలాభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు. మండల టీడీపీ ఏకగ్రీవంగా తీర్మానించిన ప్రతిపాదనలను సీఎంకు అందించారు. సీఎంను కలిసిన వారిలో మండల టీడీపీ కన్వీనర్ వేణుగోపాల్‌నాయుడు, నాయకులు జెట్టిపల్లె శ్రీనివాసులు, గిరి, కుమార్ ఉన్నారు.

యాదమరి పీహెచ్‌సీ తనిఖీ

యాదమరి: మండలంలోని సంతగేటు వద్ద ఉన్న పీహెచ్‌సీని మంగళవారం డీఎంఅండ్‌హెచ్‌వో విజయగౌరీ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆస్పత్రికి రోజూ ఎంత మంది పేషంట్లు వస్తారు, ఎంఆర్ టీకాలు ఎంత మేరకు పూర్తి చేశారని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలోని రికార్డులను తనిఖీ చేశారు. పీహెచ్‌సీ పైకప్పు ఊడిపోవడంతో పాటు వర్షపు నీరు గదుల్లోకి వచ్చి కరెంటు షాక్ కొడుతోందని సిబ్బంది ఆమె దృష్టికి తీసుకొచ్చారు. ఆస్పత్రిని పరిశీలించిన ఆమె ఔట్ పేషెంట్ విభాగాన్ని స్టాఫ్ క్వార్టర్స్‌లోకి మార్చాలని సూచించారు. సంబంధిత ఇంజనీరు ద్వారా ఆస్పత్రి భవనాన్ని పరిశీలించి వారి సూచన మేరకు తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తనూజ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



రికార్డులు తనిఖీ చేస్తున్న డీఎంఅండ్‌హెచ్‌వో విజయగౌరి

కలిజవేడు బీసీ కాలనీని సందర్శించిన అధికారులు

గంగాధరనెల్లూరు: కలిజవేడు బీసీ కాలనీని సర్పంచ్‌తో పాటు అధికారులు సందర్శించారు. ఆంధ్రజ్యోతి దినపత్రికలో ఈనెల 21వ తేదీన 'సమస్యలకు నిలయంగా కలిజవేడు బీసీకాలనీ' అనే శీర్షికన వార్తాకథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. ఈ కథనానికి స్పందించిన కలిజవేడు సర్పంచ్ కరుణాకర్ ఆచ్చారి, ఈవోఆర్డీ షేక్ అబ్దుల్ గఫూర్, పంచాయతీ కార్యదర్శి శివప్రసాద్ రెడ్డి సందర్శించారు. కాలనీలో తాగునీటి సింటెక్ ట్యాంక్ వద్ద మురికినీటి నిల్వలను కూలీలచే తొలగింపచేసారు. తర్వాత బ్లీచింగ్ పౌడర్‌ను చల్లించారు. అదేవిధంగా పులికంటి ఆదెమ్మకు సుమారు 80 ఏళ్ళు అవుతున్నా వృద్ధాప్య పింఛన్ రాలేదని తెలుసుకొని విచారించగా రేషన్ కార్డులో ఆమెపేరు నమోదు కాలేదని, జన్మభూమి (జేఏపీ)లో ఇచ్చిన రేషన్‌కార్డుల నెంబర్లకు పింఛన్ లబ్ధి పొందడానికి కంప్యూటర్‌లో నమోదైందని గుర్తించి పరిశీలిస్తామని అధికారులు వివరించారు. రేషన్ కార్డుల్లో పేర్లు నమోదు విషయంగా రెవెన్యూ కార్యాలయం, మీ-సేవ కేంద్రాల్లో సంప్రదించి ఎంట్రీలు వేయించుకోవాలన్నారు. కాలనీ ఇండ్లు విషయంగా పంచాయతీకి అనుకున్న విధంగా ఇళ్ళు మంజూరు కావడం లేదని, ఎక్కువ మందికి ఇవ్వలేకపోయారన్నారని, మిగిలిన ఇతర సమస్యలను అంచెలవారీగా పరిష్కరిస్తానని సర్పంచ్ కాలనీవాసులకు హామీ యిచ్చారు.



కలిజవేడు బీసీ కాలనీలో ట్యాంక్ వద్ద బ్లీచింగ్ చల్లిస్తున్న సర్పంచ్, ఈవోఆర్డీ

అనుమానాస్పదస్థితిలో యువకుడి మృతదేహం



చిత్తూరు టౌన్: చిత్తూరు చక్కెర ఫ్యాక్టరీ వెనుకవైపున ఉన్న రైల్వే పట్టాల సమీపంలో ఓ గుర్తుతెలియని యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు పోలీసులు గుర్తించారు. మంగళవారం ఉదయం చక్కర ఫ్యాక్టరీ వెనుకవైపున వెళుతున్న స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతుడు చిత్తూరుకు చెందిన వాడా లేక తమిళనాడుకు చెందిన వాడా అనే విషయాన్ని పోలీసులు విచారిస్తున్నారు. అయితే మృతుడి తల వెనుక భాగంలో బలమైన గాయాలు తగలడంతో తీవ్ర రక్తస్రావమై మృతి చెందినట్లు తెలుస్తోంది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చిత్తూరు ఆస్పత్రికి తరలించారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే ప్రసవాలు జరగాలి

తవణంపల్లె : ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలకు సంబంధించి నిర్దేశిత నెలవారి లక్ష్యాలను సిబ్బంది పూర్తిచేయాలని వైద్య వి దాన పరిషత్ జాయింట్ కమిషనర్ విజయలక్ష్మి హెచ్చరించారు. మంగళవారం తవణంపల్లె ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ల్యాబ్, మందులగది, ప్రసవాల గదిని ఆమె పరిశీలించారు. ఆరోగ్యకేంద్రంలో నెలవారి ప్రసవాల లక్ష్యం 15 కాగా ఇప్పటివరకు 4 మాత్రమే చేసివుండడాన్ని గమనించి నెల వారీ లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. అలాగే ప్రసవాలగదిలో పరిశుభ్రత పాటించాలని సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ప్రభుత్వం వెల్‌నెస్ సెంటర్‌గా ఎంపికచేసిన మండలంలోని గురుకవారిపల్లెలో గల ఆరోగ్య ఉపకేంద్రాన్ని ఆమె పరిశీలించారు. అలాగే మండలంలోని అరగొండ అపోలో ఈషా విద్యాలయంలో జరుగుతున్న తట్టు, రూబెల్లా కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో 12 సబ్‌సెంటర్లను వెల్‌నెస్ సెంటర్లగా తొలివిడతగా ఎంపిక చేయడం జరిగిందని, వీటి ద్వారా ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందించడం జరుగుతుందన్నారు. ఈమెతో పాటు జిల్లా టీబీ నిమంత్రణాధికారి రమేష్‌బాబు పాల్గొన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న జాయింట్ కమిషనర్

పాత కేసులు రోజువారీగా చేస్తే సత్వర న్యాయం

న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు రవీంద్రారెడ్డి

చిత్తూరు లీగల్: పాత కేసులు రోజువారిగా చేస్తే జడ్జిమెంట్‌లో జాప్యం ఉండదని న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పులికల్లు రవీంద్రారెడ్డి అన్నారు. మంగళవారం ఆయన తన చాంబర్‌లో విలేఖరులతో మాట్లాడుతూ 2012లోపు వున్న పాత కేసులను పెండింగ్ పెట్టక రోజువారి విచారణ జరపాలని హైకోర్టు సూచనలివ్వడం బాగానే వుందన్నారు. అయితే పాతకేసులను త్వరగా పూర్తిచేయడానికి తమకు ఎటువంటి ఇబ్బందులు లేవని, కానీ రోజువారిగా కేసులను విచారణ చేస్తే తీర్పులో జాప్యం ఉండదని చెప్పారు. హైకోర్టు ఇచ్చిన సూచనలను వ్యతిరేకిస్తూ బుధ, గురువారం రెండురోజులు న్యాయవాదులు విధులు బహిష్కరిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. ఇందుకు కక్షిదారులు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో న్యాయవాదుల సంఘం నేతలు శంకరనాయుడు, ఏకాంబరం, సూర్యప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

యువకుల రక్తదానం

చిత్తూరు టౌన్ : మెగాస్టార్ చిరంజీవి జన్మదినాన్ని పురస్కరించుకుని మంగళవారం చిరంజీవి అభిమానుల సంఘం ఆధ్వర్యంలో 25 మంది యువకులు చిత్తూరు ప్రభుత్వాస్పత్రిలో రక్తదానం చేశారు. అనంతరం శిశువిహార్‌లో వుంటున్న పిల్లలకు అవసరమైన ఆట వస్తువులు, ఇతర వస్తుసామగ్రిని విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో చిరంజీవి అభిమానుల సంఘ గౌరవాధ్యక్షులు మండీ సుధ, అధ్యక్షుడు ఏ.కే శరవణ, నేతలు బుజ్జి, వేణు, రమేష్, భరత్, రాకేష్, నాని, చైతన్య, సునీల్, భరత్ పాల్గొన్నారు.

టైలరింగ్ సెంటర్‌ను పరిశీలించిన ఎంపీపీ,జడ్పీటీసీ

గుడిపాల: వెలుగు కార్యాలయంలో మహిళల టైలరింగ్ శిక్షణ కేంద్రాన్ని మంగళవారం ఎంపీపీ దీపశ్రీ, జడ్పీటీసీ సుమతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం మహిళలకు చక్కని శిక్షణ ఇప్పిస్తున్నదన్నారు. ప్రతి మహిళా తమకున్న సమయంలో టైలరింగ్‌ను నేర్చుకొని ఆర్థికంగా పురోగతి చెందాలని కోరారు. శిక్షణలో పాల్గొన్న వారికి ప్రభుత్వం సబ్సిడీ రూపంలో కుట్టు మిషన్లను అందిస్తుందని తెలిపారు. ప్రతి మహిళ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. అనంతరం కేంద్రాన్ని పరిశీలించి వారు సంతృప్తం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం ప్రసాద్, వెలుగు సీసీ హేమచంద్రారెడ్డి, ధనభాగ్యం తదితరులు పాల్గొన్నారు.

టాటా సుమో, స్కూటర్ ఢీ యువకుడి మృతి



ప్రమాదంలో మరణించిన యోగానందం

పెనుమూరు: టాటా సుమో స్కూటర్‌ను ఢీకొనడంతో యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని పులిగుండు వద్ద జరిగింది. సంఘటనా స్థలంలోని వారి కథనం మేరకు చిత్తూరు రూరల్ మండలం కోడిగుట్టకు చెందిన యోగానందం (25) సొంత పనుల నిమిత్తం ఏపీ03, 4453 నెంబరు పల్సర్ వాహనంపై పెనుమూరుకు వచ్చి తిరిగి వెళుతుండగా చిత్తూరు నుంచి పెనుమూరుకు వస్తున్న ఏపీ 03, సీడీ 0028 నెంబరు కలిగిన టాటా సుమో పులిగుండు వద్ద ఢీకొంది. యోగానందం తలకు గాయం కావడంతో అక్కడకక్కడే మృతి చెందాడు. టాటా సుమో డ్రైవర్ పరారయ్యాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

ఎన్‌సీసీ బాలికల విభాగం ప్రారంభం

పాకాల: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 5 ఆంధ్ర బాలికల బెటాలియన్ తిరుపతి యూనిట్ ఆధ్వర్యంలో నూతనంగా బాలికల విభాగం మంగళవారం ప్రారంభించారు. కెప్టన్ సంగీత పర్యవేక్షణలో 53 మంది బాలికలకు ప్రవేశం కల్పించారు. రెండు సంవత్సరాలు వీరికి శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కెప్టన్ సంగీత మాట్లాడుతూ చదువుతోపాటు నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, మానవీయ విలువలు అలవరచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కె.చంద్రశేఖర్‌నాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఎన్‌సీసీ విభాగాన్ని ప్రారంభిస్తున్న సంగీత

కుష్ఠురోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ

చిత్తూరు టౌన్: ప్రముఖ సినీ నటుడు, రాజ్యసభ సభ్యులు చిరంజీవి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని చిత్తూరు ప్రభుత్వాస్పత్రిలోని కుష్ఠువార్డులో చికిత్స పొందుతున్న రోగులకు సైకిల్ స్టాండు నిర్వాహకులు క్రిష్ణమూర్తి, మహేష్‌లు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. అలాగే అతిసార వార్డులో చికిత్స పొందుతున్న వారికి సైతం పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు.

సినిమా గైడ్

చిత్తూరు

రాఘవ	లై
దేవి	టాయ్‌లెట్
గురునాథ	ఫిదా
ఎంఎస్‌ఆర్	జయ జానకి నాయక
విజయలక్ష్మి	నేనేరాజు నేనే మంత్రి
చాణక్య	ఆనందోబ్రహ్మ
వెంకటేశ్వర	పొదువాగ ఎన్X మనసు తంగం
ఆనంద్	రాక్షసి

పాకాల హైస్కూల్ శతాబ్ది ఉత్సవాలకు రూ. 1,11,111 విరాళం

పాకాల: పాకాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల శతాబ్ది ఉత్సవాల నిర్వహణకు ఆ పాఠశాల పూర్వ విద్యార్థి బత్తల సుబ్రమణ్యం, సురేఖ దంపతులు రూ.1.11.111 విరాళాన్ని అందజేశారు. ఊట్లవారిపల్లె నివాసి బత్తల క్రిష్ణమనాయుడు, శంకరమ్మల కుమారుడు బత్తల సుబ్రమణ్యం ప్రస్తుతం బెంగుళూరు బిఇఎల్‌లో నావల్ సిస్టమ్స్ మేనేజర్‌గా పని చేస్తున్నారు. తాను చదివిన ఈ పాఠశాలలో ఆడిటోరియం నిర్మాణానికి, శతాబ్ది ఉత్సవాల నిర్వహణకు తన వంతుగా విరాళం అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ పాఠశాల పూర్వ విద్యార్థులు, మండలంలోని ప్రముఖులు పాఠశాల వందేళ్ల పండుగను ఘనంగా నిర్వహించడానికి ముందుకు రావాలని కోరారు. శతాబ్ది ఉత్సవ నిర్వహణ కమిటీ అధ్యక్షుడు డి.మునస్వామి, కార్యదర్శి పి.రాజేంద్రనాయుడు, ట్రెజరర్ దరియాచంద్, సభ్యులు ఎన్.పరంధామనాయుడు, డాక్టర్ ఎన్‌సి.రామచంద్రరెడ్డి, ఎన్.నారాయణరెడ్డి, ఆలంశ్రీనివాసులు నాయుడు, కె.సాత్యకినాయుడు దాతకు కృతజ్ఞతలు తెలిపారు.



విరాళం అందజేసిన పూర్వ విద్యార్థి బత్తల సుబ్రమణ్యం, సురేఖ దంపతులు



డ్రైవింగ్ లైసెన్సు లేకుండా ట్రాక్టర్లు నడపకండి

చిత్తూరు టౌన్: డ్రైవింగ్ లైసెన్సులు లేకుండా ట్రాక్టర్లు నడపరాదని టు టౌన్ సీఐ వెంకటప్ప డ్రైవర్లకు సూచించారు. మంగళవారం ఎటువంటి రికార్డులు, లైసెన్సులు లేకుండా నడుపుతున్న రెండు ఇసుక ట్రాక్టర్లను టు టౌన్ సీఐ పట్టుకున్నారు. వాహనానికి రవాణా శాఖలో అన్ని రకాల రికార్డులను కలిగివుండడంతోపాటు డ్రైవర్‌కు డ్రైవింగ్ లైసెన్సు తప్పనిసరిగా వుండాలన్నారు. లైసెన్సు లేకుండా వాహనాలను నడిపితే డ్రైవర్లపై కేసు నమోదుతో పాటు సంబంధిత ట్రాక్టర్ యజమానిపై కూడా కేసులు నమోదు చేస్తామన్నారు.

అందమైన నగరంగా చిత్తూరు

ఎమ్మెల్యే, కలెక్టర్ విస్తృత పర్యటన





పలమనేరు రోడ్డు, గంగినేని పార్కు, కాజూరు చెరువును పరిశీలిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే ఇతర అధికారులు

చిత్తూరు రూరల్: చిత్తూరు నగరాన్ని అందంగా తీర్చిదిద్దడానికి కలెక్టర్ ప్రద్యుమ్న, ఎమ్మెల్యే డీఏ సత్యప్రభ, మేయర్ కటారి హేమలత, డిప్యూటీ మేయర్ సుబ్రహ్మణ్యం, కమిషనర్ బాలసుబ్రహ్మణ్యంలతో కలిసి విస్తృతంగా పర్యటించారు. తొలిగా కాజూరు చెరువును పరిశీలించారు. చెరువు విస్తీర్ణం గురించి ఇరిగేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. చెరువుకు వచ్చే సప్లయ్ ఛానల్స్ ఎక్కడెక్కడ నుంచి వస్తాయని అడిగి తెలుసుకున్నారు. అక్కడ నుంచి నేరుగా ఇరువారం కాలువ, ఆంజనేయస్వామి ఆలయం పక్కనే ఉన్న కాలువను పరిశీలించారు. అక్కడనుంచి దుర్గమ్మ గుడి వద్దకు చేరుకొని రోడ్డు విస్తరణ పనులకు సంబంధించి ఇరిగేషన్ అధికారులతో చర్చించారు. మాస్టర్ ప్లాన్‌లో ఉన్న రోడ్డు, ప్రస్తుతం ఎంతవరకు రోడ్డు ఆక్రమణకు గురైంది తదితర వివరాలను టౌన్ ప్లానింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అక్కడ నుంచి గంగినేని చెరువు వద్ద ఏర్పాటు చేసిన పార్కును పరిశీలించారు. రోడ్డు విస్తరణకు సంబంధించి బుధవారం మరోసారి పరిశీలిస్తానని తెలిపారు. కలెక్టర్‌తో పాటు టీడీపీ నేత కటారి ప్రవీణ్, ఎంఈ సుబ్బరాయుడు, టీపీవో నాగేంద్ర, డీఈ విజయ్‌కుమార్‌రెడ్డి, కార్పొరేటర్లు వెంకటేష్, కోలా కిరణ్, కందా తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌కు సిటీ బస్సు నడపండి

చిత్తూరు కలెక్టరేట్: జిల్లా కేంద్రమైన చిత్తూరు రెడ్డిగుంటలోని కలెక్టరేట్ వరకు సిటీబస్సు సౌకర్యం కల్పించాలని ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షుడు విజయసింహారెడ్డి విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఈ మేర ఇతర సంఘ నాయకులతో కల్సి డీఆర్వో ఎస్.రజియా బేగంను కల్సి వినతిపత్రం అందజేసారు. కలెక్టరేట్‌లోని వివిధ విభాగాల్లో సుమారు 300 మందికి పైగా ఉద్యోగులు పని చేస్తున్నారన్నారు. గాంధీవిగ్రహం వద్ద నుంచి కలెక్టరేట్ వరకు ఐదు కిలో మీటర్ల దూరానికి ఆటో డ్రైవర్లు ఎక్కువ చార్జీలు వసూలు చేస్తూ మోసగిస్తున్నారన్నారు. ప్రతినిత్యం ఉద్యోగం కోసం మహిళా ఉద్యోగినీలు, వివిధ పనులకోసం ప్రతిరోజూ కలెక్టరేట్‌కు వచ్చే 500 మంది ప్రజలు వాహన సౌకర్యం లేక అధిక చార్జీ చెల్లించి ఆటోల్లో రావాల్సి వస్తున్నదన్నారు. ప్రజలు, ఉద్యోగుల ఇబ్బందులు గుర్తించి ఆర్టీసీ అధికారులు ఒప్పించి గాంధీవిగ్రహం, రైల్వే స్టేషన్, ఆర్టీసీ బస్‌స్టేషన్ నుంచి కలెక్టరేట్ వరకు సిటీబస్ సర్వీసులు ఉదయం, సాయంత్రం వేళల్లో నిర్వహించాలని వారు ఆ వినతి పత్రంలో కోరారు.

నేడు ఆర్వీఎస్‌లో రక్తదాన శిబిరం

చిత్తూరు అర్బన్: చిత్తూరు నగరపరిధిలోని ఆర్వీఎస్ ఆస్పత్రి ఆవరణలో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆస్పత్రి డీన్ ఓబులేశు ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం 10 గంటలకు రక్తదాన శిబిరాన్ని ఆర్వీఎస్ మెడికల్ కళాశాల చైర్మన్ రావూరి వెంకటస్వామి ప్రారంభిస్తారని, శ్రీవేంకటేశ్వర విద్యా సంస్థల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

నేడు గుడిపాల మండల మీట్

గుడిపాల: మండల సర్వసభ్య సమావేశం బుధవారం ఉదయం 10గంటలకు మండల అభివృద్ధి కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో మల్లికార్జున్ తెలిపారు. ఈ సమావేశానికి జడ్పీటీసీ, ఎంపీపీ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు తప్పక హాజరుకావాలని ఆయన కోరారు.

జీడీ నెల్లూరు సభను జయప్రదం చేయండి : నాని

చిత్తూరు అర్బన్: వచ్చే నెలలో జీడీనెల్లూరులో జరిగే పార్టీ బహిరంగ సభను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని టీడీపీ జిల్లా అధ్యక్షుడు పులివర్తి నాని అన్నారు. మంగళవారం జిల్లా టీడీపీ కార్యాలయంలో జీడీ నెల్లూరు నియోజకవర్గ సమన్వయకమిటీ సమావేశం ఇన్‌చార్జి హరికృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నాని మాట్లాడుతూ గత నెలలో పూతలపట్టు నియోజకవర్గంలో నిర్వహించిన బహిరంగసభ విజయవంతమైందని దానిని తలదన్నేలా జీడీ నెల్లూరు సభ ఉండేలా ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతి కార్యకర్తను సభకు తరలించేలా ఇప్పటి నుంచి సన్నద్ధం చేయాలన్నారు. నియోజకవర్గంలో నిలిచిపోయిన మండల కమిటీలకు త్వరలో కమిటీలను నియమిస్తామన్నారు. నియామకం కోసం రాష్ట్రపార్టీ కార్యాలయానికి నివేదికలు పంపామని, అక్కడ నుంచి ఆదేశాలం దిన వెంటనే నిలిచిపోయిన మండలాల కమిటీలను ప్రకటిస్తామన్నారు. నియోజకవర్గ ఇన్‌చార్జి ఆనగంటి హరికృష్ణ మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి అందరం కష్టపడి పనిచేయాలన్నారు. కార్యకర్తలకు, మండల స్థాయినేతలకు అందుబాటులో ఉంటానని, కార్యకర్తలకు సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో జిల్లా రైతు విభాగం అధ్యక్షులు పాచిగుంట మనోహర్‌నాయుడు, జిల్లా మహిళా అధ్యక్షురాలు ఇందిరమ్మ, జడ్పీటీసీలు, ఎంపీపీలు, మండల అధ్యక్షులు, నియోజకవర్గ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



జీడీ నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌చార్జి హరికృష్ణ

అర్హులకే సబ్సిడీ రుణాలు

గుడిపాల: నిరుద్యోగులైన యువతీయువకులకు అర్హులైనవారికే సబ్సిడీ రుణాలు మంజూరౌతాయని ఎంపీపీ దీపశ్రీ, జడ్పీటీసీ సుమతి అన్నారు. మంగళవారం మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తులు చేసుకున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనార్టీ లబ్ధిదారులకు బ్యాంకు అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ, జడ్పీటీసీలు మాట్లాడుతూ బ్యాంకులో రుణం పొందిన వారు సకాలంలో తిరిగి చెల్లించి సబ్సిడీని సద్వినియోగం చేసుకోవాలన్నారు. తీసుకున్న రుణాలు తిరిగి చెల్లించకపోతే ఇతరులకు మంజూరు చేయడం కష్టతరమౌతుందన్నారు. ఇదిలా వుండగా రుణాలు పొందేందుకు వందలసంఖ్యలో లబ్ధిదారులు బారులు తీరడం విశేషం. ఈ కార్యక్రమంలో గుడిపాల సప్తగిరి గ్రామీణ బ్యాంకు మేనేజర్ విజయ్‌కుమార్, ఎంపీడీవో మల్లికార్జున్, ఈవోఆర్డీ శివయ్య, ఏపీఎం అమరనాథ రెడ్డి, సాక్షర భారత్ మండల కో-ఆర్డినేటర్ రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణించి సంస్థ అభివృద్ధికి దోహదపడండి

చిత్తూరు రెండవ డిపో మేనేజర్ శంకర్‌రావ్

గంగాధరనెల్లూరు: ప్రజలు వీలైనంతవరకు ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణించి సంస్థ ఆర్థికాభివృద్ధికి దోహదపడాలని చిత్తూరు రెండవ డిపో మేనేజర్ శంకర్‌రావ్ కోరారు. గంగాధరనెల్లూరు మండలం తూగుండ్రం గ్రామంలో మంగళవారం 50 మందికి వనితా ఆర్టీసీ కార్డులను రెండవ డిపో మేనేజర్ పంపిణీ చేశారు. ఆర్టీసీ ఉచిత బస్సు పాసుల నుంచి క్యాట్ కార్డు, వనితా కార్డు, సీనియర్ సిటిజన్లకు రాయితీ, వికలాంగులకు అర టికెట్ ధర వసూలు చేస్తున్నామన్నారు. ప్రయాణికులు మాత్రం ఆటోల్లో రాకపోకలు సాగించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రజలకు అన్నిరకాల పాసులతో పాటు కొన్ని పాసులకు ఇన్సురెన్స్ సౌకర్యం కల్పిస్తూ ప్రతిరూట్‌లోనూ ఆటోల రాకపోకలను నియంత్రణకు ఆర్టీసీ అధికారులతో కలిసి ప్రజలు సహకరించినపుడు బస్సులకు ఆదాయం పెంపొందించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో తూగుండ్రం సర్పంచ్ నియాజ్ అలీ, వేపంజేరి మార్కెట్ కమిటీ డైరక్టర్ జీవరత్నం, టీడీపీ నాయకులు నీరజాక్షులు రెడ్డి, శాంతకుమార్, సుధాకర్ శెట్టి, కమల్ తదితరులు పాల్గొన్నారు.

మట్టి విగ్రహాలే కొనండి

జోరందుకున్న వినాయక విక్రయాలు

చిత్తూరు కల్చరల్: వినాయక చవితికి మరో రెండ్రోజులు మాత్రమే ఉంది. దీంతో నగరంలో వినాయకుడి విగ్రహాలు అమ్మకం జోరందుకుంది. వినాయక విగ్రహాలు కొనుగోలు విషయంలో మట్టితో తయారు చేసిన విగ్రహాలకే ప్రాముఖ్యత ఇస్తున్నారు. నగర కొంగారెడ్డిపల్లెలో ఉన్న వినాయక విగ్రహాలు తయారీ కేంద్రంలో కేవలం మట్టి విగ్రహాలనే తయారు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రజల్లో కూడా ఈసారి పర్యావరణంపై అవగాహన పెరిగింది. మట్టితో తయారు చేసారా లేదా అని అడిగి కొంటున్నారు.



అమ్మకానికి సిద్ధంగా బంకమట్టి విగ్రహాలు

చవితి చందాలు వసూలు చేస్తే కఠిన చర్య

చిత్తూరు టౌన్: చిత్తూరు నగర పాలక సంస్థ పరిధితోపాటు సబ్ డివిజన్ పరిధిలోని అన్ని మండలాలు, గ్రామాలలో రోడ్లపై, వీధులలో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేయాలంటే ముందస్తుగా అనుమతి తీసుకోవాలని నగర డీఎస్పీ సుబ్బారావు హెచ్చరించారు. ఈ మేరకు మంగళవారం స్థానిక టు టౌన్ పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విగ్రహాలు ఏర్పాటు చేసుకునే నిర్వాహకులు ముందుగానే ఓ కమిటీని నియమించుకోవాలని, విగ్రహం ఏర్పాటు చేసే స్థల విషయమై ముందుగా పోలీసులు, మునిసిపాలిటీ, పంచాయతీ, ఎంపీడీవో కార్యాలయాలలో అనుమతి తీసుకోవాలన్నారు. చవితి వేడుకలను పురస్కరించుకుని చిత్తూరు నగరంతోపాటు సబ్ డివిజన్ పరిధిలో ఎవరైనా చందాల పేరుతో ప్రజల నుంచి నగదు వసూళ్ళు చేస్తే సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ప్రజల వద్ద నుంచే కాకుండా వ్యాపారస్తులు, సంస్థల నుంచి నగదు వసూళ్ళు చేయరాదని, అలాగే రోడ్లపై రాకపోకలు సాగించే వాహనాలను నిలిపి నగదు వసూళ్ళు చేయడం సైతం నిషేధించామన్నారు. విగ్రహం ప్రతిష్ఠించిన చోట ఎలాంటి పందెళ్ళు వేయాలన్నా కచ్చితంగా మునిసిపాలిటీ లేదా సంబంధిత పంచాయతీ, మండల స్థాయి అధికారుల అనుమతి తీసుకోవాలని ఆయన సూచించారు.

ఘనంగా వీరాంజనేయస్వామి దేవస్థాన వార్షికోత్సవం

చిత్తూరు కల్చరల్: నగర గిరింపేటలో ఉన్న శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థాన 90వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం నిర్వహించారు. ఉదయం స్వామివారికి అభిషేకం, అలంకారం చేసి, సుప్రభాతసేవ, ధూప, దీపనైవేద్యాలను సమర్పించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసారు. సాయంత్రం స్వామివారిని వివిధ పండ్లతో ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. ఈ సందర్భంగా జయంతి స్కూల్ ఆఫ్ కూచిపూడి విద్యార్థినులు యశ్వంత్, ప్రోక్షితలు చేసిన కూచిపూడి నృత్యాలు చూపరులను అలరించింది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.



వార్షికోత్సవం సందర్భంగా నృత్యం చేస్తున్న విద్యార్థులు

ఎద్దుల చోరీ

గుడిపాల: మండలంలోని రామభద్రపురం పంచాయతీ ముట్టుకూరుపల్లెకు చెందిన ఈశ్వర్‌నాయుడు(బుజ్జి)కు చెందిన రెండు ఎద్దులను సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు తోలుకుపోయారు. ఆయన సొంత పొలంలోని కొట్టంలో కట్టి ఉండగా వాటిని దొంగిలించారు. పశువుల యజమాని ఉదయం వచ్చి చూసి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

31లోగా మొక్కల తవ్వకానికి గుంతల తవ్వకాలు పూర్తిచేయాలి:డీఆర్‌డీఏ పీడీ

చిత్తూరు కలెక్టరేట్: పచ్చదనం పెంపులో భాగంగా జిల్లాలో చేపడుతున్న పది వేల ఎకరాల్లో మొక్కల పెంపకానికి సంబంధించి నెలాఖరులోగా గుంతల తవ్వకం పూర్తి చేయాలని డీఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ బి.రవిప్రకాష్‌రెడ్డి ఆదేశించారు. మంగళవారం డీఆర్డీఏ ఏరియా కో-ఆర్డినేటర్లు, డిస్ట్రిక్ట్ ప్రాజెక్టు మేనేజర్లతో వివిధ కార్యక్రమాల అమలుపై ఆయన సమీక్ష నిర్వహించారు.మామిడి, అల్లనేరేడు, నిమ్మ వంటి పండ్ల మొక్కలు పదివేల ఎకరాల్లో నాటేందుకు ఆరువేల ఎకరాల్లో గుంతల తవ్వకాలు పూర్తికాగా మిగిలిన నాలుగు వేల ఎకరాల్లో 31లోగా పూర్తిచేయాలన్నారు. ఇందుకోసం 7 లక్షల మొక్కలు నాటేందుకు టెండర్ పిలిచామన్నారు. 1465 కి.మీ మేర రోడ్లకు ఇరువైపులా వనాల పెంపకం చేపట్టాలని లక్ష్యంగా నిర్ణయించగా... ఇంతవరకు 260 కి.మీ. మేరకు మాత్రమే పూర్తయిందని, ప్రతి పంచాయతీలో ఐదు ఎకరాల విస్తీర్ణంలో పశుగ్రాస క్షేత్రాల ఏర్పాటు చేపట్టాలని చెప్పారు. చంద్రన్న బీమా పథకం కింద కొత్తగా రెండు లక్షల మంది అర్హులను చేర్పించాలని, ఇందుకై గ్రామాల్లో డ్వాక్రా బృందాలు ముందుకు కదలాలన్నారు. సమావేశంలో డీపీఎం ప్రభావతి, మునిరత్నం తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమంలా ఎంఆర్ వ్యాక్సినేషన్:డీసీ పిలుపు



చిత్తూరు టౌన్: మీజిల్స్, రూబెల్లా (ఎంఆర్) వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఉద్యమంలా చేపట్టాలని వైద్యవిధాన పరిషత్ డిప్యూటీ కమిషనర్ విజయలక్ష్మి జిల్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం ఆమె డీఎంఅండ్‌హెచ్‌వో కార్యాలయంలో వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులతో పలు అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంఆర్ వ్యాక్సిన్‌పై ప్రజల్లో అపోహలను పోగొట్టాలన్నారు. ప్రస్తుతం వాతావరణంలో మార్పులు వస్తున్నాయని, దీనిని దృష్టిలో పెట్టుకుని గ్రామీణ ప్రాంతాల్లో నీటి ట్యాంకులను క్రమం తప్పక క్లోరినేషన్ చేయాలన్నారు. ప్రభుత్వాస్పత్రులలో, పీహెచ్‌సీలలో ప్రసవ శాతాన్ని మరింత పెంచాలని, మాతాశిశు మరణాలను తగ్గించాలని ఆమె సూచించారు.

చిత్తూరులో హెచ్‌ఆర్‌ఏ పెంపు

15వేల మంది ఉద్యోగులకు లబ్ధి : ఖజానా డీడీ

చిత్తూరు కలెక్టరేట్: చిత్తూరు జిల్లా కేంద్రంలోని ఉద్యోగులకు హౌస్ రెంట్ అలవెన్స్ (హెచ్‌ఆర్‌ఏ) పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని జిల్లా ఖజానా శాఖ డిప్యూటీ డైరక్టర్ గంగాద్రి తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల ఏడువేల మంది ప్రభుత్వ ఉద్యోగులకు, ఎనిమిది వేలమంది మునిసిపాలిటీ, ఆర్టీసీ, విద్యుత్ వంటి ఇతర శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు లబ్ధి చేకూరుతుందని పేర్కొన్నారు. ఇదివరకే తిరుపతి కార్పొరేషన్‌లో 20 శాతం హెచ్‌ఆర్‌ఏ చెల్లింపు జరుగుతున్నదని గుర్తుచేసారు. చిత్తూరు మునిసిపాలిటీ నగరపాలక సంస్థగా మార్పు చెందడం ప్రస్తుతం 14.5 శాతంగా ఉన్న హెచ్‌ఆర్‌ఏను 20 శాతానికి పెంచేందుకు ఉద్దేశించిన ఫైలుపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సోమవారం సంతకం చేసారన్నారు. రానున్న కేబినెట్‌లో ఈ అంశాన్ని చర్చకు పెట్టి, ఆ వెంటనే ఉత్తర్వులు జారీ చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైందని చెప్పారు. చిత్తూరు నగరానికి ఎనిమిది కి.మీ. విస్తీర్ణంలో గల శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ ఇది వర్తిస్తుందన్నారు. ఆర్‌అండ్‌బీ సర్వే చేసిన తరువాత నగర పాలక సంస్థ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయాల్సి వుంటుందని స్పష్టం చేశారు.

రెవెన్యూ ఉద్యోగులకు గుర్తింపు కార్డుల పంపిణీ



చిత్తూరు కలెక్టరేట్: ప్రజలకు అత్యంత చేరువగా ఉంటూ ప్రతిక్షణం సేవలకు అంకితమైన శాఖ రెవెన్యూ అని జిల్లా రెవెన్యూ అధికారి రజియా బేగం అన్నారు. మంగళవారం డీఆర్వో చాంబర్‌లో ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ కలెక్టరేట్ యూనిట్‌చే సిద్ధం చేసిన ఉద్యోగుల గుర్తింపు కార్డులను వంద మంది రెవెన్యూ ఉద్యోగులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ ప్రజలతో ఎక్కువ అనుబంధం కలిగిన రెవెన్యూశాఖ అంటే అందరికీ అభిమానమన్నారు. ప్రజాసమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ జిల్లాకు మంచి గుర్తింపు తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లాశాఖ అధ్యక్షుడు విజయసింహారెడ్డి, కలెక్టరేట్ యూనిట్ యూనియన్ అధ్యక్షుడు పార్థసారథి మాట్లాడుతూ ప్రతి రెవెన్యూ ఉద్యోగి గుర్తింపు కార్డులను విధినిర్వహణ సమయంలో తప్పక ధరించాలన్నారు. కార్యక్రమంలో ఇంకా కార్యదర్శి హేమాద్రిరాజు, ఉపాధ్యక్షుడు ధనంజయ, సంయుక్త కార్యదర్శి మధుసూధన్ పాల్గొన్నారు.

రూ.1.60 కోట్లతో అటవీ ప్రాంత అభివృద్ధి పనులు

చిత్తూరు క్రైం: జిల్లాలోని పశ్చిమ డివిజన్ అటవీ ప్రాంత అభివృద్ధి పనులు రూ.1.60 కోట్లతో జరుగుతున్నట్లు వెస్ట్ డీఎఫ్‌వో చక్రపాణి చెప్పారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో మంగళవారం వెస్ట్ డివిజన్ పరిధిలోని అటవీశాఖ అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. డీఎఫ్‌వో మాట్లాడుతూ నీరు-చెట్టు పథకం క్రింద జిల్లాలోని పశ్చిమప్రాంత అటవీ ప్రాంతంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. అటవీ ప్రాంతంలో పడే ప్రతి వర్షపునీటి బొట్టును ఒడిసి పట్టేందుకు ప్రణాళికలు చేపట్టామని చెప్పారు. అందులో భాగంగా రూ.80 కోట్లతో కాంటూరు కందకాల నిర్మాణం జరుగుతోందన్నారు. అలాగే రూ.80 లక్షలతో చిన్న నీటి కుంటల నిర్మాణం జరుగుతోదని చెప్పారు. ఇప్పటికి 50 శాతం పైగా పనుల

328 పాఠశాలలకు బయోఫెన్సింగ్

పూర్తయ్యాయన్నారు. అలాగే అటవీ ప్రాంతంలోని వంకలకు ఇరువైపులా రాతి కట్టడాల నిర్మాణం జరుగుతోందని చెప్పారు. ఎఫ్‌ఆర్‌వోలు క్షేత్ర స్థాయిలో పర్యటించి పనుల నాణ్యతను పరిశీలించి ఎప్పటికప్పుడు నివేదికలను సమర్పించాలని చెప్పారు. ఎర్రచందనం, కలప ఇతర అటవీ సంపద సంరక్షణపై ప్రత్యేక నిఘా వుంచాలని చెప్పారు. వేటగాళ్ళనుంచి వన్యప్రాణులను సంరక్షించాలని చెప్పారు. అటవీ సంపదను కొల్లగొట్టేవారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వెస్ట్ డివిజన్ పరిధిలో 328 పాఠశాలలకు బయోఫెన్సింగ్ నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో ఎఫ్‌ఆర్‌వోలు మాధవరావు, ధర్మరాజు, కాళప్పనాయుడు, ఈశ్వరయ్య, గోవిందరాజులు సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వెస్ట్ డీఎఫ్‌వో చక్రపాణి

నిధులున్నా..పనులు సున్న !

మదనపల్లె మున్సిపాలిటీలో అధికారుల నిర్లక్ష్యం

కాలం చెల్లిపోయి వెనక్కి వెళ్లిపోతున్న రూ.కోట్లు

మదనపల్లె: అనుభవాల నుంచి మదనపల్లె మున్సిపల్ అధికారులు పాఠాలు నేర్చుకోవడంలేదు. పట్టణ అభివృద్ధికి వివిధ పథకాల కింద మంజూరైన నిధులను సకాలంలో వినియోగించుకోలేకపోతున్నారు.ఫలితంగా ఆ నిధులకు కాలం చెల్లిపోవడంతో పనులు రద్దు కావడం, యథావిధిగా నిధులు వెనక్కి వెళ్లిపోవడం షరామామూలైపోయింది.

మదనపల్లె మున్సిపాలిటీలో టీడీపీ అధికారం చేపట్టి మూడేళ్లు పైబడుతున్నా..ఆశించిన స్థాయిలో అభివృద్ధి చేయలేకపోయామని అధికార పార్టీ కౌన్సిలర్లే సమావేశాల్లో అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పనుల్లో జాప్యంపై అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీలోని 35 వార్డుల్లో అభివృద్ధి పనులు చేపట్టడానికి సుమారు రూ.7 కోట్ల నిధులు సిద్దంగా ఉన్నాయి. వీటితో తాగునీటి పనులు, రోడ్లు, కాలువలు, కల్వర్టుల పనులు చేపట్టాల్సివుంది.అయితే పనులకు అంచనాలు రూపొందించకపోగా, అంచనాలు సిద్ధం చేసిన పనులకేమో టెండర్లు పిలవడం లేదు. పిలిచిన పనులేమో సకాలంలో పూర్తి చేయడంలేదు. పూర్తి చేసిన పనులకు ఎంబుక్ రికార్డు చేసి కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించడం లేదు. ఇలా ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోవడంతో రూ.కోట్ల నిధులు మురిగిపోతున్నాయి. 2015-16, 2016-17 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌ నిధులు వినియోగించుకోకపోవడంతో రూ.6.20 కోట్లు రద్దయ్యాయి. సాధారణ నిధులు, 14వ ఆర్థిక సంఘం నిధులు, నాన్‌ ప్లాన్‌ గ్రాంటు, ఎస్టీ కాలనీల అభివృద్ధి నిధులు(టీఎస్‌పీ), రోడ్లు, కాలువల నిధులు సిద్ధంగా ఉన్నాయి. ఇందులో 14వ ఆర్థిక సంఘం నిధులు రూ.3కోట్లుండగా, వాటిలో సుమారు రూ.2కోట్ల విలువైన సివిల్ పనులకు టెండర్లు పూర్తి చేశారు. వీటిలో మురికి నీటి కాలువల పనులు ఎక్కువగా ఉన్నాయి. కొన్ని పనులకు భూమి పూజ చేసి చేతులు దులుపుకోగా, మరో కోటి రూపాయలతో తాగునీటి పనులైన బోర్లు, మోటార్లు, పైపులైన్లు వేయాల్సివున్నా..ఆ ఊసే ఎత్తడం లేదు. టీఎస్‌పీ కింద రూ.1.60 కోట్లు మంజూరయ్యాయి. వీటితో ఎస్టీ కాలనీల్లో రోడ్లు, కాలువల పనులు చేపట్టాలి. 2015-16వ ఆర్థిక సంవత్సర నిధులైనప్పటికీ ఇంతవరకూ ఎంపిక చేసిన 15 పనులకు టెండర్లు పిలవలేదు. 14వ ఆర్థికసంఘం నిధులతో 30 పనులు మంజూరయ్యాయి. వీటిలో రెండు తప్ప మిగిలిన పనులు ప్రారంభమే కాలేదు. అలాగే 2016-17వ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన 30 పనులకు టెండర్లే పిలవలేదు. అలాగే 2014-15 నాన్‌ ప్లాన్‌ గ్రాంటు రూ.80లక్షలతో పది పనులు, 2014-15 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.కోటి విలువ చేసే 20 నామినేషన్‌ పనులు పెండింగ్‌లో ఉన్నాయి. 2015-16 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రోడ్లు, కాలువ గ్రాంటు రూ.70లక్షలతో ఏడు పనులకు టెండర్లు పిలిచారే కానీ, ఆ తర్వాత జరగాల్సిన ప్రక్రియ జరగలేదు. సాధారణంగా టెండర్లు పూర్తయ్యాక కాంట్రాక్టర్‌కు వర్క్‌ఆర్డర్ జారీ చేసి, అగ్రిమెంట్ చేసుకోవాల్సివుంది. అదీ సకాలంలో జరగడం లేదు. పనుల నిర్వహణలో కాంట్రాక్టర్ జాప్యం చేస్తే..నోటీసులు జారీ చేసి బ్లాక్ లిస్టులో పెట్టాలి. ఆ పనులు రద్దు చేసి, రెండోసారి టెండర్‌కు వెళ్లాలి. ఇది కూడా జరగడం లేదు. టెండర్లు పూర్తయిన పనులకు టెండర్ ప్రక్రియ చేపట్టకపోవడం, ఆ ప్రక్రియ పూర్తయిన వాటికి వర్క్‌ఆర్డర్లు ఇవ్వకపోవడం, అవి ఇచ్చినా..అగ్రిమెంటు(ఒప్పందం) చేసుకోకపోవడం, ఇవన్నీ పూర్తయి, కాంట్రాక్టర్ సకాలంలో పనులు చేపట్టకపోతే...నోటీసులు ఇవ్వకుండా జాప్యం చేయడం, నోటీసులు ఇచ్చినా..తర్వాత ఆ పనులు రద్దు చేసి, కొత్త టెండర్లు పిలవకపోవడంతో మున్సిపాలిటీలో రూ.కోట్ల నిధులు మురిగిపోతున్నాయి. ఎక్కడి పనులు అక్కడే ఆగిపోతున్నాయి. కాలం చెల్లిన పనులు రద్దయి..నిధులు వెనక్కి వెళ్తున్నాయి. వీటిపై మున్సిపల్ సమావేశాల్లో కౌన్సిలర్లు గగ్గోలు పెడుతున్నా..ఇంజనీరింగ్ అధికారుల్లో స్పందన లేకపోవడంతో అంతిమంగా ప్రజలు తీవ్రంగా నష్టపోవాల్సివస్తోంది.



నక్కలదిన్నెతాండాలో అధ్వానంగా ఉన్న రోడ్డు

బ్యాంకు ఉద్యోగుల సమ్మెతో స్తంభించిన లావాదేవీలు

చిత్తూరు కలెక్టరేట్: దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలంటూ జిల్లా వ్యాప్తంగా వాణిజ్య బ్యాంకు ఉద్యోగులు ఒక్కరోజు సమ్మెకు దిగడంతో మంగళవారం జిల్లా వ్యాప్తంగా బ్యాంకింగ్ లావాదేవీలు స్తంభించాయి. మొత్తం 40 బ్యాంకులకు సంబంధించిన 669 బ్యాంకు శాఖలుండగా వీటిలో సప్తగిరి గ్రామీణ బ్యాంకు, డీసీసీబీ, ప్రైవేటు బ్యాంకు ఉద్యోగులు సమ్మెలో పాల్గొనలేదు. దాదాపు 443 బ్యాంకు శాఖలు సమ్మె కారణంగా మూతపడగా మిగిలిన 127 శాఖలు యథావిధిగా పనిచేశాయి. గ్రామాల్లో 134, సెమీ అర్బన్ ప్రాంతాల్లో 147 నగరాల్లో 161 శాఖలు తెరచుకోలేదు. ఆరువేల మంది బ్యాంకు ఆఫీసర్లు, సిబ్బంది సమ్మెలో పాల్గొన్నారు. అన్ని రకాల లావాదేవీలు స్తంభించడంతో జిల్లా వ్యాప్తంగా మంగళవారం సుమారు వెయ్యి కోట్ల రూపాయల లావాదేవీలు ఆగిపోయాయి. సమ్మె గురించి తెలియక చాలామంది ఖాతాదారులు బ్యాంకుల వద్దకు వచ్చి నిరాశతో వెనుతిరిగారు. చిత్తూరు స్టేట్ బ్యాంకు ప్రధాన కార్యాలయం ఎదుట వివిధ బ్యాంకు సంఘాల ప్రతినిధులు సమావేశమై కేంద్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ నినాదాలు చేశారు. జిల్లా యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంకు యూనియన్స్ కన్వీనర్ భాస్కర్‌రెడ్డి, ఆఫీసర్స్ అసోసియేషన్ రీజనల్ సెక్రటరి డీఎస్‌వీ నాయుడు, చంద్రశేఖర్ (సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా), నీలకంఠం(అలహాబాద్ బ్యాంకు), కుమార్ (లక్ష్మీవిలాస్ బ్యాంకు) తదితరులు మాట్లాడుతూ బ్యాంకుల మొండి బకాయిల(ఎన్‌పీఏ)కు బ్యాంకుల అధికారులు, సిబ్బందిగానీ బాధ్యులు కారని, కంపెనీల ఉద్దేశపూర్వక ఎగవేతలే కారణమని ఉద్యోగ సంఘాల నేతలు ఆరోపించారు. కార్యక్రమంలో ఇతర బ్యాంకుల నేతలు జయకుమార్, జీపాన్ బాషా, ఆర్ఎస్ గణేష్, ఎస్. హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



సమ్మె కారణంగా బోసిపోయిన చిత్తూరు ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచి

సమ్మెలో 6 వేల మంది ఉద్యోగులు



స్టేట్‌బ్యాంకు ఎదుట నినాదాలు చేస్తున్న బ్యాంకు ఉద్యోగులు

ఆధునిక సాగు పద్ధతులతో లాభాలు

రైతు సెమినార్‌లో మైక్రో ఇరిగేషన్ పీడీ విద్యాశంకర్

చిత్తూరు సిటీ : వ్యవసాయంలో ఆధునిక పద్ధతులను అవలంబిస్తూ తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయాన్ని పొందాలని మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు డైరెక్టర్ విద్యాశంకర్ కోరారు. ఉద్యానశాఖ, మైక్రో ఇరిగేషన్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా ఉద్యానశాఖ డీడీ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లాకు చెందిన పళ్ళ పరిశ్రమల యజమానులు, ఫుడ్‌పార్క్ ప్రతినిధులు, రైతు సంఘాల ప్రతినిధులు, రైతు ఉత్పత్తిదారుల సంఘాల ప్రతినిధులు, రైతులతో సెమినార్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాశంకర్ మాట్లాడుతూ జిల్లాను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దాలనే ముఖ్యమంత్రి సంకల్పాన్ని నెరవేర్చేందుకు ఉద్యాన, మైక్రో ఇరిగేషన్ శాఖలు ఎంతో కృషి చేస్తున్నాయన్నారు. రైతులు ఆధునిక పద్ధతులను అవలంబిస్తూ మార్కెటింగ్‌కు అనువైన పంటలనే ఎంచుకోవాలని కోరారు. సీజనుకు అనువైన పంటలతో పాటు మార్కెట్ డిమాండును బట్టి సాగుచేయడాన్ని అలవరచుకోవాలని కోరారు. జిల్లాలో పళ్ళ పరిశ్రమలు అధికంగా వున్నందున వాటికి అవసరమైన రీతిలో పంటలను పండిస్తే అదే క్రమంలో నాణ్యతను కూడా పెంపొందించుకోవాలని కోరారు. తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో సాగుచేసేందుకు అనువైన డ్రిప్ పరికరాలను ప్రభుత్వం రాయితీతో అందిస్తున్నందున రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉద్యానశాఖ డీడీ సరస్వతి మాట్లాడుతూ రైతులు పండించే పంటలకు తగిన మార్కెటింగ్ సౌకర్యాలను కల్పించేందు కోసం ఈ సెమినార్‌ను ఏర్పాటు చేశామన్నారు. రైతులకు లాభసాటిగా వుండే పంటలను ఎంపికచేసుకుని సాగుచేస్తే నష్టాలను అధిగమించొచ్చని సూచించారు. అనంతరం ఉద్యానశాఖ, మైక్రో ఇరిగేషన్ శాఖ అధికారులు సిబ్బంది రైతులతో విడివిడిగా గ్రూపు డిస్కషన్ నిర్వహించారు. రైతుల అనుమానాలను నివృత్తి చేశారు.

ఇన్‌చార్జి డీఈవో శామ్యూల్‌కు పదోన్నతి ?

రెండుమూడు రోజుల్లో ఉత్తర్వులు

చిత్తూరుసిటీ : ఇన్‌చార్జి డీఈవో శామ్యూల్‌కు డీఈవోగా పదోన్నతి లభించనుంది. మంగళవారం మధ్యాహ్నం అమరావతిలో డీపీసీ (డిపార్ట్‌మెంట్ ప్రమోషన్ కమిటీ) సమావేశం జరిగింది. రాష్ట్రస్థాయిలో విద్యాశాఖకు చెందిన సీనియర్ అధికారులకు పదోన్నతులు కల్పించే విషయమై ఈ కమిటీ చర్చించినట్లు తెలిసింది. ఈ కమిటీలో రాష్ట్రానికి సంబంధించిన విద్యాశాఖ, ఆర్థికశాఖ, సాధారణ పరిపాలన శాఖకు చెందిన కార్యదర్శులు, కమిషనర్లు సమావేశమై సుదీర్ఘంగా చర్చించి డిప్యూటీ డీఈవోలు, ఏడీలు, డైట్ ప్రిన్సిపాళ్ళకు పదోన్నతులను కల్పించేందుకు ఆమోదం తెలిపినట్లు తెలిసింది. అయితే రాష్ట్రస్థాయిలో 17మంది పదోన్నతుల కోసం వెయిటింగ్‌లో వుండగా 15 పోస్టులు మాత్రమే ఖాళీలున్నాయి. అయితే వారిలో ఇద్దరిపై క్రమశిక్షణా చర్యలు పెండింగ్‌లో వుండడంతో ప్రభుత్వం వారిద్దరిపై చర్యలు తీసుకుంటే మిగిలిన ఇద్దరికీ అవకాశం లభిస్తుంది. అయితే వెయిటింగ్‌లో వున్న చిత్తూరు ఇన్‌చార్జి డీఈవో శామ్యూల్ సీనియారిటీలో 17వ నెంబరులో వున్నారు. పైనున్న 15 మందిలో ఇద్దరికి పదోన్నతులు లభించకపోతే వారిస్థానంలో మరో ఇద్దరికి అవకాశం లభిస్తుంది. ఆ ఇద్దరిలో శామ్యూల్ కూడా ఒకరవుతారు. వీటన్నింటికీ బుధవారం సాయంత్రంలోగా స్పష్టత లభించే అవకాశం వుంది.

51 మండలాల్లో తేలికపాటి వర్షం

చిత్తూరు కలెక్టరేట్: జిల్లాలోని పలు మండలాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షం కురిసింది. గడచిన 24 గంటల్లో 51 మండలాల్లో వర్షం కురవగా అత్యధికంగా పెద్దమండ్యం మండలంలో 51.8 మి.మీ, అత్యల్పంగా కార్వేటినగరం మండలంలో 1 మి.మీ వర్షపాతం నమోదైంది. మండలాలవారీగా కురిసిన వర్షపాత వివరాలు ఇలా ఉన్నాయి. తంబళ్ళపల్లెలో 22, బి.కొత్తకోటలో 4.8, కురబలకోటలో 5.8, పెద్దమండ్యంలో 51.8, ములకలచెరువులో 15.4, పీటీఎంలో 14, పీలేరు 4, గుర్రంకొండలో 16.8, కలికిరిలో 5.4, కలకడలో 9.8, కేవీపల్లెలో 13.2, మదనపల్లెలో 6.0, నిమ్మనపల్లెలో 6.2, రామసముద్రంలో 36, పుంగనూరులో 27.2, పులిచెర్లలో 25.2, రొంపిచెర్లలో 7.4, చౌడేపల్లెలో 14.2, సోమలలో 4.2, చంద్రగిరిలో 13.2, రామచంద్రాపురంలో 2.4, తిరుపతి రూరల్‌లో 13, పాకాలలో 9.2, చిన్నగొట్టిగల్లులో 21.2, ఎర్రావారిపాళ్యంలో 16.2, తిరుపతి అర్బన్‌లో 13.6, శ్రీకాళహస్తిలో 2.2, రేణిగుంటలో 3.6, తొట్టంబేడులో 1.6, సత్యవేడులో 26.8, నారాయణవనంలో 11.6, కేవీబీపురంలో 5, వరదయ్యపాళెంలో 2.4, నాగలాపురంలో 12.2, పిచ్చాటూరులో 14.4, పుత్తూరులో 5.4, వడమాలపేటలో 14.2, నింద్రలో 9.6, విజయపురంలో 1.8, కార్వేటినగరంలో 1, వెదురుకుప్పంలో 4.2, పాలసముద్రంలో 5.4, చిత్తూరులో 2, గుడిపాలలో 12, యాదమరిలో 16.2, బంగారుపాళ్యంలో 12.2, ఐరాలలో 1.6, పలమనేరులో 14.2, పెద్దపంజాణిలో 10.2, గంగవరంలో 20.2, బైరెడ్డిపల్లెలో 5.8 మి.మీ వర్షపాతం నమోదైంది.

ద్రావిడ వర్సిటీలో శిల్పాల తయారీ



ద్రావిడలో శిల్పాలు చెక్కుతున్న శిల్పకళాకారులు

గుడుపల్లె : ద్రావిడ విశ్వవిద్యాలయం, కర్ణాటక శిల్పకళ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిలాశిల్పకళా శిబిరంలో భాగంగా మంగళవారం శిల్ప కళాకారుల ఆధ్వర్యంలో శిలల తయారీ జరిగింది. ఈ శిబిరంలో కర్ణాటక రాష్ట్రానికి చెందిన 10 మంది శిల్ప కళాకారులు శిల్పాల తయారీలో నిమగ్నమైయ్యారు. బుద్ధ, బసవ, పెరియార్, నారాయణగురు, అక్కమహాదేవి, నాగసంస్కృతి ద్రావిడియన్ ఎద్దు శిల్పాలను వీరు తయారు చేయనున్నట్లు భాషా విభాగాల డీన్ ఆచార్య శారద పేర్కొన్నారు. విశ్వవిద్యాలయ శిల్పకళ ప్రాంగణంలో తయారైన శిల్పాలను ఏర్పాటు చేయనున్నట్లు ఆమె ఈ సందర్భంగా తెలిపారు.

చిన్నారుల అస్వస్థతపై కలెక్టర్ ఆరా

కేవీపల్లె: కేవీపల్లె మండలంలోని నూతనకాల్వ పంచాయతీ గుట్టలపైనడింపల్లె గ్రామంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం మందుబిళ్లలు తిని అస్వస్థతకు గురైన చిన్నారుల ఆరోగ్యపరిస్థితిపై కలెక్టర్ ప్రద్యుమ్న ఆరాతీశారు. మంగళవారం ఉదయం కలెక్టర్ తిరుపతి రుయాలో చికిత్స పొందుతున్న చిన్నారులు సుహాసిని, దామోదర్, రాజేష్, జగదీష్ పరిస్థితిపై డీఎంఅండ్‌హెచ్‌వో విజయగౌరిని అడిగి తెలుసుకున్నారు. నలుగురు చిన్నారుల్లో ముగ్గురు కోలుకున్నారని, జగదీష్ కోలుకోవడానికి కొంత సమయం పడుతుందని వైద్యులు తెలిపారు. ఐసీడీఎస్ పీడీ లక్ష్మి, సీడీపీవో ప్రదీప, సూపర్‌వైజర్లు నిర్మల, విజయలక్ష్మి, చంద్రకళ, అంగన్‌వాడీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రియదర్శిని, ప్రాజెక్ట్ లీడర్ గంగాదేవి, మండల నాయకులు నాగరాజమ్మ, శ్రీదేవి, సరస్వతి రుయాలో చిన్నారులను పరామర్శించారు. అంగన్‌వాడీ కార్యకర్త విజయలక్ష్మి, ఆయాలు సకాలంలో స్పందించడంతో చిన్నారులు ప్రమాదం నుంచి బయటపడినట్లు వారు తెలిపారు.

సూక్తి

మనకోసం చేసే పని
మనతోనే
అంతరించిపోతుంది.
పరుల కోసం చేసేది
శాశ్వతంగా నిలుస్తుంది.

జంబ్లింగ్ వర్డ్స్

1. LMIK ▸ ....
2. DYUT ▸ ....
3. ALTS ▸ ....
4 RCKO ▸ ....

- గుర్రాల సాయిసుధ, మెట్‌పల్లి

ఔనా!

2007లో ఓ గూఢచర్యం కేసులో 14 ఉడతలను ఇరాన్ పోలీసులు అరెస్టు చేశారు.



పాండాలకు ఓ ఆసుపత్రి



నలుపు, తెలుపు రంగుల్లో ముద్దుగా కనిపించే పాండాలంటే.. చాలామందికి ఇష్టం. పాండాలను అంతరించిపోతున్న జాతులలో ఒకటిగా గుర్తించారు. వీటిని పరిరక్షించడానికి పర్యావరణవేత్తలతో పాటు పలు స్వచ్ఛంద సంస్థలు ఎన్నో చర్యలు తీసుకుంటున్నాయి. అందులో భాగంగానే 'చైనా కన్జర్వేషన్ అండ్ రీసెర్చ్ సెంటర్ ఫర్ ది గెయింట్ పాండా (సీసీఆర్‌సీజీపీ) పనిచేస్తుంది. రోజు రోజుకీ తగ్గిపోతున్న పాండాల సంఖ్యను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో చైనా ప్రభుత్వం 'డుజియాంగ్యాన్' నగరంలో పాండాల కోసమే ప్రత్యేకంగా ఓ ఆసుపత్రిని 2012లో ప్రారంభించింది. ఇది ప్రపంచంలోనే తొలి పాండా ఆసుపత్రి.

జలుబు చేసినా.. జ్వరం వచ్చినా.. డాక్టరు దగ్గరకు వెళుతుంటాం. మరి పాండాలకు జబ్బు చేస్తే? అనారోగ్యంతో అవి బాధపడుతుంటే? అందుకే వాటికోసం ప్రత్యేకంగా ఓ ఆసుపత్రి ఉంది. అందులో పాండాలను ఎంతో బాధ్యతగా చూసుకుంటారు. ప్రతి రోజూ హెల్త్ చెకప్‌లు చేస్తారు.. మంచి భోజనాన్ని అందిస్తారు. ఇది పాండాల పునరావాస కేంద్రం కూడా. అంతేకాదు ఇక్కడ పాండాలపై పరిశోధనలు చేస్తారు.

పాండాలపై పరిశోధన చేసిన తొమ్మిదిమంది వైద్యులు ఈ హాస్పిటల్‌లో పని చేస్తున్నారు. ఈ వైద్య బృందం పాండాలకి ఎలాంటి వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటుంది. పాండాలు వ్యాధుల భారినా పడితే తక్షణమే వాటికి వైద్యం చేస్తారు. పాండాల సంతతిని అభివృద్ధి చెందేలా ఆసుపత్రి వైద్యులు కృషి చేస్తారు. అత్యున్నత సాంకేతిక వ్యవస్థ ఈ ఆసుపత్రిలో ఉంది. ఇది కేవలం పాండాల ఆరోగ్యాన్ని పరిరక్షించే ఆసుపత్రి మాత్రమే కాదు ఇది పాండాల ఉనికిని కాపాడే సంస్థగా కూడా పనిచేస్తుంది. ఈ ఆసుపత్రిలో మొత్తం 33 పాండాలు ఉన్నాయి. 'పాన్ పాన్' అనే పాండా అన్నింటికన్నా వయసులో పెద్దది. దాని వయసు 33 సంవత్సరాలు. పాండాల కోసం ఈ ఆసుపత్రి చేసిన కృషి వల్లే పాండాల సంఖ్య 17 శాతానికి పెరిగింది.

- పాండాల కోసం క్యారెట్లు, పాలు, కార్న్ బ్రెడ్ వంటి ఆహారపదార్థాల్ని అందిస్తారు.
- మనుషులతో ఎలా ప్రవర్తించాలో పాండాలకు చక్కగా నేర్పుతారు.
- అడవుల్లో ఒంటరిగా సంచరించే పాండాలను, ప్రకృతి వైపరీత్యాల వల్ల కష్టాల్లో పడిన పాండాలను ఆసుపత్రికి తీసుకు వచ్చి వాటిని సంరక్షిస్తారు.
- పాండాలకి ఇష్టమైన ఆహారం వెదురు చెట్లని తెలుసు కదా. పాండాల ఆహారం కోసమే ఆసుపత్రి యజమాన్యం వేల వెదురు చెట్లను పెంచుతుంది. పాండాలు హాయిగా అందులో విహరిస్తాయి. చక్కగా ఆడుకుంటాయి.



మీకు తెలుసా

- పాండా బరువు 100 నుంచి 120 కేజీల మధ్యలో ఉంటుంది.
- వీటి సగటు వయస్సు 20 సంవత్సరాలు.
- ఇప్పటి వరకూ 'బసి' అనే పాండా గరిష్ఠంగా 37 సంవత్సరాలు జీవించింది.
- పాండాలు తమ పిల్లలకి పాలిచ్చి పెంచుతాయి.
- ప్రపంచ వ్యాప్తంగా 1,864 పాండాలు మాత్రమే ఉన్నాయి.

పదాలు కనుక్కోండి

F	I	E	L	K	C	U	S	Y	E	N	O	H
N	P	B	C	A	G	Z	Q	T	T	P	F	Y
G	B	N	L	R	Z	I	Q	D	A	I	S	Y
P	O	I	F	G	O	Y	T	E	L	O	I	V
R	L	G	D	I	H	C	R	O	L	J	B	Q
H	E	A	E	L	Q	B	U	G	X	I	B	X
H	Y	W	V	R	O	V	Q	S	Q	Y	L	I
Q	S	F	O	E	A	G	M	P	F	S	Y	Y
U	L	U	S	L	N	N	I	R	Q	N	X	A
M	R	Q	W	X	F	D	I	R	O	A	C	S
L	T	U	L	I	P	N	E	U	A	P	E	T
C	K	V	C	E	X	S	U	R	M	M	X	E
D	A	F	F	O	D	I	L	S	D	M	S	R

ASTER, CROCUS, DAFFODIL, DAISY, GERANIUM, HONEYSUCKLE, LAVENDER, LILAC, LILY, MARIGOLD, ORCHID, PANSY, SUNFLOWER, TULIP, VIOLET

దారి కనుక్కోండి



మీకు తెలుసా?



మీరు చంద్రుడి పైకి వెళితే.. మీరు మీ బరువులో 16.5 శాతమే ఉంటారు.

టంగ్ ట్విస్టర్స్

1. It's not the cough that carries you off,it's the coffin they carry you off in!
2. I wish you were a fish in my dish
3. Dust is a disk's worst enemy.
4. She said she should sit. , She said she should sit.

చెప్పగలరా?

మందులో ఉన్నా
కానీ ముందులో లేను
దాతలో ఉన్నా
కానీ పీతలో లేను
రంగులో ఉన్నా
కానీ చెంగులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

జంతర్‌మంతర్

1. స్యభవిత్తు ▸ ....
2. మాణంరాయ ▸ ....
3. వృఅభిద్ధి ▸ ....
4. సంవరత్స ▸ ....

నవ్వుల్ నవ్వుల్

టీచర్ : కోడి మాంసాహారా? శాకాహారా?
బిట్టు : మాంసాహారికి ఆహారం టీచర్!
టీచర్ : !!!!!!!!


జవాబులు

చెప్పగలరా? : మందారం

జంతర్‌మంతర్ :
1. భవిష్యత్తు
2. రామాయణం
3. అభివృద్ధి
4. సంవత్సరం

జంబ్లింగ్ వర్డ్స్ :
1. MILK
2. DUTY
3. SALT
4 ROCK

బొమ్మ గీయండి



రంగులు దిద్దండి





సందర్శకుల ఆర్డరుతో మట్టికుండీలపై పెయింటింగ్



సృజనకు కళారూపం

'పద్మావతి' వర్సిటీ ఫ్యాషన్ టెక్నాలజీ విద్యార్థినుల ఆవిష్కరణలు

నేటితో ముగియనున్న ప్రదర్శన

తరగతి గదిలో నేర్చుకున్నారు. తమ ఊహలకు మరింత పదునుపెట్టారు. వీటికి రూపమిచ్చారు. రంగులద్దారు. తమలోని సృజనాత్మకతను బయట పెట్టారు. ఇలా.. 'ఇన్నోవేషన్ ఎట్ వర్క్' లక్ష్యంతో విద్యార్థినులు రూపొందించిన ఆవిష్కరణలు అందరినీ ఆకట్టుకుంటున్నాయి.

తిరుపతిలోని శ్రీ పద్మావతి విశ్వవిద్యాలయం ఫ్యాషన్ టెక్నాలజీ విద్యార్థినులు నిర్వహిస్తున్న ప్రత్యేక ఎగ్జిబిషన్ ఆలరిస్తోంది. వీరు రూపొందించిన వివిధ రకాల ఆభరణాలు, గృహాలంకరణ వస్తువులు, దుస్తులు, కుండలు, పెయింటింగ్స్, దేవతామూర్తుల ప్రతిమలు సందర్శకులను ఆకట్టుకుంటున్నాయి. వీటిని ప్రదర్శనతోపాటు అమ్మకానికీ ఉంచారు. ఆ వర్సిటీలోని సైన్స్ బ్లాక్‌లో సోమవారం ప్రారంభించిన ఈ ఎగ్జిబిషన్ బుధవారం ముగియనుంది. ఫ్యాషన్ టెక్నాలజీ విభాగ పరిధిలోని అప్పీరియల్ డిజైనింగ్ యూనిట్ ఈ వస్తువుల తయారీ ప్రక్రియ చేపట్టింది. హోం సైన్స్ విభాగం కూడా తన సౌజన్యాన్ని అందించింది. సుమారు 114 మంది విద్యార్థినులు ఈ వస్తువుల తయారీ నుంచి ప్రదర్శన, అమ్మకాల పనుల్లో భాగస్వాములయ్యారు. విద్యతో పాటు వినియోగదారుల మనస్తత్వం, మార్కెటింగ్‌కు సంబంధించిన నైపుణ్యాలను విద్యార్థినులు అర్థం చేసుకునేందుకు ఈ ప్రదర్శన ఏర్పాటు చేసినట్టు నిర్వాహకులు చెబుతున్నారు. అధ్యాపకుల మార్గదర్శకత్వంలో విద్యార్థులు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం అభినందనీయమని వీసీ దుర్గాభవాని, రెక్టార్ ఉమ, రిజిస్ట్రార్ మమత, ఫ్యాషన్ టెక్నాలజీ కోర్సు-కోఆర్డినేటర్ శారద పేర్కొన్నారు.

- తిరుపతి (విశ్వవిద్యాలయాలు)



ఎగ్జిబిషన్‌లో ఫ్యాన్సీ అలంకరణ వస్తువులు



పిల్లలకు అవసరమైన దుస్తులు



రా మెటీరియల్‌పై వేసిన డిజైన్లు







గృహాలంకార వస్తువులు





తాము పెయింట్ చేసిన పాట్‌లతో విద్యార్థినులు

స్వాతంత్ర్యం రాక ముందు బాలగంగాధర్ తిలక్ తొలిసారిగా వినాయక చవితిని బహిరంగ ఉత్సవంగా తీసుకొచ్చారు. స్వాతంత్ర్య ఉద్యమంలో యువతను భాగస్వామ్యం చేసే ఉద్దేశంతో ముంబై వేదికగా నిర్వహించిన గణపతి ఉత్సవాలు అందరిలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపాయి. అప్పట్నుంచి వినాయక ఉత్సవాలను యువత సొంతం చేసుకుంది. ఇప్పుడు.. ఎక్కడైనా వారిదే సందడి.

- తిరుపతి అర్బన్

తిరుపతి సుందరయ్యనగర్ రెండో వీధిలో చవితి మంటపం పనుల్లో యువకులు



'యువ'నాయకుడు

ఎల్లుండి వినాయక చవితి ● ఉత్సవాలకు సిద్ధమవుతున్న యువత

యూత్ కు పండగంటే వినాయక చవితనే చెప్పొచ్చు. చవితి వస్తుందంటే చాలు యువతంతా ఒక్కటవుతుంది. ఊరూ వాడను ఏకం చేస్తుంది. పది రోజుల ముందునుంచే చందాలు పోగేస్తుంది. అందరినీ భాగస్వామ్యం చేస్తుంది. మండపం కట్టి ముస్తాబు చేస్తుంది. చవితికి ముందురోజు వారి తాహతకు తగ్గట్టు గణపతి విగ్రహాన్ని తీసుకొచ్చి సర్వాలంకార శోభితమైన మండపంలో కూర్చోపెడుతుంది. ఇక, అప్పట్నుంచి నిమజ్జనం వరకు వంతుల వారీగా బొజ్జగణపయ్య సేవలోనే యువత తరిస్తుంది. వీధుల్లో పెట్టే వినాయకుడినే కాదు.. పండుగ రోజు ఇంట్లోనూ వారిదే హవా. పల్లెల్లో అయితే వినాయకుడికి నైవేద్యంగా పెట్టే ఫల, పత్ర, పుష్పాలను యువకులే స్వయంగా సేకరించుకు వస్తారు. ప్రతి వస్తువును ఎంతో పవిత్రంగా తీసుకొస్తారు. నగరాల్లోనూ ఇంట్లో పెట్టుకునే గణపతి బొమ్మను, అందుకు కావాల్సిన అలంకరణకు యువతకే పెద్దలు ప్రాధాన్యమిస్తారు. ఇంట్లో పూజ పూర్తయ్యాక గుంజిళ్లు తీసి మళ్లీ వీధి వినాయకుడి వద్దకు వెళ్లిపోతారు.

ఉత్సవాలకు పెరిగిన ప్రాధాన్యం

ఇప్పుడు తిరుపతిలో చవితి ఉత్సవాలకు ప్రాధాన్యం పెరిగింది. తిరుపతిలోని పలు వీధుల్లో 700 విగ్రహాలకు పైగా కొలువుదీరనున్నట్లు వినాయక నిమజ్జన కమిటీ అంచనా వేస్తోంది. అంటే ఒక్కో వీధిలో దాదాపు ఐదు విగ్రహాలు వరకు వెలుస్తున్నాయి. మదనపల్లె, చిత్తూరు, శ్రీకాళహస్తిలో సుమారు 200 విగ్రహాల వరకు ఏర్పాటుకానున్నాయి. 66 మండలాల్లోనూ దాదాపు 5 వేల విగ్రహాలు కొలువుతీరనున్నట్టు అంచనా.

అంతటా ఆధ్యాత్మిక భావనే

ఒకప్పుడు వినాయక చవితి అంటే బూతు పాటలు, మద్యం వాసనలు, కుర్రాళ్ల గొడవలు ఉండేవి. ఇప్పటి యువతలో మార్పు వస్తోంది. తిరుపతి పవిత్రతకు అనుగుణంగా అడుగులు వేస్తోంది. వినాయక నిమజ్జన కమిటీ మార్గదర్శకాలకు అనుగుణంగా చవితి సంబరాలు జరుగుతున్నాయి. ఉత్సవాలకు కమిటీ నేతృత్వంలో నగరపాలక సంస్థ, తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ (తుడ), పోలీస్ యంత్రాంగం సహకరిస్తుండంతో తిరుపతిలోని చవితి ఉత్సవాలకు మంచి కలర్ వచ్చింది. చవితి అనంతరం మూడు రోజుల తర్వాత నిమజ్జనం చేయాలని కమిటీ తీర్మానించింది. అయితే కొన్ని చోట్ల వారం, తొమ్మిది రోజులు కూడా ఉంచుతారు.

నాయకత్వ లక్షణాలకు అవకాశం

మండపం కట్టి.. వినాయక ఉత్సవాలను నిర్వహించడంతో యువతలో నాయకత్వ లక్షణాలు అబ్బుతాయి. నిర్వహణ నైపుణ్యాలు పెరుగుతాయి. తద్వారా యువ భవిష్యత్ బంగారుమయం అవుతుందని వినాయక నిమజ్జన కమిటీ కన్వీనర్ సామంచి శ్రీనివాస్ అంటున్నారు.

గో గ్రీన్ గణపతి

పర్యావరణ పరిరక్షణలో భాగంగా గోగ్రీన్ గణపతిపై సోషల్ మీడియాలో విస్తృతంగా వైరల్ అవుతోంది. ఇంట్లో పెట్టుకునే గణపతిని మట్టితో తయారు చేసుకుని పూజించుకోవాలి. నిమజ్జనం రోజు ఒక కుండీని తీసుకుని అందులో గణపతి బొమ్మను నిమజ్జనం చేయాలి. ఏదైనా మొక్క విత్తనాన్ని అందులో నాటాలి.కొన్ని రోజుల తర్వాత విత్తనం మొలకెత్తి మనకు ఆహ్లాదాన్నిస్తుంది. కాగా, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వంటి రసాయనాలతో తయారయ్యే విగ్రహాలతో కలిగే అనర్థాలను ప్రజలు అర్థం చేసుకుంటు న్నారు. మట్టి వినాయక విగ్రహాలపై మోజు పెంచుకుంటున్నారు. కొన్ని స్వచ్ఛంద సంస్థలు వినాయక చవితిరోజు మట్టి విగ్రహాలను ఉచితంగా అందజేస్తున్నాయి.

మూడేళ్ల క్రితం నవంబరు 29 ఏ వారమవుతుంది?

మెంటల్ ఎబిలిటీ


1. ఒక కోడ్ భాషలో PEACEను FEDIUగా రాశారు. అదే కోడ్‌లో FAITH ను ఎలా రాస్తారు?
ఎ) IVLEK బి) KLEVI
సి) EIKLK డి) ఏదీకాదు
2. ఒక కోడ్‌లో GENIUSను TVJOFHగా రాశారు. అదే కోడ్‌లో NATUREను ఎలా రాస్తారు?
ఎ) OBUSVF బి) FSVUBO
సి) UBOVFS డి) ఏదీకాదు
3. ఒక కోడ్‌లో GOODను 76గా రాశారు. అదే కోడ్‌లో HEARను ఎలా రాస్తారు?
ఎ) 67 బి) 58 సి) 49 డి) ఏదీకాదు
4. ఒక కోడ్‌లో STUDENTను FPWDRRRగా రాశారు. అదే కోడ్‌లో TEACHERను ఎలా రాస్తారు?
ఎ) XCUGISC బి) SCXCUGI
సి) IGUCSCX డి) ఏదీకాదు

(5 - 7) ఒక కోడ్ భాషలో
nic sac tic అంటే all are good
sac mic mec అంటే good luck people
tic mec rac అంటే all people nice
పై కోడ్ భాష ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి.

5. sac నకు సరైన కోడ్?
ఎ) good బి) luck సి) are డి) ఏదీకాదు
6. rac నకు సరైన కోడ్?
ఎ) luck బి) nice సి) all డి) people
7. mec నకు సరైన కోడ్?
ఎ) all బి)good సి)people డి) luck
8. 10, 5.5, 6.5, 15, 64, ------
ఎ) 520 బి) 256 సి) 128 డి) 156
9. 600, 120, 30, 10, 5, ------
ఎ) 6 బి) 8 సి) 4 డి) 5
10. 68, 14, 85, 13, 93, 12, 89, ----
ఎ) 15 బి) 16 సి) 17 డి) 18
11. 5, 6, 11, 17, 28, 45, ------
ఎ) 73 బి) 75 సి) 78 డి) 81

(12 - 14) భిన్నమైన దానిని తెలపండి?

12. ఎ) LOP బి) KPO సి) TGW డి) IRM
13. ఎ) 347 బి) 819 సి) 628 డి) 529
14. ఎ) రాగి బి) తగరం సి) తుత్తినాగం డి) జింక్
15. FAME : GOCH :: KING : --------
ఎ) IPKM బి) IKMP సి) PMKI డి) ఏదీకాదు
16. గడియారంలో సమయం గం7.30నిలు అయింది. నిమిషాల ముల్లు ఈశాన్యాన్ని చూపిస్తోంది అనుకొంటే గంటల ముల్లు ఏ దిక్కును సూచిస్తుంది?
ఎ) పడమర బి) దక్షిణం సి) ఉత్తరం డి) తూర్పు
17. విజయ్ కాలేజీకి వెళ్లాలనుకొన్నాడు. అతను తన ఇంటి నుంచి బయలుదేరాడు. అతని ఇల్లు తూర్పున ఉంది. ఆ రోడ్డు కూడలికి వచ్చిన తరవాత ఎడమవైపున ఆడిటోరియం ఉంది. అతని ఇంటికి ఎదురు రోడ్డులో బ్యాంక్ ఉంది. అయితే కాలేజ్ ఏ దిశలో ఉంది?
ఎ) దక్షిణం బి) ఉత్తరం సి) పడమర డి) తూర్పు
18. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్యని తెలపండి?



ఎ) 260 బి) 220 సి) 280 డి) 240
19. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్యని తెలపండి?

L[illegible]	N[illegible]	M[illegible]
M[illegible]	L[illegible]	N[illegible]
N[illegible]	M[illegible]	?


ఎ) L_{100} బి) N_{80} సి) M_{60} డి) L_{120}




Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

20. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్య?



ఎ) 172 బి) 186 సి) 144 డి) 196
21. ఫొటోలో ఉన్న ఒక వ్యక్తిని చూపిస్తూ అజయ్ ఇలా చెబుతున్నాడు. 'అతను నా తల్లి తండ్రికి ఏకైక కుమారుని ఏకైక సోదరి భర్తకు కుమారె కొడుకు'. అయితే ఫొటోలోని వ్యక్తి అజయ్‌కు ఏమవుతాడు?
ఎ) మేనమామ బి) మేల్లుడు
సి) అల్లుడు డి) సోదరుడు
22. ఫొటోలో ఉన్న వ్యక్తిని చూపిస్తూ అవినాష్ ఇలా చెబుతున్నాడు. 'అతను నా తండ్రి తల్లికి ఏకైక కుమారుడి సోదరి భర్త భార్యకు ఏకైక సోదరుడు.' అయితే ఫొటో లోని వ్యక్తికి అవినాష్ ఏమవుతాడు?
ఎ) అల్లుడు బి) సోదరుడు సి) తండ్రి డి) కుమారుడు
23. AA, BE, FI, OO, ------------
ఎ) EU బి) EV సి)FU డి) FV
24. AZ, CX, FT, JN, -------------
ఎ) DE బి) OF సి) FO డి)EP
25. TE, SF, QI, NN, ---------
ఎ) JU బి) KU సి) IV డి) TV
26. a - c - cbc - b - ca - cbab - a -
ఎ) babacac బి) baaabcc
సి) ababacc డి) ఏదీకాదు
27. aab - dab - cdabc - d - bc - d
ఎ) abcdc బి) bcdcd సి) cbcad డి) ఏదీకాదు
28. వికాస్ దక్షిణానికి 7మీ. నడిచిన తరవాత ఎడమ వైపునకు తిరిగి 9 మీటర్లు నడిచాడు. చివరకు మరల కుడివైపునకు తిరిగి 5మీ. నడిచాడు. అయితే ఇప్పుడు వికాస్ బయలుదేరిన స్థానం నుంచి ఎంత దూరంలో ఏ దిశలో ఉన్నాడు?
ఎ) 15 మీ నైరుతి బి) 15 మీ వాయవ్యం
సి) 15 మీ ఆగ్నేయం డి) 15 మీ ఈశాన్యం
29. ఒక వరసలో అనిల్ కుడివైపునుంచి 24వ స్థానంలోను, ఎడమవైపునుంచి 17వ స్థానంలోను ఉన్నాడు. అదే వరసలో సునీల్ ఎడమవైపు నుంచి 26వ స్థానంలో ఉంటే కుడి వైపు నుంచి సునీల్ స్థానమెంత?
ఎ) 15 బి) 18 సి) 16 డి) 19
30. ఒక వరసలో నిశాంత్ కుడివైపునుంచి 18వ స్థానంలోను, ఎడమవైపు నుంచి 13వ స్థానం లోను ఉన్నాడు. అదే వరసలో నిరంజన్ తన కుడివైపునకు 5 స్థానాలు జరిగాడు ప్రస్తుతం అతను ఎడమవైపు నుంచి 22వ స్థానంలో ఉన్నట్లయితే కుడివైపు నుంచి నిరంజన్ మొదటి స్థానం ఎంత?
ఎ) 16 బి) 14 సి) 18 డి) ఏదీకాదు
31. ఇంటర్వ్యూని నిర్వహించడానికి మేనేజింగ్ డైరెక్టర్ గం. 10 కంటే 15 నిలు ముందుగా వచ్చారు. ఈ మేనేజింగ్ డైరెక్టర్, ఛైర్మన్ కంటే 30 నిలు ముందుగా వచ్చారు. ఛైర్మన్ ఇంటర్వ్యూ సమయం కంటే 45నిలు ముందు వచ్చారు. అయితే ఆయన ఏ సమయంలో ఇంటర్వ్యూ నిర్వహించదలచారు?
ఎ) గం. 11.00ని. బి) గం. 11.02ని.
సి) గం. 11.15 ని. డి) గం. 11.30ని.
32. అజయ్‌కు అతని తల్లిదండ్రుల పెళ్లి రోజు నవంబరు 11, 15ల మధ్య అని గుర్తు. అతని సోదరి ఆర్తికి నవంబరు 13, 17ల మధ్య అని గుర్తు. అయితే వారి తల్లి దండ్రుల పెళ్లి రోజు ఎప్పుడు?
ఎ) నవంబరు 15 బి) నవంబరు 13
సి) నవంబరు 14 డి) ఏదీకాదు
33. (36 X 1/4) of 4 ÷ 6 x 2 - 8+6ను సూక్ష్మీకరించండి?
ఎ) 36 బి) 10 సి) 42 డి) ఏదీకాదు
34. P అంటే ÷, Q అంటే x, R అంటే -, S అంటే + అయితే 36P4Q5R8S4 విలువ ఎంత?
ఎ) 41 బి) 39 సి) 45 డి) ఏదీకాదు
35. కింది వానిలో సరైన దానిని తెలపండి
ఎ) 18 ÷ 3 X 4 - 5 + 3 = 20
బి) 25 ÷ 5X 3 - 6 + 4 = 15
సి) 35 ÷ 7X 6 - 4 + 7 = 33 డి) ఏదీకాదు
36. SHIPCYS పదంలోని అక్షరాల స్థానాలను మార్చగా ఒక పాశ్చాత్యాంశం పేరు వస్తుంది. ఆ పేరులోని మొదటి అక్షరం ఏమిటి?
ఎ) H బి) P సి) I డి) ఏదీకాదు
37. కింది పదాలను నిఘంటువు ప్రకారం అమర్చిన తరవాత మధ్య ఏర్పడే పదాన్ని తెలపండి?
1. Mango 2. Music 3. Margin
4. Marble 5. Medium
ఎ) Music బి) Mango సి) Medium డి) Margin
38. ఈ రోజు నవంబరు 29 ఆదివారం. ఇది లీపు సంవత్సరమైతే మూడేళ్ల క్రితం నవంబరు 29 ఏ వారమవుతుంది?
ఎ) బుధవారం బి) గురువారం
సి) మంగళవారం డి) ఏదీకాదు
39. సెప్టెంబరు నెలలో ఏ తేదీకి ఏ వారం వస్తుందో అదే తేదీకి అదే వారం వచ్చే తదుపరి నెల ఏది?
ఎ) నవంబరు బి) డిసెంబరు
సి) జనవరి డి) ఏదీకాదు
40. గడియారంలో సమయం గం.2.30 నిలు అయితే గంటల ముల్లు, నిముషాల ముల్లు మధ్య కోణమెంత?
ఎ) 100^0 బి) 90^0 సి) 105^0 డి) ఏదీకాదు



పై రేఖాచిత్రంలో దీర్ఘచతురస్రం భారతీయులను, వృత్తం సైనికులను, త్రిభుజం పురుషులను సూచిస్తుంది. పై రేఖాచిత్రం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

41. భారతీయులైన పురుషులను సూచించే అక్షరం?
ఎ) C బి) G సి) F డి) ఏదీకాదు
42. భారతీయ సైనికులను సూచించే అక్షరం?
ఎ) G బి) D సి) E డి) ఏదీకాదు
43. పురుషులైన భారతీయ సైనికులను సూచించే అక్షరం?
ఎ) C బి) F సి) D డి) ఏదీకాదు
44. భారతీయులను సూచించే అక్షరం?
ఎ) F బి) B సి) A డి) ఏదీకాదు
45. కేవలం సైనికులను సూచించే అక్షరం?
ఎ) B బి) D సి) E డి) ఏదీకాదు
46. అద్దంలో చూసినపుడు సమయం గం.4.20 నిలు. అయితే అసలు సమయం?
ఎ) గం.7.30ని బి) గం7.40ని
సి) గం.8.40ని డి) ఏదీకాదు

సమాధానాలు		15) ఎ	23) ఎ	31) ఎ	39) బి
1) ఎ	8) ఎ	16) డి	24) బి	32) సి	40) సి
2) బి	9) డి	17) బి	25) ఎ	33) బి	41) సి
3) ఎ	10) సి	18) బి	26) బి	34) ఎ	42) బి
4) సి	11) ఎ	19) ఎ	27) సి	35) సి	43) ఎ
5) ఎ	12) సి	20) సి	28) సి	36) బి	44) బి
6) బి	13) డి	21) బి	29) ఎ	37) డి	45) సి
7) సి	14) సి	22) డి	30) బి	38) ఎ	46) బి

JOBS ఉద్యోగాలు

బీహెచ్ఈఎల్

భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్(బీహెచ్ ఈఎల్)- ట్రేడ్ అప్రెంటిస్ అప్రెంటిస్‌ల భర్తీకి ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 310
అప్రెంటిస్‌షిప్ ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
క్యాంపస్: బీహెచ్ ఇఎల్, ఇడిఎన్, బెంగళూరు
విభాగాలు: ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్స్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ మెకానికల్/ కంప్యూటర్ సైన్స్/ సివిల్/ మెక్ట్రానిక్ ఇంజనీరింగ్
అర్హత: 2015 జనవరి 1 నాటికి సంబంధిత విభాగంలో డిప్లొమా పూర్తిచేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
వయసు: ఆగస్టు 1 నాటికి 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి.
ఇంటర్వ్యూలు ప్రారంభమయ్యాయి.
ఇంటర్వ్యూలు పూర్తయ్యే తేదీ: ఆగస్టు 31
వేదిక: Bharath Heavy Electricals Limited, Electronics Division, Mysuru Road, Bengaluru - 560026
వెబ్‌సైట్: www. bheledn.com
www.bheldn.com

ఐఐటి మద్రాస్

మద్రాస్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటి)- జూనియర్ టెక్నీషియన్ కేడర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 32
పోస్టులు - ఖాళీలు: రిజిస్ట్రార్ 1, సిస్టమ్స్ ఇంజనీర్ 1, సెక్యూరిటీ ఆఫీసర్ 1, జూనియర్ ఇంజనీర్ 3, స్టాఫ్ నర్స్ 4, జూనియర్ టెక్నీషియన్ 12, జూనియర్ అసిస్టెంట్ 10
అర్హత: కనీసం 55 శాతం మార్కులతో ఎంఏ/ ఎంటెక్(కంప్యూటర్ సైన్స్) + ఎనిమిదేళ్ల అనుభవం ఉండాలి లేదా 60 శాతం మార్కులతో బీఈ/ బీటెక్/ ఎమ్మెస్సీ(కంప్యూటర్ సైన్స్) + పదేళ్ల అనుభవం ఉండాలి.
వయసు: 27 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: రిటెన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 8
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
చిరునామా: The Assistant Registrar, Recruitment Section, Admin. Building(First Floor), IIT Madras, Chennai - 600036
వెబ్‌సైట్: www.recruit.iitm.ac.in

డిఆర్‌డిఒ

డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డిఆర్‌డిఒ)- జూనియర్ రీసెర్చ్ ఫెలోల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 11
అర్హత: ఫస్ట్ క్లాస్ మార్కులతో పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిగ్రీ ఇన్ సైకాలజీ ఉత్తీర్ణత + నెట్ అర్హత పొంది ఉండాలి.
వయసు: 28 ఏళ్లు మించరాదు
స్టయిపెండ్: మొదటి రెండేళ్లు నెలకు రూ.25,000 మూడో ఏడాది నెలకు రూ.28,000 ఇస్తారు. హెచ్ ఆర్ఏ + మెడికల్ ఫెసిలిటీస్ తోపాటు కంటింజెన్సీ గ్రాంట్ కింద ఏడాదికి రూ.15000 ఇస్తారు.
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తుతోపాటు రూ.10ల ఇండియన్ పోస్టల్ ఆర్డర్‌ను జతచేసి కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 7
చిరునామా: Director DIPR, Lucknow Road, Timarpur, Delhi - 110054

గోవధ నిషేధాన్ని తెలిపే ఆర్టికల్?


కొమ్ము సుందర్‌రాజు
పాలిటీ ఫ్యాకల్టీ

ఆదేశిక సూత్రాలు

1. ఆదేశిక సూత్రాలను రాజ్యాంగ నిర్మాతలు ఏ దేశం నుంచి స్వీకరించారు?
ఎ) ఐర్లాండ్ బి) అమెరికా సి) బ్రిటన్ డి) రష్యా
2. ఆదేశిక సూత్రాల ముఖ్య లక్ష్యం?
ఎ) సామ్యవాద వ్యవస్థను ఏర్పాటు చేయడం
బి) సంక్షేమ రాజ్యస్థాపన(లేదా) శ్రేయోరాజ్య స్థాపన
సి) పెట్టుబడిదారి వ్యవస్థను రూపొందించడం
డి) కమ్యూనిస్ట్ వ్యవస్థను రూపొందించడం
3. ఆదేశిక సూత్రాలను ఐర్లాండ్ ఏ దేశం నుంచి స్వీకరించింది?
ఎ) రోమ్ బి) అమెరికా సి) స్పెయిన్ డి) రష్యా
4. ఆదేశిక సూత్రాలను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?
ఎ) రెండో భాగం 5 నుంచి 11 ఆర్టికల్ వరకు
బి) మూడో భాగం 12 నుంచి 35 ఆర్టికల్ వరకు
సి) నాలుగో భాగం 36 నుంచి 51 ఆర్టికల్ వరకు
డి) 4(ఎ) భాగం, 51(ఎ) ఆర్టికల్
5. ప్రభుత్వ విధానాలను రూపొందించడం, వాటిని అమలులో వేటిని ప్రాథమికాలుగా భావిస్తారు?
ఎ) ప్రాథమిక హక్కులు బి) ప్రాథమిక విధులు
సి) ఆదేశిక సూత్రాలు డి) ఏదీకాదు
6. ఆదేశిక సూత్రాలకు చట్ట సంరక్షణ లేదు, వీటిని కోర్టుల ద్వారా అమలు పరచడానికి వీలు లేదు అని తెలిపే అధికరణం?
ఎ) 36వ బి) 37వ సి) 38వ డి) 39వ
7. మన రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు వేటి ప్రభావ ఫలితం?
ఎ) సామ్యవాద భావాలు బి) ప్రాథమిక హక్కులు
సి) ప్రాథమిక విధులు డి) పైవన్నీ
8. మన రాజ్యాంగ పీఠికలో 'సామ్యవాద' అనే పదాన్ని ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా చేర్చారు?
ఎ) 1956, 7వ రాజ్యాంగ సవరణ
బి) 1976, 42వ రాజ్యాంగ సవరణ
సి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
9. సామ్యవాదాన్ని అమలుచేయడానికి రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలు?
ఎ) విధివిధానాలు బి) ప్రాథమిక విధులు
సి) ప్రాథమిక హక్కులు డి) ఆదేశిక సూత్రాలు
10. ఆదేశిక సూత్రాలను ఏ ప్రభుత్వమైనా విస్మరిస్తే వారు ఎన్నికల కాలంలో ప్రజల ముందు జవాబుదారిగా నిలవాల్సి ఉంటుందని వ్యాఖ్యానించింది?
ఎ) గాంధీ బి) నెహ్రూ సి) పటేల్
డి) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్
11. ఆదేశిక సూత్రాలు రాజ్యాంగ ప్రవేశికలో ఉదహరించిన ఆశయాలను పోలి ఉంటాయని అన్నది?
ఎ) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బి) బి.ఎన్.రావు
సి) ఎన్.గోపాలస్వామి డి) గాంధీజీ
12. ఆదేశిక సూత్రాలు శాసన వ్యవస్థకు కరదీపం వంటిదని పేర్కొనది?
ఎ) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బి) ఎన్.గోపాలస్వామి
సి) ఎం.సి.సెతల్వాడ్ డి) ఎవరూ కాదు
13. ఆదేశిక సూత్రాలను వాస్తవమైన మానసిక ప్రవృత్తుల చెత్తకుండీ అని ఎవరు అన్నారు?
ఎ) ఎం.సి.సెతల్వాడ్ బి) కె.ఎం.మున్షీ
సి) ఎం.సి.చాగ్లా
డి) ఎన్.గోపాలస్వామి అయ్యంగార్
14. భారత ప్రభుత్వం నిర్దేశిక నియమాలను నిజాయతీగా అమలుచేస్తే భారతదేశం ఒక భూతల స్వర్గం అవుతుందని పేర్కొనది?
ఎ) గాంధీ బి) ఎం.సి.చాగ్లా
సి) అంబేద్కర్ డి) ఎం.సి.సెతల్వాడ్
15. బలహీనవర్గాల విద్య, ఆర్థిక స్థితిగతులు మెరుగుదల కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపే నిబంధన?
ఎ) 44వ బి) 45వ సి) 46వ డి) 47వ
16. ఆదేశిక సూత్రాల్లో ఏ అధికరణం గ్రామపంచాయతీల ఏర్పాటును సూచిస్తుంది?
ఎ) 40 బి) 41 సి) 42 డి) 43
17. స్త్రీ, పురుషులకు సమాన పనికి సమాన వేతనం కల్పించాలి అని ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 38 బి) 39 సి) 39(డి) డి) 39(ఇ)
18. రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు ఏ రాష్ట్రానికి వర్తించవు?
ఎ)జమ్మూకశ్మీర్ బి) అరుణాచల్‌ప్రదేశ్
సి) సిక్కిం డి) అసోం
19. గోవధను నిషేధించిన రాష్ట్రాలు?
ఎ) ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్
బి) ఆంధ్రప్రదేశ్, కర్ణాటక
సి) తమిళనాడు, జమ్మూకశ్మీర్
డి) మహారాష్ట్ర, తెలంగాణ
20. గోవధ నిషేధాన్ని తెలిపే ఆర్టికల్?
ఎ) 46వ బి) 47వ సి) 48వ డి) 49వ

జనరల్ స్టడీస్ - ఇండియన్ పాలిటీ

21. మత్తుమందులు, మత్తు పానీయాలను నిషేధించి ప్రజారోగ్యాన్ని సంరక్షించాలి అని తెలిపే అధికరణం?
ఎ) 39వ బి) 47వ సి) 48వ డి) 50వ
22. సంపూర్ణ మద్యపాన నిషేధం అమల్లో ఉన్న రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) కర్ణాటక
సి) తెలంగాణ డి) గుజరాత్
23. ఒకే శిక్షాస్మృతి అమల్లో ఉన్న రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) కేరళ సి) గోవా డి) తెలంగాణ
24. కార్మికులకు కనీస వేతనం, కనీస పనిగంటలు కల్పించాలని తెలిపే అధికరణం?
ఎ) 41వ బి) 42వ సి) 43వ డి) 44వ
25. మహిళలకు ప్రసూతి సౌకర్యం కల్పించాలని తెలిపే అధికరణం?
ఎ) 42వ బి) 43వ సి) 44వ డి) 45వ
26. దేశంలోని పౌరులందరికీ ఒకే శిక్షాస్మృతిని అమలు చేయాలని తెలిపే అధికరణం?
ఎ) 40వ బి) 44వ సి) 50వ డి) ఏదీకాదు
27. ఆరేళ్లలోపు బాలబాలికలకు అందించే బాలబడి విద్యను ఏ రాజ్యాంగ సవరణ ద్వారా 45వ అధికరణంలో చేర్చారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 1956, 7వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
28. చారిత్రక కట్టడాలను, ప్రదేశాలను సంరక్షించాలని, జాతీయ వస్తువులను పరిరక్షించాలని ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 48వ బి) 49వ సి) 50వ డి) 51వ
29. ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ఆదేశిక సూత్రాల్లో అదనపు సూత్రాలను చేర్చారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 2001, 85వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
30. యువతీయువకులు, బాలబాలికలు దురలవాట్లకు లోనుకాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ వహించాలి అని తెలిపే నిబంధన?
ఎ) 39(ఎ) బి) 39(ఇ) సి) 39(ఎఫ్) డి) 39వ
31. రాజ్యాంగంలో ఏ అధికరణం నిరుద్యోగ భృతిని కల్పించాలని తెలుపుతుంది?
ఎ) 40వ బి) 41వ సి) 42వ డి) 43వ
32. వృద్ధాప్య పెన్షన్ ఏ అధికరణం ప్రకారం కల్పించాలి?
ఎ) 40వ బి) 41వ సి) 42వ డి) 43వ
33. ఆంధ్రప్రదేశ్‌లో వృద్ధాప్య పెన్షన్‌ను కల్పించిన మొదటి ముఖ్యమంత్రి?
ఎ) కోట్ల విజయభాస్కర్‌రెడ్డి బి) నీలం సంజీవరెడ్డి
సి) వై.ఎస్.రాజశేఖరరెడ్డి డి) ఎన్.టి.రామారావు
34. ఆదేశిక సూత్రాలకు సంబంధించి ఆర్టికల్ 41లో లేనిది?
ఎ) ఆశ్రయ హక్కు బి) పని హక్కు
సి) విద్య హక్కు
డి) ప్రభుత్వ సహాయ హక్కు
35. ప్రపంచ శాంతికి కృషి చేయడం, అంతర్జాతీయ శాంతిభద్రతలను పెంపొందించుకోవాలని తెలిపే అధికరణం?
ఎ) 50వ బి) 51వ సి) 51(ఎ) డి) ఏదీకాదు
36. పేదలకు ఉచిత న్యాయసహాయం గురించి తెలిపే అధికరణం?
ఎ) 38వ బి) 39వ సి) 39(ఎ) డి) 43(ఎ)
37. యుపిఎ ప్రభుత్వం ఏ అధికరణం ప్రకారం 100 రోజుల ఉపాధి హామీ పథకాన్ని కల్పించింది?
ఎ) 41వ బి) 42వ సి) 43వ డి) 44వ
38. వెట్టిచాకిరి నిరోధక చట్టాన్ని ఎప్పుడు రూపొందించారు?
ఎ) 1973 బి) 1974 సి) 1975 డి) 1976
39. నిరుద్యోగ భృతిని అందిస్తున్న రాష్ట్రాలు?
ఎ) పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్
బి) ఆంధ్రప్రదేశ్, తెలంగాణ
సి) కర్ణాటక, తమిళనాడు డి) మహారాష్ట్ర, బీహార్
40. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో వికలాంగులకు ఎంత పెన్షన్ ఇస్తున్నారు?
ఎ) రూ.500 బి) రూ.1000
సి) రూ.1200 డి) రూ.1500
41. వికలాంగులకు భృతిని కల్పిస్తున్న రాష్ట్రాలు?
ఎ) ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, సిక్కిం
బి) మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, హర్యాన
సి) గోవా, కేరళ, నాగాలాండ్ డి) పైవన్నీ
42. నిర్దేశిక నియమాలు రాజ్యాంగానికి ప్రాణవాయువు వంటిది అని అన్న దౌత్యవేత్త, న్యాయకోవిదుడు ఎవరు?
ఎ) ఎల్.ఎం.సింఘ్వి బి) కె.టి.షా
సి) ఎం.సి.సెతల్వాడ్ డి) ఎవరూ కాదు
43. ఏ రాజ్యాంగ సవరణ ద్వారా ఆదేశిక సూత్రాలకు ప్రాథమిక హక్కుల కంటే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారు?
ఎ) 1956, 7వ రాజ్యాంగం సవరణ
బి) 1976, 42వ రాజ్యాంగ సవరణ
సి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
44. యాజమాన్యంలో కార్మికులకు భాగస్వామ్యం కల్పించాలని తెలిపే అధికరణం?
ఎ) 39వ బి) 39(ఎ) సి) 43(ఎ) డి) 48(ఎ)
45. ఆదేశిక సూత్రాలను మూడు రకాలుగా వర్గీకరించిన పరిపాలన శాస్త్రవేత్త?
ఎ) ఎం.పి.శర్మ బి) జి.ఎన్.జోషి
సి) ఎ, బి డి) ఎవరూ కాదు
46. అడవులు, అటవీ జంతువుల సంరక్షణకు ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని తెలిపే అధికరణం?
ఎ) 39(ఎ) బి) 43(ఎ) సి) 48(ఎ) డి) 50
47. వ్యవసాయం, పశుగణాభివృద్ధిని శాస్త్రీయ పద్ధతుల్లో అభివృద్ధి చేయాలని తెలిపే అధికరణం?
ఎ) 48వ బి) 48(ఎ)వ సి) 49వ డి) 50వ
48. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పౌరులకు పౌష్టికాహారం అందించాలని ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 46వ బి) 47వ సి) 48వ డి) 49వ

సమాధానాలు

1) ఎ	8) బి	15) సి
2) బి	9) డి	16) ఎ
3) సి	10) డి	17) సి
4) సి	11) ఎ	18) ఎ
5) సి	12) సి	19) ఎ
6) బి	13) డి	20) సి
7) ఎ	14) బి	21) బి

22) డి	31) బి	40) డి
23) సి	32) బి	41) ఎ
24) సి	33) డి	42) ఎ
25) ఎ	34) ఎ	43) బి
26) బి	35) బి	44) సి
27) డి	36) సి	45) సి
28) బి	37) ఎ	46) సి
29) ఎ	38) సి	47) ఎ
30) సి	39) ఎ	48) బి

అడ్మిషన్స్

బిఐఆర్ఇడి

హైదరాబాద్ రాజేంద్ర నగర్‌లోని బ్యాంకర్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ అండ్ ఎంట్రప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ (బిఐఆర్ఇడి)- గ్రామీణ యువకుల కోసం ఉచిత స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తోంది.
శిక్షణాంశాలు: మొబైల్ సర్వీసింగ్/ యంయస్ ఆఫీస్/ అడ్వాన్స్‌డ్ కంప్యూటర్ నెట్‌వర్కింగ్ / ఎలక్ట్రీషియన్ & వ్యవసాయ పంపుసెట్ రిపెయిర్
అర్హత: శిక్షణాంశాన్ని అనుసరించి పదోతరగతి/ ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: 19 నుంచి 30ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపికైన అభ్యర్థులకు ఉచిత భోజన, వసతి సౌకర్యాలను కల్పిస్తారు.
శిక్షణ కార్యక్రమాల తేదీలు: సెప్టెంబరు 13 నుంచి నవంబరు 7 వరకు
ప్రస్తుతం చదువు కొనసాగిస్తున్నవారు, బిఇడి/ ఇంజనీరింగ్/ ఎంబిఏ/ ఎంసిఏ పూర్తిచేసినవారు, ఆరోగ్య సమస్యలు ఉన్నవారు దరఖాస్తుకు అనర్హులు.
వెబ్‌సైట్: www.bired.org

ఉద్యోగాలు

ఐటిబిపిఎఫ్

ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్(ఐటిబిపిఎఫ్)- సబ్ ఇన్‌స్పెక్టర్ (ఓవర్‌సీర్) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 21(పురుషులకు 18, మహిళలకు 3 పోస్టులు కేటాయించారు)
వయసు: సెప్టెంబరు 22 నాటికి 20 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి
అర్హత: మెట్రిక్యులేషన్ + డిప్లొమా(సివిల్) ఉత్తీర్ణులై ఉండాలి.
ఎంపిక: రిక్రూట్‌మెంట్ టెస్ట్, మెడికల్ ఎగ్జామ్ ద్వారా
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 23 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 22
వెబ్‌సైట్: www.recruitment.itbpolice.nic.in

పారదీప్ పోర్ట్ ట్రస్ట్

పారదీప్ పోర్ట్ ట్రస్ట్ - కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
ఖాళీలు: 8
పోస్టులు: చీఫ్ మేనేజర్ 4, సీనియర్ మేనేజర్ 2, మేనేజర్ 2
విభాగాలు: ఇన్ఫర్మేషన్ / కమ్యూనికేషన్ & ట్రేడ్ ఫెసిలిటేట్/ఎన్విరాన్ మెంట్ & సేఫ్టీ/ బిజినెస్ డెవలప్‌మెంట్ & ట్రేడ్ ప్రమోషన్ / కార్పొరేట్ రిలేషన్ & కమ్యూనికేషన్స్
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 19
చిరునామా: Secretary, Paradip port Trust, Administrative Building, Paradip - 754142, Jagatsinghpur Dt, Odisha
వెబ్‌సైట్: www.paradipport.gov.in

నీతి ఆయోగ్

నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా ఆయోగ్ (నీతి ఆయోగ్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 173
పోస్టులు - ఖాళీలు: అడ్వైజర్/ సీనియర్ అడ్వైజర్ 7, జాయింట్ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, డిప్యూటీ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ 28, రీసెర్చ్ ఆఫీసర్(ఫ్లెక్సీ పూల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ (ఫ్లెక్సీ పూల్)28, ఎకనామిక్ ఆఫీసర్ 44
అర్హత: పోస్టును అనుసరించి పీజీ/ ఎంబిబిఎస్
వయసు: 26 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 25, 2017
వెబ్‌సైట్: www.niti.gov.in

ఆంధ్రజ్యోతి
చిత్తూరు
పలమనేరు
బుధవారం 23 ఆగస్టు 2017
12

పలమనేరు • గంగవరం • బైరెడ్డిపల్లె • పెద్దపంజాణి • బంగారుపాళ్యం

పీఎంపీ డాక్టర్ల గుర్తింపుపై హర్షం

పలమనేరు రూరల్ : ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో పీఎంపీ సేవలకు గుర్తింపు ఇస్తున్నట్లు ప్రకటించడంపై పలమనేరు పీఎంపీ అసోసియేషన్ల బృందం మంగళవారం హర్షం వ్యక్తం చేసింది. పీఎంపీ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జనార్దన్ మాట్లాడుతూ 40 సంవత్సరాల కృషిని గుర్తించి పీఎంపీలకు గుర్తింపునిస్తున్నట్లు జీవోను ప్రకటించారన్నారు. కార్యక్రమంలో పీఎంపీ డాక్టర్ దిల్షాద్, గోపాలరెడ్డి, వరదరాజులశెట్టి, రఘు, సుబ్రహ్మణ్యం, మస్తాన్ , రామచంద్ర, అన్నపూర్ణ, మంజుల తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్ వ్యాక్సిన్ కేంద్రం తనిఖీ



పలమనేరు రూరల్ : తట్టు, రూబెల్లా టీకా కార్యక్రమాన్ని వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ , యూనిసెఫ్ కేంద్ర ప్రతినిధులు మంగళవారం తనిఖీ చేశారు. మండలంలోని కూర్మాయి, పందేరుపల్లె గ్రామాల్లో నిర్వహిస్తున్న ఎమ్మార్ టీకా శిబిరాన్ని డాక్టర్ వివేక్, డాక్టర్ లెనిన్ , జిల్లా ఆరోగ్య విద్యాబోధన అధికారి కృష్ణారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొమ్మిది నెలల నుంచి పదిహేను సంవత్సరాల మధ్య వయస్సు గల పిల్లలందరికీ తప్పనిసరిగా ఈ ఎమ్మార్ టీకాను వేయించాలన్నారు. పట్టణంలోని ఎద్దుల సంతవీధిలో, నాగమంగళం గ్రామంలోని మదరసా పాఠశాలలో జరుగుతున్న ఎమ్మార్ టీకా కార్యక్రమాలను పరిశీలించారు. కార్యక్రమంలో స్థానిక పీహెచ్ సీ డాక్టర్ మల్లికార్జునరెడ్డి, పర్యవేక్షకులు లక్ష్మీపతి, జయశంకర్, కళ్యాణి పాల్గొన్నారు.

ప్రత్యేక ప్రతిభావంతులకు భోజన ప్లేట్ల పంపిణీ

బైరెడ్డిపల్లె : స్థానిక భవిత కేంద్రంలో ప్రత్యేక ప్రతిభావంతులైన పిల్లలకు వి.కోటకు చెందిన లతీఫ్ సాహెబ్ మెమోరియల్ ట్రస్టు ఛైర్మన్ సుభాన్ మంగళవారం భోజనం ప్లేట్లు వితరణగా అందజేశారు. దాత సుభాన్ మాట్లాడుతూ వైకల్యంలో ఉన్న పిల్లలకు తమ ట్రస్టు ద్వారా చేయూతనందిస్తామన్నారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఎంఈవో సాయిలీల, హెచ్ ఎం ప్రకాష్, భవిత ఐఆర్‌టీ నిర్మలకుమారి పాల్గొన్నారు.

ఏనుగుల దాడిలో పంటలు ధ్వంసం



పలమనేరు రూరల్ : మండలంలోని టి.వడ్డూరు పొలిమేరల్లో సోమవారం రాత్రి పంట పొలాలపై ఏనుగులు దాడి చేశాయి. ముగ్గురు రైతులకు చెందిన వరి, టమోటా, అరటి చెట్లు ధ్వంసమయ్యాయి. బోరు మోటారు పైపులు, స్టార్టర్లు విరిచేశాయి. దీంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. రైతు విశ్వనాథ్‌కు చెందిన వరి, అరటి చెట్లు ధ్వంసమయ్యాయి. హరికృష్ణకు చెందిన టమోటా తోట నాశనమైంది. అధికారులు ఘటనా స్థలానికి చేరుకొని పంట నష్ట వివరాలను సేకరించారు.

బ్యాంకుల విలీనానికి నిరసనగా బంద్



పలమనేరు రూరల్ : కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న బ్యాంకు ల విలీనం, ఉద్యోగులకు అదనపు బాధ్యతలపై నిరసన తెలియ జేస్తూ మంగళవారం పట్టణం లోని జాతీయ బ్యాంకులను మూసి వేసి నిరసన చేపట్టారు. పట్టణంలోని స్టేట్ బ్యాంకు సిబ్బంది బ్యాంకు మూసి వేసి బ్యాంకు ఎదుట నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. దీంతో పాటు ఇండియన్ బ్యాంకు, గ్రామీణ బ్యాంకు, ఐడీబీఐ, ఆంధ్రాబ్యాంకు తదితర బ్యాంకులు మూతబడ్డాయి.

సినీ నటుడు చిరంజీవి పుట్టిన రోజు వేడుకలు



పలమనేరు రూరల్ : సినీ హీరో మెగాస్టార్ చిరంజీవి పుట్టిన రోజు వేడుకలను పలమనేరులో ఆయన అభిమానులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి అభిమానులు రూపేష్, జగదీష్, డాబా సుబ్బా, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మున్సిపల్ సాధారణ సమావేశం

పలమనేరు రూరల్ : ఈ నెల 23వ తేది ఉదయం 11 గంటలకు పలమ నేరు పురపాలక సంఘ కార్యాలయ కౌన్సిల్ హాల్‌లో సాధారణ సమా వేశాన్ని నిర్వహించనున్నట్లు ఛైర్‌పర్సన్ శారదకుమార్ తెలిపారు. ఈ సమావేశంలో పలు అభివృద్ధి పనులపై సభ్యుల అనుమతి తీసుకోనున్నట్లు ఆమె తెలిపారు.

ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకాన్ని

సద్వినియోగం చేసుకోండి



గృహ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న సంస్థ ఎండీ కాంతిలాల్‌దండే

బంగారుపాళ్యం : ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకంలో మంజూరైన గృహాలను లబ్ధిదారులు సత్వరమే నిర్మించుకొని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఎండీ, సీనియర్ ఐఏఎస్ అధికారి కాంతిలాల్ దండే లబ్ధిదారులకు సూచించారు. మండలంలోని ఎగువబందార్లపల్లె ఎస్టీ కాలనీలో రెండు నెలల క్రితం అగ్ని ప్రమాదంలో ఇళ్లు కోల్పోయిన 36 మంది ఎస్టీలకు ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకంలో గృహాలను మంజూరు చేయడం జరిగింది. గృహ నిర్మాణ పనులను మంగళవారం సాయంత్రం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు తాము నిరుపేద ఎస్టీలమని అప్పులు చేసి నిర్మాణాలు చేసుకుంటున్నామని తమకు త్వరగా బిల్లులు మంజూరయ్యే విధంగా

హౌసింగ్ ఎండీ కాంతిలాల్ దండే

చర్యలు తీసుకోవాలని కోరారు. స్పందించిన ఆయన నిధులకు కొరత లేదని లబ్ధిదారులు స్వయంగా నిర్మించుకుంటే మంచిదని కాంట్రాక్టర్లకు పనులు ఇవ్వకూడదని, అధికారులకు కూడా ఎవ్వరికీ లంచాలు ఇవ్వకూడదని, నిబంధనల మేరకు గృహాలకు నిధులు మంజూరు చేయడం జరుగుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ సంస్థ ఎస్‌ఈ శ్రీరాములు, డీఎం ధనంజయ, డీఈ రామస్వామిరెడ్డి, ఏఈ సదాశివం, వర్క్ ఇన్ స్పెక్టర్లు కుమార్, ప్రసాద్, ఎంపీడీవో దయానందంతో పాటు పలువురు సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

చెరువు, శ్మశాన భూముల ఆక్రమణపై ధర్నా



డీటీకి వినతిపత్రం ఇస్తున్న దళితులు

బంగారుపాళ్యం : మండలంలోని బొమ్మాయిపల్లె గ్రామంలో చెరువు, దళితుల శ్మశాన భూమిని అగ్రవర్ణాల వారు ఆక్రమించుకున్నారని ఆరోపిస్తూ గ్రామానికి చెందిన దళితులు మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత నాయకుడు మూర్తి మాట్లాడుతూ గ్రామంలో కొన్ని దశాబ్దాల క్రితం నిర్మించిన ఊరి ముందరి చెరువును కొందరు ఆక్రమించుకొని కట్టను కొట్టి చదును చేసుకుంటున్నారని, రెవెన్యూ సిబ్బందికి ఫిర్యాదు చేసినా చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అలాగే దళితులకు చెందిన శ్మశాన భూమిని సైతం ఆక్రమించుకొని కంచె వేసుకుంటున్నారని, చెరువు, శ్మశాన భూములను పరిరక్షించాలని కోరుతూ దళితులు డిప్యూటీ తహసీల్దార్ ఇన్బనాథన్ కు వినతిపత్రం అందించారు. స్పందించిన ఆయన సిబ్బందితో క్షేత్రస్థాయి పరిశీలన జరిపి ఆక్రమణలు తొలగించి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో వారు ధర్నా విరమించారు. కార్యక్రమంలో దళిత నాయకులు మునస్వామి, పాపులు, అశోక్, చిన్నబ్బ, వేలాయుధం, లైల, రెడ్డెప్ప, లక్ష్మీ, హరిబాబుతో పాటు పలువురు దళితులు పాల్గొన్నారు.

బ్యాంకు సమ్మె విజయవంతం



సమ్మెలో పాల్గొన్న ఎస్‌బీఐ బ్యాంకు సిబ్బంది

బంగారుపాళ్యం : ప్రజా వ్యతిరేక సంస్కరణలకు వ్యతిరేకంగా అఖిల భారత ఎంప్లాయ్స్ బ్యాంకు ఫోరం జాతీయ సమ్మెలో భాగంగా మంగళవారం నిర్వహించిన బంద్ మండలంలో విజయవంతమైంది. ఈ సందర్భంగా బ్యాంకు కార్యదర్శి సతీష్‌కుమార్ మాట్లాడుతూ బ్యాంకుల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, కార్పొరేట్ రుణాల రద్దుకు నిరసనగా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఖాతా దారుల శ్రేయస్సు, బ్యాంకుల మనుగడకు మద్దతుగా తాము బంద్‌లో పాల్గొన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కార్యదర్శి శివకుమార్‌తో పాటు పలువురు బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

చిన్నారుల వైద్యం కోసం

దాతల వితరణ

బైరెడ్డిపల్లె : అనారోగ్యంతో ఉన్న బైరెడ్డిపల్లెకు చెందిన టైలర్ ఆనంద్ కుమారులు సాయిహేమంత్ (7), దినేష్‌కుమార్(2)లకు ఆదుకోవడానికి దాతలు ముందుకొస్తున్నారు. ఈ నెల 14న ఆంధ్రజ్యోతిలో వచ్చిన కథనానికి స్పందించి దాతలు సాయం అందిస్తూనే ఉన్నారు. మంగళవారం బెంగుళూరుకు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అమరనాథ్ రూ.10 వేలు, తిరుమలకు చెందిన వెంకటేష్ రూ.వెయ్యి, బైరెడ్డిపల్లెకు చెందిన నాగేంద్ర రూ.500 ఆర్థిక సాయం అందజేసినట్లు చిన్నారుల తండ్రి ఆనంద్ తెలిపారు. ప్రభుత్వం ద్వారా వైద్యం చేయించి బిడ్డల ప్రాణాలు కాపాడాలని ఆయన వేడుకుంటున్నారు.

ఆదర్శ పాఠశాల వద్ద

బస్సులు ఆపాలి

బైరెడ్డిపల్లె : కమ్మనపల్లె ఆదర్శ పాఠశాల వద్ద ఆర్టీసీ బస్సులు ఆపే విధంగా అధికారులు చొరవ తీసుకోవాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు. 6వ తరగతి నుంచి ఇంటర్ వరకు దాదాపు 540 మంది విద్యార్థులు చదువుతున్నారని, ఇక్కడ బస్సులు ఆపకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆర్టీసీ అధికారులు స్పందించి ఆదర్శ పాఠశాల వద్ద బస్సులు ఆపే విధం గా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

నేడు సంకల్ప సిద్ధి కార్యక్రమం

బైరెడ్డిపల్లె : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఉదయం 11 గంటలకు సంకల్ప సిద్ధి కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రాజగోపాలరావు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నవ భారత నిర్మాణంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని సంకల్ప సిద్ధి ప్రతిజ్ఞ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా కోరారు.

మోటారు వితరణ



పలమనేరు రూరల్ : పెంగరగుంట ఉన్నత పాఠశాలకు విశ్రాంత ప్రధానోపాధ్యాయురాలు నసీమ్‌తాజ్ నీటి మోటారును ఉచితంగా అందించారు. ఆ పాఠశాలలో నసీమ్‌తాజ్ హెచ్‌ఎంగా పని చేస్తూ ఇటీవల పదవీ విరమణ చేశారు. ఆ పాఠశాలలో తాగునీటి సమస్య పరిష్కరించేందుకు నీటి మోటరును కొనుగోలు చేసి విరాళంగా అందజేశారు. హెచ్ ఎం పరశురామ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

పద్మశ్రీ : నేనే రాజు నేనే మంత్రి
మంజునాథ : జయ జానకి నాయక
రంగమహల్ : లై

రేపు రామకుప్పం మండల టీడీపీ సమావేశం

రామకుప్పం : రామకుప్పం మండల టీడీపీ సమావేశం గురువారం నిర్వహించనున్నట్లు టీడీపీ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆంజినేయరెడ్డి, పట్రనారాయణచారి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. స్థానిక సుబ్రమణ్యస్వామి ఆలయ ఆవరణలో నిర్వహించే ఈ సమావేశానికి నియోజకవర్గ ఇన్ చార్జి పీఎస్ మునిరత్నం, సీఎం పీఏ మనోహర్ హాజరవుతారన్నారు. ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు తప్పక హాజరుకావాలని కోరారు.

సీపీఎస్ రద్దు కోసం ఐక్య ఉద్యమం



కుప్పం : సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించడం కోసం ఐక్య ఉద్యమం చేయాలని ఏపీసీపీఎస్ఈఏ నాయకులు పిలుపునిచ్చారు. కుప్పంలోని బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం ఉపాధ్యాయుల టెలీకాన్ఫరెన్స్ జరిగింది. విరామ సమయంలో సెప్టెంబర్ 1వ తేదీ విజయవాడలో జరిగే సీపీఎస్ మిలీనియం మార్చ్‌కు సంబంధించి పోస్టరును ఎంఈఓ మహబూబ్‌బాషా, బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగులకు భద్రత లేని సీపీఎస్ విధానం అన్యాయమన్నారు. పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండు చేశారు. కార్యక్రమంలో సీపీఎస్ఈఏ కుప్పం మండల అధ్యక్షుడు వెంకటరమణ, సహ అధ్యక్షుడు చలపతి, కార్యదర్శి పురుషోత్తం, ఉపాధ్యక్షుడు రెడ్డిపూర్ణ, చలపతి, రెహమతుల్లా, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

డ్వాక్రా సంఘాల బలోపేతంపై అవగాహన



రామకుప్పం : మండలంలో మహిళా స్వయం సహాయక సంఘాల బలోపేతంపై సంఘాల లీడర్లకు మంగళవారం స్త్రీశక్తి భవనంలో అవగాహన శిబిరం నిర్వహించారు. వెలుగు ఏపీఎం శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ మహిళా సంఘాల సభ్యులు ఆర్థిక క్రమశిక్షణ అలవర్చుకోవాలన్నారు. ప్రభుత్వం ద్వారా అందిన ఆర్థికసాయం, రుణాలను వ్యాపారాభివృద్ధికి వినియోగించుకోవాలన్నారు. రుణాలను సకాలంలో చెల్లించాలన్నారు. ఇంకా చంద్రన్న బీమాలో చేరని వారు తక్షణమే చంద్రన్న బీమా చేయించుకునేలా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సీసీలు నాగరాజు, వెంకటేష్, గోపినాథ్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం బాటిళ్ల పట్టివేత



కుప్పం : గుడుపల్లె మండలం తొట్లగానిపల్లె గ్రామవాసి రాజేంద్ర నుంచి 11 మద్యం బాటిళ్ళు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ సూర్య ప్రకాష్ తెలిపారు. సోమవారం సాయంత్రం జరిగిన దాడుల్లో పట్టుబడి నట్లు పేర్కొన్నారు. రాజేంద్రపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరుపరచినట్లు చెప్పారు.

బీజేపీ బలోపేతం కోసం కృషి



వి.కోట : జిల్లా వ్యాప్తంగా బీజేపీని బలోపేతం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్‌రెడ్డి అన్నారు. ఇంటింటికీ బీజేపీ అనే నినాదంతో గ్రామాల పర్యటన చేపట్టేందుకు నిర్ణయించామన్నారు. అనంతరం జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎంపికైన ఈశ్వర్‌రెడ్డి, రాష్ట్ర బీజేవైఎం కార్యవర్గ సభ్యుడిగా ఎంపికైన శివరాజ్‌లను సన్మానించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గోపి,అధికార ప్రతినిధి విజయ్, నాయకులు రామచంద్రుడు, కృష్ణ, నటరాజ్, హనుమంతరెడ్డి, దత్తూ, రవి, శీనా, అశ్వత్త తదితరులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలను వేగవంతం చేయండి

హౌసింగ్ ఎండీ కాంతిలాల్ దండే





దొడ్డిపల్లిలో ఎన్టీఆర్ గృహ నిర్మాణాలను పరిశీలిస్తున్న కాంతిలాల్ దండే (ఇన్‌సెట్) ఫిర్యాదు చేస్తున్న సురేశ్‌బాబు

వి.కోట : ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకం కింద మంజూరైన ఇళ్లను లబ్ధిదారులు త్వరితగతిన పూర్తి చేసుకోవాలని హౌసింగ్ ఎండీ కాంతిలాల్ దండే అన్నారు. మండల పరిధిలోని బోడిగుట్ట పల్లి పంచాయతీ దొడ్డిపల్లిలో నిర్మిస్తున్న గృహాలను ఆయన అధికారులతో కలసి పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఇళ్ళను నిర్మించుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పక్కాగృహాలను మంజూరు చేసేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు. గతంలో ఇళ్ళు నిర్మించుకుని బిల్లులు చెల్లింపులు జరగని లబ్దిదారులను గుర్తించి వారికీ త్వరలో బిల్లులు అందజేస్తామని ఆయన తెలిపారు. రాష్ట్రంలోనే గృహనిర్మాణంలో మన జిల్లా చివరి స్థానంలో ఉందని పనుల్లో వేగం పెంచి ముందుకు వెళ్ళాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. జిల్లాను మొదటి స్థానంలో నిలిపేందుకు కృషి జరుగుతోందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సులోచన, జడ్పీటీసీ నాగవేణి, టీడీపీ అధ్యక్షులు రంగనాథ్, ఉపాధ్యక్షులు విశ్వనాథ్, కార్యదర్శి సోము, ఎంపీటీసీ కృష్ణప్ప, సర్పంచ్ రాజన్న, హౌసింగ్ ఎస్ఈ శ్రీరాములు, డీఈఈ మల్లికార్జున, రామస్వామి, ఎంపీడీవో బాలాజి, ఏఈ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. అలాగే శాంతిపురం మండలం రాళ్ళబూదుగూరు, చిన్నారిదొడ్డిల్లో ఆయన పర్యటించారు.

ఇళ్ల మంజూరులో అవకతవకలపై ఫిర్యాదు

కుప్పం : కుప్పం నియోజకవర్గంలో ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం కింద మంజూరైన ఇళ్లలో అవకతవకలు చోటు చేసుకున్నాయని కాంగ్రెస్ నాయకుడు బిఆర్.సురేష్ బాబు హౌసింగ్ ఎండీ కాంతిలాల్ దండేకు ఫిర్యాదు చేశారు. మంగళవారం కుప్పం నియోజకవర్గ పర్యటనకు వచ్చిన ఎండీని ఆయన కలిశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ డీకేపల్లె వద్ద కేటాయించిన పక్కా ఇళ్లలో అనర్హులు చోటు చేసుకున్నారని ఆరోపించారు. వారిని తొలగించి అర్హులకు ఆ ఇళ్లను కేటాయించాలని డిమాండు చేశారు.

హౌసింగ్ అవకతవకలపై అప్పటి కడా ఎస్వో శ్యామ్‌ప్రసాద్ విచారణకు ఆదేశించి నాలుగు నెలలు గడిచినా, ఇప్పటిదాకా నివేదికను అధికారులు బయటపెట్టక పోవడం ప్రజల్లో అనుమానాలకు తావిస్తోందని చెప్పారు. కార్యక్రమంలో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మునస్వామి, డీసీసీ జనరల్ సెక్రటరీ వెంకటరమణ, ప్రభాకర్, బాలాజీ, తేజు, రెడ్డిప్రసాద్, హరి పాల్గొన్నారు.

స్వచ్ఛ నవ్యాంధ్రగా తీర్చిదిద్దుతాం



కంగుందిలో సంకల్ప సిద్ధి దీక్ష నిర్వహిస్తున్న గ్రామీణ ప్రజలు

కుప్పం రూరల్ : రాష్ట్రాన్ని స్వచ్ఛ నవ్యాంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దుతామని కంగుంది పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు అన్నారు. మంగళవారం కంగుందిలోని సంకల్ప సిద్ధి కార్యక్రమం నిర్వహించారు. నవభారత నిర్మాణం కోసం గ్రామీణ ప్రజలచే ప్రతిజ్ఞ చేయించారు. పేదరికం లేని సమాజం కోసం అందరమూ కలిసికట్టుగా ముందు కెళ్ళాలని చెప్పారు. ప్రతి గ్రామంలో మరుగుదొడ్లు నిర్మించుకుని స్వచ్ఛ నవ్యాంధ్రప్రదేశ్ కు తోడ్పాడాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్, ఎంపీటీసీలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

కుప్పంలో నేడు సంకల్ప సిద్ధి

కుప్పం: కుప్పం మండలంలో బుధవారం సంకల్ప సిద్ధి ప్రతిజ్ఞ నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రామచంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటలకు తహసీల్దారు కార్యాలయం నుంచి ర్యాలీ నిర్వహిస్తామన్నారు. అనంతరం మండల సచివాలయంలో సమావేశం జరుగుతుందన్నారు. మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, ప్రజలు రావాలని కోరారు.

పోలీసు బందోబస్తుతో ఉలవల పంపిణీ



ఉలవల కోసం బారులు తీరిన రైతులు

వి.కోట : వేరుశనగ సాగు చేయని రైతులకు స్థానిక వ్యవసాయ గిడ్డంగి వద్ద ఉలవలను ఎంపీపీ సులోచన పంపిణీ చేశారు. రైతులు భారీగా వ్యవసాయ కార్యాలయం వద్దకు చేరుకోవడంతో ఎస్ఐ రాజశేఖర్ అక్కడికి చేరుకుని రైతులను పంచాయతీల వారిగా క్యూ ఏర్పాటు చేసి ప్రశాంతంగా పంపిణీ పూర్తి చేయించారు.

ఆన్ లైన్ పనిచేయక ఆగిన ఉలవల పంపిణీ

రామకుప్పం : మండల వ్యవసాయాధికారి కార్యాలయంలో మంగళవారం ఆన్ లైన్ పనిచేయక పోవడంతో ఉలవలు, జిప్సం పంపిణీ ఆగిపోయింది. దీంతో రైతులు నిరాశతో వెనుదిరిగారు. మండలంలో వేరుశనగ సాగు చేయని రైతులకు మంగళవారం నుంచి ఉచితంగా ఉలవలు, జిప్సం పంపిణీ చేస్తారని వ్యవసాయాధికారి ప్రకటించారు. దీంతో సుమారు 500 మంది రైతులు మంగళవారం ఉదయం వ్యవసాయాధికారి కార్యాలయానికి చేరుకున్నారు. అయితే సర్వర్ పనిచేయలేదు. దీంతో అంతవరకు పడిగాపులు కాసిన రైతులు సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. సర్వర్ పనిచేయకపోతే తాము ఏం చేయలేమని తెలుపడంతో రైతులు వెనుదిరిగారు.

నేడు రుణాల కోసం ఇంటర్వ్యూలు

రామకుప్పం : మండలంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనారిటీ కార్పొరేషన్ల సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు బుధవారం ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ హేమలతారెడ్డి, జడ్పీటీసీ మునస్వామి, ఎంపీడీవో శివప్రసాద్ తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించే ఇంటర్వ్యూలకు అధికార్లు తమ ఒరిజినల్ సర్టిఫికెట్‌లతో హాజరుకావాలని వారు కోరారు.

దినఫలాలు



అదృష్టసంఖ్యలు: 5, 7



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విందు వినోదాలు, వేడుకలకు ఖర్చులు అంచనాలు మించుతాయి. ఆరోగ్యం, ఆహార విషయాలపై శ్రద్ధ చూపించాలి. రిటైల్, హోటల్, వైద్య రంగాల వారికి వృత్తిపరంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): చిన్నారులు, ప్రియతములతో ఉల్లాసంగా వేడుకల్లో పాల్గొంటారు. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. పెట్టుబడుల్లో నిదానం అవసరం. లాభిస్తాయి. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు.



మిథునరాశి: (మే21-జూన్21): ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. రియల్ ఎస్టేట్, రిటైల్, గృహనిర్మాణ రంగాలు పట్టుదలతో లక్ష్యాలు సాధిస్తారు. కుటుంబ సభ్యుల వైఖరి ఆవేదన కలిగిస్తుంది.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సోదరీ సోదరులు, బంధుమిత్రులను కలుసుకుంటారు. ప్రయాణాలు, సమావేశాల్లో కొంత అసౌకర్యానికి గురవుతారు. ఒక సమాచారం కలవరపెడుతుంది. ప్రయాణాలకు ఏర్పాట్లు చేసుకుంటారు.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. పెట్టుబడుకు సంబంధించిన నిర్ణయాలు వాయిదా వేయండి. షాపింగ్‌లో వస్తువుల నాణ్యత గమనించండి.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): బృందకార్యక్రమాలు, వేడుకల్లో పాల్గొంటారు. వ్యక్తిగత అవసరాల కోసం ఖర్చు చేస్తారు. కీలక నిర్ణయాలు వాయిదా వేయండి. మీ నిర్ణయాలను సమీక్షించుకుంటారు. మనశ్శాంతి లోపిస్తుంది.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): పూజలు, వేడుకలు, సంస్మరణల్లో పాల్గొంటారు. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. పెట్టుబడుల్లో నిదానం అవసరం. ప్రయాణాల్లో చికాకులు తప్పకపోవచ్చు. సినీ రాజకీయ రంగాలవారికి ప్రోత్సాహకరం.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ఆర్థిక విషయాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది. బృంద కార్యక్రమాల్లో అసౌకర్యానికి గురవుతారు. స్నేహితులు, ప్రియతముల కోసం ఖర్చులు అధికం.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ప్రముఖులను కలుసుకుంటారు. గౌరవ మర్యాదలకు భంగం కలిగే అవకాశంఉంది. కుటుంబ పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): సమావేశాలు, బృందకార్యక్రమాలు, వేడుకల్లో పాల్గొంటారు. ప్రయాణాలు,చర్చలు సత్ఫలితాలను ఇవ్వకపోవచ్చు. ఒక సమాచారం ఆందోళన కలిగిస్తుంది. న్యాయ,బోధన, కన్సల్టెన్సీ రంగాల వారికి శుభప్రదం.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. పూర్వ మిత్రులను కలుసుకుంటారు. మనసును ఏదో వెలితి వెంటాడుతుంది. పూజలు, వేడుకలు, సంస్మరణల్లో పాల్గొంటారు. క్రయవిక్రయాలలో నాణ్యత గమనించండి.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): బంధుమిత్రులతో వేడుకలు, విందుల్లో పాల్గొంటారు. కొత్త పరిచయాలు లాభిస్తాయి. సాహస ప్రయత్నాలకు, పందాలకు అనుకూల సమయం కాదు. ఖర్చులు అంచనాలు మించుతాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

శ్రీవారి హుండీ ఆదాయం రూ.2.27 కోట్లు

తిరుమల: తిరుమలేశుడికి హుండీ ద్వారా రూ.2.27 కోట్ల ఆదాయం లభించింది. సోమవారం వచ్చిన కానుకలను మంగళవారం లెక్కించగా ఈ మేరకు ఆదాయం సమకూరిందని టీటీడీ అధికారులు ప్రకటించారు. కాగా, టీటీడీ ఆధ్వర్యంలో అమలవుతున్న వివిధ పథకాలకు మంగళవారం పలువురు దాతలు రూ.14.31 లక్షలు వితరణ చేశారు. నిత్యాన్న ప్రసాదానికి రూ.12.31 లక్షలు, గోసంరక్షణకు రూ.2 లక్షలు చొప్పున అందజేశారు.

బయో ఇన్ఫర్మేటిక్స్‌లో అడ్మిషన్లు

తిరుపతి (వైద్యం): స్విమ్స్ వర్సిటీలో ఎమ్మెస్సీ బయో ఇన్ఫర్మేటిక్స్ కోర్సుకు స్పాట్ అడ్మిషను నిర్వహించనున్నట్లు డైరెక్టర్ డాక్టర్ రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సులో చేరేందుకు ఆసక్తిగల అభ్యర్థులు 94944 95048, 0877-22878 7727 నెంబర్లలో సంప్రందించాలని సూచించారు.

25న స్విమ్స్‌కు సెలవు

వినాయక చవితి సందర్భంగా 25వ తేది స్విమ్స్ ఓపీ, ఓటీలకు సెలవు ప్రకటించారు. అత్యవసర సేవలు మాత్రం యథావిధిగా కొనసాగుతాయని డైరెక్టర్ రవికుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

తుది విడత బైపీసీ స్ట్రీమ్ కౌన్సెలింగ్‌కు 36 మంది హాజరు

తిరుపతి (విద్య): ఫార్మా డి బయో టెక్నాలజీ, ఫార్మసీల్లో ప్రవేశానికి తుది విడత ఎంసెట్ బైపీసీ స్ట్రీమ్ కౌన్సెలింగ్‌కు మంగళవారం 36 మంది హాజరైనట్లు అధికారులు తెలిపారు. ఎస్వీయూ పాత ఎంబీఏ భవనంలో 21 మంది సర్టిఫికెట్లకు హాజరైనట్లు క్యాంపు ఆఫీసర్ ప్రదీప్‌కుమార్ తెలిపారు. కేటీ రోడ్డులోని ఎస్వీ పాలిటెక్నిక్‌లో జరిగిన కౌన్సెలింగ్‌కు 15 మంది వచ్చినట్లు పీఆర్వో ఆనందరావు చెప్పారు. ఎంసెట్ బైపీసీలో మొదటి ర్యాంకు నుంచి చివరి ర్యాం కు వరకు వచ్చిన అభ్యర్థులు బుధవారం కూడా కౌన్సెలింగ్‌కు హాజరు కావచ్చు.

మార్కెట్ ధరలు

తిరుపతి బులియన్

24 క్యారెట్ల అపరంజి	**బంగారు**
10గ్రాముల ధర	రూ.29,990
22 క్యారెట్ల ఆర్నమెంటు	**బంగారు**
గ్రాము ధర	రూ.2,772
రిటైల్ వెండి గ్రాము ధర	రూ.41.90

మదనపల్లెలో

పట్టుగూళ్ల ధరలు

కనిష్ఠం	337.10
గరిష్ఠం	430.10
సగటు	397.50

టమోటా ధరలు

మొదటి రకం	
కనిష్ఠం	32.00
గరిష్ఠం	44.00
రెండో రకం	
కనిష్ఠం	18.00
గరిష్ఠం	30.00



కోడిగుడ్లు (నెక్)

రైతు గేటు ధర-చిత్తూరు (వందగుడ్లు)	390.00
చెన్నై	: 397.00

సాఫ్ట్‌బాల్ సబ్‌జూనియర్స్ జిల్లా జట్ల ఎంపిక



రాష్ట్రస్థాయికి ఎంపికైన జిల్లా సాఫ్ట్‌బాల్ సబ్ జూనియర్స్ జట్లు

పూతలపట్టు: విద్యార్థులు విద్యతోపాటు క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా సాఫ్ట్ బాల్ సంఘం సబ్ జూనియర్స్ అధ్యక్షుడు, చిత్తూరు టౌన్ బ్యాంక్ చైర్మన్ షణ్ముగం అన్నారు. మంగళవారం పూతలపట్టు ఉన్నత పాఠశాల గ్రౌండ్‌లో సెప్టెంబర్ 1 నుంచి 3 వరకు ఒంగోలులో జరిగే రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ సబ్ జూనియర్స్ జిల్లా జట్లను ఎంపిక చేసారు. జిల్లా క్రీడా కార్యదర్శి కృష్ణ, పీడీ రవీంద్రారెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు గ్రౌండ్‌లో జిల్లా నుంచి వచ్చిన బాల, బాలికలకు పోటీలు నిర్వహించి జిల్లా జట్లను ఎంపికచేసారు. బాలుర జట్టులో తరుణ్, దినేష్, కార్తిక్, గోపి, త్యాగరాజ్, శశికుమార్, అజిత్, తహిర్ ఖాన్, అల్తాఫ్, ఫయాజ్, తరుణ్, చందు, మునిరాజులు, దీనప్రకాష్, సంతోష్, మనోజ్ కుమార్, ఆకాష్, పవన్ కుమార్ ఎంపికయ్యారు. బాలికల జట్టులో శ్రావణి, రుచిత, పుష్పలత, భవ్య, వనిత, అరుణ, సంధ్య, జోష్న, గిరిషా, ప్రీతి, హారిక, అఖిల, సలిహ, నందిని, ప్రసన్న, జ్యోత్స్న, సుశ్మిత, జీవన సంధ్య ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో పీడీలు సిరాజ్, దామోదరం, లీలాప్రభ, వసంత రాణి, పీఈటీలు హేమలత, సుచిత, అక్తర్, ప్రదీప్, ప్రవీణ, హెచ్‌ఎం చౌదరి, జిల్లా నుండి వచ్చిన విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వెటర్నరీ పీజీ, పీహెచ్‌డీ కోర్సులకు కౌన్సెలింగ్



తిరుపతి రూరల్: తిరుపతిలోని ఎస్వీ వెటర్నరీ వర్సిటీలో ఫిషరీస్, డెయిరీ టెక్నాలజీ విభాగాల్లో పీజీ, పీహెచ్‌డీ కోర్సుల్లో ప్రవేశానికి మంగళవారం కౌన్సెలింగ్ నిర్వహించారు. ఫిషరీస్ విభాగంలోని 10 పీజీ సీట్లు భర్తీ అయ్యాయి. ఇందులో ఆక్వాకల్చర్‌లో ఇద్దరు, ఆక్వాటెక్ అనిమల్ హెల్త్ మేనేజ్‌మెంట్‌లో ఇద్దరు, ఫిషరీస్ రిసోర్స్ మేనేజ్‌మెంట్‌లో ఇద్దరు, ఫిష్ ప్రాసెసింగ్ టెక్నాలజీలో ఇద్దరు, ఆక్వా టెక్ ఎన్విరాన్‌మెంట్ మేనేజ్‌మెంట్‌లో ఇద్దరు చొప్పున ప్రవేశాలు పొందారు. ఈ కోర్సులకు 17 మంది విద్యార్థులు హాజరు కాగా 10 మంది అభ్యర్థులు పీజీ కోర్సులలో ప్రవేశాలు సాధించినట్టు వెల్లడించారు. ఫిషరీస్ పీహెచ్‌డీ విభాగంలోని ఒక సీటుకు ఇద్దరు విద్యార్థులు హాజరు కాగా మెరిట్ ప్రాతిపదికన ప్రవేశం కల్పించినట్టు ఫిషరీస్ డీన్ డాక్టర్ టీవీ రమణ తెలిపారు. డెయిరీ టెక్నాలజీ విభాగంలోని మూడు సీట్లకుగాను మైక్రో బయాలజీ, డెయిరీ టెక్నాలజీ కోర్సులో ఒక్కొక్కరికి ప్రవేశం ఇచ్చినట్టు డీన్ డాక్టర్ పద్మనాభరెడ్డి తెలిపారు. ఈ కౌన్సెలింగ్‌లో వీసీ వై.హరిబాబు, ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ గంగరాజు, డీన్ చంద్రశేఖర్‌రావు, ఎస్సీ, ఎస్టీ కన్వీనర్ డాక్టర్ బి.రాంబాబునాయక్, పీఆర్వో త్రివేణి, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థి సంఘాల దాడులకు నిరసనగా

రేపు ప్రైవేట్ విద్యాసంస్థల బంద్



సమావేశంలో మాట్లాడుతున్న అపుస్మా నాయకులు

చిత్తూరు క్రైం: ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలపై విద్యార్థి సంఘాల భౌతిక దాడులకు నిరసనగా గురువారం రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ విద్యాసంస్థల బంద్‌కు పిలుపునిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (అపుస్మా) రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జిల్లా అధ్యక్షుడు ఎస్ఎస్.కె రాజ తెలిపారు. చిత్తూరు ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఇటీవల కర్నూలులోని ఓ ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని ఆత్మహత్య చేసుకుందని విద్యార్థిని కుటుంబాన్ని పరామర్శించడానికి వెళ్ళిన అపుస్మా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుల్లయ్య, కర్నూలు జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు రెడ్డిలపై విద్యార్థి సంఘం నాయకులు, సంఘవిద్రోహక శక్తులు భౌతిక దాడులకు దిగడం, దుర్భాషలాడడం దారుణమన్నారు. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు రక్షణ కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. కర్నూలు సంఘటనను ఖండిస్తూ, నిరసనగా 24న రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌కు అపుస్మా పిలుపునిచ్చిందన్నారు. అందులో బాగంగా జిల్లా కేంద్రంలో ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలకు చెందిన సుమారు 10 వేల మంది విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి జిల్లా కలెక్టర్, ఎస్పీలకు వినతిపత్రం సమర్పించనున్నామన్నారు. కార్యక్రమంలో ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలల యూనియన్ నాయకులు ప్రకాష్ చంద్రారెడ్డి, తేజోమూర్తి, నాగరాజు, ధనంజయ, రమేష్‌బాబు, ఎన్ఆర్ ప్రసాద్, గోవిందరాజులు, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ పారామెడికల్ కోర్సుల్లో

ప్రవేశాలకు గడువు పెంపు

తిరుపతి (తిలక్‌రోడ్): ఇంటర్మీడియట్ పారా మెడికల్ కోర్సుల్లో చేరడానికి గడువును ఈనెల 30వ తేదీ వరకు పెంచినట్లు అను ఒకేషనల్ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ గీత ఒక ప్రకటనలో తెలిపారు. వృత్తి విద్యా కోర్సులైన పారామెడికల్‌లో మల్టీ పర్పస్ హెల్త్ వర్క్ (ఏఎన్‌ఎం), నర్సింగ్ కోర్సుల్లో చేరడానికి అడ్మిషన్లు జరుగుతున్నాయన్నారు. మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్, ఫిజియోథెరపీ టెక్నీషియన్, కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్, హోటల్ మేనేజ్‌మెంట్, వెటర్నరీ కాంపౌండర్, టూరిజం మేనేజ్‌మెంట్ కోర్సులలో అడ్మిషన్లు జరుగుతున్నాయన్నారు. ఆసక్తిగల వారు 94405 11697, 93948 16313 నెంబర్లకు సంప్రదించాలన్నారు.

ఆర్‌ఎంపీ, పీఎంపీ వైద్యులకు

చట్టబద్ధతపై హర్షం



టీఎన్‌సీపీఎ జిల్లా అధ్యక్షుడు ఎం.రవీంద్రబాబు

చిత్తూరు అర్బన్: ఆర్‌ఎంపి, పిఎంపీ వైద్యులకు రాష్ట్రప్రభుత్వం చట్టబద్ధత కల్పించడంపై జిల్లా టీఎన్‌సీపీఎ అధ్యక్షుడు ఎం.రవీంద్రబాబు, రాష్ట్ర కార్యదర్శి రవి మంగళవారం ఒక సంయుక్త ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ప్రభుత్వం జీవో జారీ చేయడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 65వేల మంది ఆర్‌ఎంపి, పిఎంపీ వైద్యులుండగా ఇప్పటివరకు 12900 మంది శిక్షణ పూర్తి చేసుకున్నారని, వీరికి నవంబర్‌లో పునశ్చరణ శిక్షణ నిర్వహిస్తారని, మిగిలిన వాళ్ళకి డిసెంబర్‌లోపు శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. శిక్షణ పొందిన ఆర్‌ఎంపి, పిఎంపీ వైద్యులు 6నెలలు మెడికల్ కళాశాలల్లో, 3 నెలలు ప్రభుత్వాసుపత్రుల్లో, 3నెలలు 104 చంద్రన్న సంచార వైద్యచికిత్స వాహనాల ద్వారా గ్రామాల్లో వైద్య సేవలందించనున్నట్లు తెలిపారు. ఆర్‌ఎంపి, పిఎంపీ వైద్యులకు చట్టబద్ధత కల్పించడం పట్ల సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి కామినేని శ్రీనివాస్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ వైస్ ఛైర్మన్, రాష్ట్ర టీఎన్‌సీపీఎ అధ్యక్షుడు డాక్టర్ సీఎల్ వెంకట్రావులకు కృతజ్ఞతలు తెలిపారు.

తుడా చేతికి 'ల్యాండ్ బ్యాంకింగ్'

ప్రభుత్వ భూముల గుర్తింపునకు శ్రీకారం

పూలింగ్ ద్వారా ప్రైవేటు భూముల సేకరణ



తుడా పరిధిలోని తహసీల్దార్లు, సర్వేయర్లతో సమీక్షిస్తున్న వీసీ హరికిరణ్, చైర్మన్ నరసింహయాదవ్

తిరుపతి నగరం: ల్యాండ్ బ్యాంకింగ్‌పై తుడా కసరత్తు ప్రారంభించింది. ప్రభుత్వ భూములను మార్కెట్ ధరకు కొనడం.. భూ సమీకరణ ద్వారా ప్రైవేటు భూముల సేకరణకు శ్రీకారం చుట్టింది. తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ (తుడా) పరిధిలోని తిరుపతి, చంద్రగిరి, నగరి, శ్రీకాళహస్తి నియోజక వర్గాల పరిధిలో 9 మండలాల్లో భారీ ఎత్తున భూములను సేకరించడంపై దృష్టి పెట్టింది. ప్రాంతాల వారీగా ప్రభుత్వ, ప్రైవేటు భూముల వివరాలను తెలుసుకునేందుకు మంగళవారం ఉదయం తుడా ఉపాధ్యక్షుడు హరికిరణ్ సంబంధిత తహసీల్దార్లు, సర్వేయర్లతో సమావేశమయ్యారు. తిరుపతి అర్బన్, తిరుపతి రూరల్, రేణిగుంట, చంద్రగిరి, రామచంద్రాపురం, పుత్తూరు, ఏర్పేడు, శ్రీకాళహస్తి మండలాల్లో వాగులు, వంకలను వదిలేస్తే.. వివిధ రకాల భూములు 11 వేల ఎకరాలున్నట్లు గుర్తించారు. న్యాయపరమైన సవాళ్లను ఎదుర్కొంటున్న కారణంగా ఇన్ని వేల ఎకరాలను సేకరించడం అసాధ్యమన్న అభిప్రాయానికి అధికారులు వచ్చారు. అయితే గుర్తించిన భూముల్లో కనీసం ఐదు నుంచి పది శాతం సేకరించడం సమస్యకాదని హరికిరణ్ వారికి స్పష్టం చేశారు. రెవెన్యూ విభాగం విశాల దృక్పథంతో, అంకిత భావంతో పనిచేస్తే ప్రాథమిక దశలో వెయ్యి ఎకరాల మేరకు ప్రభుత్వ భూములను సేకరించడం సాధ్యమేనన్నారు.

ల్యాండ్ పూలింగ్ ఇలా..

ప్రభుత్వ భూములను మార్కెట్ రేటుకు తుడా కొంటుంది. మరి, ప్రైవేటు విషయానికొస్తే.. వ్యవసాయ భూములను బలవంతంగా సేకరించే ఉద్దేశ్యం ప్రభుత్వానికి లేదు. రైతులు తమ భూములను అభివృద్ధి చేయమని ఇచ్చేందుకు ఆసక్తి చూపితే మాత్రం ల్యాండ్ పూలింగ్ ద్వారా సేకరిస్తారు. అభివృద్ధి చేసిన భూముల్లో తుడాకు, భూ యజమానులకు మధ్య లాభాల్లో వాటాల గురించి ముందస్తు ఒప్పందం చేసుకునే వెసులుబాటు ఉందని హరికిరణ్ తెలిపారు.

తొలిదశకు 3వ తేది గడువు

దశల వారీగా భూములను తుడా సేకరించనుంది. తొలి దశలో ప్రభుత్వ, ప్రైవేటు భూముల సేకరణకు వచ్చేనెల మూడో తేదీలోపు గుర్తించాలని రెవెన్యూ అధికారులకు హరికిరణ్ గడువు విధించారు. సాధ్యమైనంత ఎక్కువ భూమిని గుర్తించాలన్నారు. ప్రధాన రహదారులకు సమీపంలో అయితే ఒకట్రెండు ఎకరాలున్నా పర్వాలేదన్నారు. వాటి వివరాలను తమ దృష్టికి తేవాలని సూచించారు. వచ్చేనెల 3వ తేదికి తొలి దశ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఆ తర్వాత అనుసరించాల్సిన ప్రణాళికలపై ఎప్పటికప్పుడు సమావేశమవుతామన్నారు.

ల్యాండ్ బ్యాంకింగ్ ఎందుకంటే..

తుడాకు ల్యాండ్ బ్యాంకింగ్ ఉండాలన్న ఆలోచన వెనుక సీఎం చంద్రబాబు నాయుడు విజన్ ఉంది. తిరుమల శ్రీవారి దర్శనానికి విచ్చేసే భక్తులతో పాటు తిరుపతికి సందర్శకుల తాకిడి ఎక్కువగా ఉన్న విషయం తెలిసిందే. తిరుపతికి వచ్చే యాత్రికులు యాంత్రికంగా తిరిగి సొంత ప్రాంతాలకు వెళ్లకుండా.. కావాల్సినంత వినోదాన్ని ఆస్వాదించాలి. అందుకు అమ్యూజిమెంట్ పార్కులు ఉండాలి. పది వేల మందికి తగ్గకుండా ఒకే ప్రాంతంలో బిజినెస్ సెంటర్లను నిర్వహించుకునే స్థాయిలో కన్వెన్షన్ సెంటరు ఏర్పాటు చేయాలి. ఫిల్మ్ స్టూడియోలు పెట్టాలి. తిరుపతి సమీపంలో స్టార్ హోటళ్లు, షాపింగ్ మాల్స్ నిర్మిస్తే ఆర్థిక లావాదేవీలు పెరుగుతాయి. ఇక, భవిష్యత్‌లో మరిన్ని కొత్త ప్రాజెక్టులను చేపట్టాలంటే సొంత స్థలం ఉండాల్సిందే. అందుకనే సాధ్యమైన మేరకు సేకరించిన భూములను ల్యాండ్ బ్యాంకింగ్ కింద నిర్వహించే బాధ్యతలను తుడాకు అప్పగించారు.

లేఔట్ల నిర్మాణంపైనా దృష్టి

తుడాకు భూములు లేకపోవడంతో చాలా కాలంగా సొంత లేఔట్లను వేయడం మానేసింది. శూరప్పకశంలో 146 ఎకరాలు, వేదాంతపురంలో 20, రాయలచెరువు రోడ్డు సమీపంలో మరో 3.5 ఎకరాలే తుడాకు సొంత స్థలాలున్నాయి. రాయలచెరువులో ఐమాక్స్ థియేటర్‌తో కూడిన భారీ షాపింగ్ మాల్.. వేదాంతపురంలో స్టార్ హోటల్ నిర్మాణం.. శూరప్పకశంలో టౌన్‌షిప్ ప్రాజెక్టులు ప్రతిపాదనలకే పరిమితం కావడం గమనార్హం. ప్రస్తుతం ఈ ప్రాజెక్టులతో పాటు సొంతంగా లేఔట్లను వేయడంపై తుడా దృష్టి పెడుతోంది. ప్రైవేటు వ్యక్తుల నుంచి ల్యాండ్ పూలింగ్ ద్వారా తీసుకునే భూములు లేదా మార్కెట్ విలువకు కొనే ప్రభుత్వ భూముల్లో లేఔట్లు వేయాలని తుడా నిర్ణయించింది. తుడాకు మెరుగైన ఆర్థిక వనరుల్లేని క్రమంలో సొంత ప్రాజెక్టులను చేపట్టాల్సిన అవసరం ఏర్పడింది.

పరెస్పెక్టివ్, మాస్టర్‌ప్లాన్లకు శ్రీకారం

మాస్టర్‌ప్లాన్‌తో పాటు పరెస్పెక్టివ్ ప్లాన్‌కు శ్రీకారం చుట్టినట్లు తుడా వీసీ హరికిరణ్ తెలిపారు. 35 ఏళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని పరెస్పెక్టివ్ ప్లాన్‌ను రూపొందించాల్సి ఉందన్నారు. త్వరలోనే ఈ పనులను ప్రారంభిస్తామన్నారు. తుడా మాస్టర్‌ప్లాన్ రూపకల్పన పనులు తుది దశకు చేరాయని చెప్పారు. తుడా పరిధిలో భూసేకరణ ప్రక్రియ జరిగితే మాస్టర్‌ప్లాన్, పరెస్పెక్టివ్ ప్లాన్‌ల రూపకల్పనలో మరింత స్పష్టత వస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.

ల్యాండ్ బ్యాంకింగ్‌కు సహకరించండి

ల్యాండ్ బ్యాంకింగ్‌కు సహకరించాలని రెవెన్యూ యంత్రాంగాన్ని తుడా చైర్మన్ నరసింహయాదవ్ కోరారు. వచ్చేనెల 3వ తేది లోపు సాధ్యమైన మేరకు భూములను గుర్తిస్తే, వాటి వివరాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సీఎం చంద్రబాబుకు వివరిస్తామన్నారు. తిరుపతి అభివృద్ధిపై సీఎం ప్రత్యేక దృష్టిని పెట్టారని గుర్తుచేశారు. భూసేకరణ ప్రక్రియలో భాగంగా రెవెన్యూ యంత్రాంగంతో తుడా సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో తుడా కార్యదర్శి మాధవీలత తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి ప్రత్యేక దర్శన అవకాశానికి స్పందనేదీ?

వృద్ధులు, దివ్యాంగులకు అవగాహన కల్పించడంలో లోపమే కారణమా..

ఆంధ్రజ్యోతి, తిరుమల: వృద్ధులు, దివ్యాంగులకు కల్పించిన శ్రీవారి ప్రత్యేక దర్శన అవకాశానికి స్పందన లభించడం లేదు. ప్రతి నెలా అదనపు సమయం కేటాయించి మరింత మంది వృద్ధులు, దివ్యాంగులకు దర్శనం భాగ్యం కల్పించాలని టీటీడీ ఉన్నతాధికారులు భావించారు. గత నెలాఖరులో ఈ పద్ధతిని అమలు చేశారు. రోజుకు మూడు విడతల్లో నాలుగు వేల మందికి అవకాశం ఇచ్చినా 1,700మంది మాత్రమే దర్శించుకున్నారు. ఆ తర్వాత ఈనెల మొదటి శుక్రవారమే టీటీడీ ఈవో ఏకే సింఘాల్ తేదీతో సహా ప్రకటించారు. అయినా మంగళవారం కూడా 1,367మంది మాత్రమే ఈ అవకాశాన్ని వినియోగించుకున్నారు. భక్తులకు సరైన అవగాహన కల్పించకపోవడమే దీనికి కారణమన్న ఆరోపణలున్నాయి. మంగళవారం ఉదయం కూడా ఎనిమిది గంటలకు కౌంటర్ ప్రారంభించినప్పుడు భక్తులు పలచగా ఉన్నారు. అప్పుడే అక్కడి సిబ్బంది, అధికారులు బ్రాడ్‌కాస్టింగ్ ద్వారా అనౌన్సుమెంట్ చేయించి ఉంటే ఫలితం కాస్త మెరుగ్గా ఉండేది. అలాంటి ఆలోచన ఏ ఒక్కరికీ రాకపోవడం గమనార్హం. వచ్చే మంగళవారం కూడా ప్రత్యేక అవకాశం ఉంది. కనీసం అప్పుడైన ముందస్తుగా విస్తృతస్థాయిలో అవగాహన కల్పిస్తే మరింత మంది వృద్ధులు, దివ్యాంగులు శ్రీవారిని దర్శించుకుంటారని భక్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

యూకే పర్యటకు హరికిరణ్

- ఇన్‌ఛార్జి కమిషనరుగా శ్రీదేవి
- తుడా ఇన్‌ఛార్జి కార్యదర్శిగా మాధవీలత

తిరుపతి నగరం: తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్, తుడా ఉపాధ్యక్షుడు హరికిరణ్ కుటుంబ సభ్యులతో కలిసి విదేశీ పర్యటనకు వెళ్లనున్నారు. గురువారం నుంచి 15 రోజుల పాటు ఆయన యునైటెడ్ కింగ్‌డమ్‌లో వ్యక్తిగతంగా పర్యటించనున్నారు. ఈ పక్షం రోజులపాటు ఆయన స్థానంలో అదనపు కమిషనర్ శ్రీదేవికి ఇన్‌ఛార్జి కమిషనర్‌గా, తుడా కార్యదర్శి మాధవీలతను ఇన్‌ఛార్జి తుడా ఉపాధ్యక్షురాలిగా నియమిస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులను జారీ చేసింది. వచ్చేనెల 8వ తేది నుంచి హరికిరణ్ విధులకు హాజరు కానున్నారు.

మాడరన్ పెంటాథలాన్ రాష్ట్ర జట్ల ఎంపిక



ఎంపికైన క్రీడాకారులు

తిరుపతి (క్రీడలు): ఏపీ మాడరన్ పెంటాథలాన్, చిత్తూరు జిల్లా మాడరన్ పెంటాథలాన్ సంఘాలు సంయుక్తంగా మంగళవారం తిరుపతి శ్రీనివాసా క్రీడా సముదాయం వేదికగా రాష్ట్ర జట్లను ఎంపిక చేశాయి. ఎంపికైన క్రీడాకారులు ఈనెల 27వ తేదీ నుంచి ఢిల్లీ లో జరిగే జాతీయస్థాయి లేజర్ రన్ పోటీల్లో పాల్గొంటారని రాష్ట్ర కార్యదర్శి టి.కృష్ణ తెలి పారు. ఎంపిక పోటీలకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి 150 మంది క్రీడాకారులు పాల్గొన్నారన్నారు. ఇందులో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచినవారు జాతీయ పోటీలకు అర్హత సాధించారన్నారు. ఎంపికలకు వచ్చిన క్రీడాకారులకు వసతి, భోజనం, పతకాలు, ప్రశంసాపత్రాలను జగన్నాథ అకాడమీ ఉచితంగా అందజేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.సురేంద్రరెడ్డి, ఈటీ గోపీనాథ్, కోచ్‌లు ఆది, లావణ్య, వంశీ పాల్గొన్నారు.

బాలురు: సి.గోపి, ఎస్.జాకీర్ మొహిద్దీన్, ఎస్.అమాన్ష, టి.ఆకాష్, వై.అఖిల్, బి.వికాస్, సి.బాలాజీ, మనోజ్‌కుమార్, జాన్‌విక్టర్, అశ్లేష్‌కుమార్, జి.రఘునాథ్, ప్రశాంత్, లక్ష్మణ్‌కుమార్, వెంకటనారాయణ, హిమాంశ్, రాఘవేంద్ర, జయశైలేష్, భానుప్రకాష్, మోక్షిత్‌రెడ్డి, అసిఫ్‌నీరన్, ఎంపవీనాయుడు.

బాలికలు : భవాని, మల్లేశ్వరి, శ్రీదివ్య, పావనీసరయు, దివిజ, కేతనారెడ్డి, రేవతి, రేవతీగంగ, మీనా, భావన, కల్పన, త్రివేణి, పావని, వాణి, సుప్రియ, కావ్య, తులసి.

హెల్మెట్ ఉంటేనే పెట్రోల్

త్వరలో ప్రత్యేక ఆదేశాలు : కలెక్టర్

తిరుపతి (వైద్యం): ద్విచక్రవాహనదారులు హెల్మెట్ పెట్టుకుంటేనే పెట్రోల్ పట్టేవిధంగా జిల్లాలోని ప్రతి పెట్రోల్ బంకు నిర్వాహకులకు త్వరలో ప్రత్యేక ఆదేశాలు జారీచేస్తున్నట్టు కలెక్టర్ ప్రద్యుమ్న తెలిపారు. మంగళవారం ఎస్వీఆర్ రుయాస్పత్రిని సందర్శించిన ఆయన మీడియాతో మాట్లాడారు. జిల్లాలో 258 ప్రదేశాలను ప్రమాదం జరిగే ప్రాంతాలుగా (డేంజర్ జోన్) గుర్తించామన్నారు. జిల్లాలో ఇటీవల రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కొండలు, గుట్టలు, లోయలు, మలుపులు ఉన్న రోడ్డు ఎక్కువగా ఉన్నాయని, అందుకే ఏ జిల్లాలో జరగనన్ని రోడ్డు ప్రమాదాలు ఇక్కడ జరుగుతున్నాయన్నారు. ఇతర రాష్ట్రాల ప్రయాణికులు జిల్లాలోని రహదారి పరిస్థితి తెలియక ప్రమాదాల బారిన పడుతున్నారన్నారు. ఏర్పేడు ఘటన, ఇటీవల స్పెయిన్ దేశస్థుల దుర్ఘటనలను ఆయన గుర్తుచేశారు. రోడ్డు ప్రమాదాల వల్ల మరణిస్తున్నవారిలో 75 శాతం మంది యువత ఉన్నారన్నారు. చిత్తూరు-నాయుడుపేట ఆరు లేన్ల రోడ్డు నిర్మాణ పనులు వేగవంతం చేయనున్నట్టు చెప్పారు. ప్రమాదాల నివారణపై చైతన్యం తీసుకొచ్చేందుకు పోలీసులు, టాస్క్‌ఫోర్స్, రెవెన్యూ, పంచాయితీరాజ్, ఆర్అండ్‌బీ అధికారుల ఆధ్వర్యంలో త్వరలోనే ఒక కమిటీని ఏర్పాటు చేస్తామన్నారు.

అడిగినవన్నీ ఇస్తా.. 3 నెలలు చూస్తా

ఆపై పనితీరును లెక్కగడతా

రుయా ఆస్పత్రి సందర్శనలో వైద్య సిబ్బందితో కలెక్టర్ ప్రద్యుమ్న



రోగి సహాయకురాలితో మాట్లాడుతున్న ప్రద్యుమ్న

తిరుపతి (వైద్యం): 'మీరు అడిగినవన్నీ ఇచ్చాను. ఇంకా ఇస్తాను. సమయ పాలన పాటించి, మెరుగైన వైద్యసేవలు అందించండి. ప్రభుత్వాస్పత్రులపై పేద రోగులకు నమ్మకాన్ని పెంచండి. మూడు నెలలు సమయం ఇస్తా. మళ్లీ వస్తా. విభాగాలవారీగా పనితీరును లెక్కగడతా' ఇవి.. కలెక్టర్ పీఎస్ ప్రద్యుమ్న రుయా ఆస్పత్రి సిబ్బందిని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు. మంగళవారం కలెక్టర్ రుయాస్పత్రిని సందర్శించారు. పలు వార్డులను పరిశీలించారు. రోగులను, వారి సహాయకులతో మాట్లాడారు. మౌలిక వసతులపై ఆరా తీశారు. పనిచేయని ఫ్యాన్లు, ఏసీలపై అసంతృప్తి వ్యక్తంచేశారు. అనంతరం రుయా సూపరింటెండెంట్ కార్యాలయంలో వైద్యాధికారులతో సమీక్షించారు. రుయా, ప్రసూతి, చిన్నపిల్లల ఆస్పత్రులకు అవసరమైన ఆధునిక వైద్య పరికరాలు, యంత్రాల కొనుగోలు, సీసీ కెమెరాలు, రోగుల సౌకర్యాలకు అవసరమైన మంచాలు, ఆర్వో, ఏసీల మరమ్మతులకు హెచ్‌డీసీ నిధులనుంచి దాదాపు రూ.నాలుగు కోట్ల మంజూరుకు సూత్రప్రాయంగా అంగీకరించారు. అలగే ప్రసూతి ఆస్పత్రిలో తల్లీ, బిడ్డల అవస్థలు చూసి 100 పడకల కొనుగోలుకు ఆదేశాలు జారీచేశారు. ఆస్పత్రుల్లో పనిచేయని ఏసీలను రెండ్రోజుల్లో వినియోగంలోకి తేవాలని ఏపీహెచ్‌ఎంఐడీసీ ఈఈ నగేష్‌ను ఆదేశించారు. హెచ్‌డీసీ నిబంధనల మేరకు ఆస్పత్రుల్లో అవసరమైన ఆధునిక వైద్యపరికరాలు, రోగుల వసతుల సౌకర్యాల కల్పనకు వెంటనే ప్రణాళికలు సిద్ధం చేసి, తనకు పంపాలని వైద్యాధికారులను ఆదేశించారు.


ఊరేగింపులో వీసీ సత్యనారాయణ తదితరులు




ద్రావిడ మాతకు పొంగళ్ళు

అడుగేస్తే ఘల్లు.. జనం గుండె ఝల్లు..!

'ద్రావిడ'లో ఘనంగా జానపద ఉత్సవాలు

అడుగులు కదం తొక్కాయి.. వాయిద్యాలు మోత మోగించాయి.. కత్తులు వీర విహారం చేశాయి.. హరికథలు, నాటకాలు- చెవులు, కళ్లు ఊరించాయి.. జనపదం వీడిన జానపదం అక్కడ చిందేసి ఆడింది.ద్రావిడ విశ్వవిద్యాలయం జానపద గిరిజన అధ్యయన విభాగం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ప్రపంచ జానపద దినోత్సవ వైభవమిది. దేశిసిరి ప్రాంగణంలోని ద్రావిడ మాత ఎదుట



ఉత్సవాలు వైభవోపేతంగా జరిగాయి. విశ్వవిద్యాలయ విద్యార్థినులతోపాటు సమీప పల్లె పడచులు అమ్మకు మొక్కులు తీర్చడానికి ఊరేగింపుగా తరలివచ్చారు. దేశిసిరి ఆవరణలో కట్టెల పొయ్యిలు వెలిగించి పొంగళ్లు పెట్టారు. రాగి సంకటి కెలికి ముద్దలు చేసి, పచ్చళ్లు నూరి వేడివేడిగా సందర్శకులకు వడ్డించారు. ఒకవైపు నాటు ఉలవల గుగ్గిళ్లు, మరోవైపు బెల్లపు పానకాల పందేరాలు సాగాయి. మరోవైపు మైదానంలో కర్ణాటక నుంచి వచ్చిన పాటకునిత, పూజకునిత కళాకారుల ప్రదర్శనలు హోరెత్తాయి. కేరళనుంచి వచ్చిన ప్రాచీన యుద్ధ కళ కలరి పయిట్టు వీరులు చేసిన ప్రదర్శనలు గగుర్పాటు కలిగించాయి. ద్రావిడ మాతకు పొంగళ్లు పెట్టి మొక్కులు తీర్చుకున్నారు మహిళలు.ద్రావిడ విశ్వవిద్యాలయం ఉప కులపతి ఈడిగ సత్యనారాయణ దంపతులు,అధ్యాపక, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు ఈ ఉత్సవాల్లో పాల్గొన్నారు.

-కుప్పం


అలరించిన కళారూపాలు

హజ్ యాత్ర షురూ ..!


హజ్ యాత్రికులైన విశ్రాంత ప్రిన్సిపాల్ బషీర్‌అహ్మద్ దంపతులను తిరుపతిలో సన్మానిస్తున్న మిత్రులు సాకం నాగరాజ, కోట పురుషోత్తం

పీలేరు: హజ్‌యాత్ర సందడి మొదలైంది. జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన హజ్ యాత్రికులు బెంగళూరు, హైదరాబాద్, చెన్నై నగరాలకు చేరుకుని, ఆయా ప్రాంతాల హజ్‌హౌస్‌ల నుంచి ఈ యాత్రకు సంబంధించిన ప్రత్యేకమైన 'ఇహ్రామ్' దుస్తులు ధరించి మక్కా నగరానికి బయల్దేరారు.జిల్లా నుంచి హజ్ కమిటీ ద్వారా 267మంది, ప్రైవేటు ఏజెన్సీల ద్వారా 700మంది బయల్దేరారు. తమ బంధువులు, సంబంధీకుల్ని మక్కా యాత్రకు పంపించేందుకు పలువురు ఆయా నగరాల్లోని హజ్‌హౌస్‌లకు వెళ్లి వీడ్కోలు పలికారు. 40రోజుల పాటు సాగే ఈ యాత్ర మక్కా, ముజ్దలిఫా, మీనా, అరాఫాత్, మదీనా నగరాలతో హజ్ పూర్తవుతుంది. ముఅల్లిమ్‌లు (మార్గదర్శకులు), ఖాదీముల్ హుజ్జాజ్ (సేవకులు) అందుబాటులో ఉండి యాత్రికులకు చేయాల్సిన ఆరాధనలపై అవగాహన కల్పిస్తుంటారు.




హజ్ ప్రత్యేక 'ఇహ్రామ్' వస్త్రధారణలో యాత్రికులు - వెళ్లొస్తానంటూ అభివాదం చేస్తున్న హజ్ యాత్రికుడు

శరవేగంగా కాణిపాకం బ్రహ్మోత్సవ ఏర్పాట్లు



ఐరాల(కాణిపాకం): కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలకు ఆలయం వద్ద ఏర్పాట్లు శరవేగంతో జరుగుతున్నాయి. వరసిద్ధుని ఆలయంలో వెండి పీఠాన్ని, స్వర్ణ ధ్వజస్తంభాన్ని శుభ్రం చేస్తున్నారు. అణివేటి మండపం, అలంకార మండపం వద్ద రంగవల్లు వేసే పనిని కార్మికులు చకచకా చేసేస్తున్నారు. బ్రహ్మోత్సవాలకు వేలాదిగ భక్తులు ఆలయానికి విచ్చేయనున్నందున స్వామి దర్శనానికి అనుగుణంగా ప్రత్యేక క్యూలైన్లను నిర్మిస్తున్నారు. ఆలయ పరిసరాల సుందరీకరణ కోసం ప్రత్యేకమైన దేవతామూర్తుల ఆర్చిలను ఏర్పాటు చేశారు. పలు చోట్ల ఎల్ఈడీ లైట్లను ఏర్పాటు ఏర్పాటు చేశారు. మిగిలిన ఏర్పాట్లు బుధవారం పూర్తి కానున్నాయి. ఆలయంలో బ్రహ్మోత్సవాలు ఈనెల 25 శుక్రవారంతో ప్రారంభమై వచ్చేనెల 14తో ముగియనున్నాయి.



ఆలయంలో ముగ్గులు - స్వర్ణ ధ్వజస్తంభాన్ని శుభ్రంచేస్తున్న కార్మికులు






తాగునీటి కోసం మహిళల ధర్నా

పుత్తూరు: తాగునీటి సమస్య పరిష్కరించాలంటూ తిరుమలకుప్పానికి చెందిన మహిళలు ఎంపీడీవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. రెండు నెలలుగా తమ గ్రామంలో తాగునీటికి ఇబ్బంది పడుతున్నామని చెప్పారు. కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదన్నారు. సమాచారం అందుకున్న ఎంపీపీ మాధవయ్య, ఈవోపీఆర్డీ శ్రీనివాసులు ఎంపీడీవో కార్యాలయం వద్దకు చేరుకుని తాగునీటి సమస్య పరిష్కరిస్తామని చెప్పడంతో మహిళలు వెనుదిరిగారు.

చవితికి సిద్ధమవుతున్న గణపతి విగ్రహాలు

పుత్తూరు: ఈ నెల 25 తేదీ వినాయకచవితిని పురస్కరించుకుని పుత్తూరు సమీపం కేవీఎంఆగ్రహారంలో గణపతి విగ్రహాలు సిద్ధమవుతున్నాయి. రూ.వెయ్యి నుంచి రూ.వదివేల వరకు విలువైన విగ్రహాలను తయారు చేస్తున్నారు. విగ్రహాలు నీటిలో పూర్తిగా కరిగిపోయే విధంగా ఈ రూపొందిస్తున్నారు. ఈ విగ్రహాలను నగరి, తిరుత్తణి, సత్యవేడు వంటి సుదూర ప్రాంతాలనుంచి వచ్చి కొనుగోలు చేస్తుంటారు. నారాయణవనం, నాగలాపురం, సత్యవేడు, కార్వేటినగరం మండలాల నుంచి విగ్రహాల కొనుగోలు వస్తుంటారు.


వినాయక ప్రతిమలకు రంగులద్దుతున్న కూలీలు

తెలియని మొబైల్‌నెంబర్ల పట్ల జాగ్రత్త: డీఎస్పీ

పుత్తూరు: తెలియని నెంబర్ల నుంచి వాట్సప్, ఈమెయిల్ మెసేజ్‌లు, ఫోటోలు, ఫేస్‌బుక్ పట్ల జాగ్రత్త వహించాని డీఎస్పీ నాగభూషణరావు చెప్పారు. యువతులపై జరుగుతున్న అత్యాచారాలు, హత్యలపై జాగృతం చేసేందుకు ముద్రించిన వాల్‌పోస్టర్లను డీఎస్పీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరిని గుడ్డిగా నమ్మి కొత్త ప్రదేశాలకు వెళ్ళకూడదన్నారు.

చవితి వేడుకల్లో నిబంధనలు పాటించాలి

వినాయకచవితి వేడుకల సందర్భంగా నిర్వాహకులు నిబంధనలు పాటించాలని డీఎస్పీ తెలిపారు. మంగళవారం పుత్తూరులో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విగ్రహాలు ఏర్పాటు చేసే కమిటీ తమ వివరాలను పోలీస్‌స్టేషన్లలో నమోదు చేయాలన్నారు. అగ్నిమాపక, విద్యుత్ శాఖ అనుమతి పొందాలన్నారు. మండపాల వద్ద వలంటీర్లను నియమించుకోవాలన్నారు. ఉత్సవాలు జరిగే సందర్భాల్లో బాణసంచా పేల్చకూడదన్నారు. బలవంతంగా చందాలు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఐ హనుమంతప్ప తదితరులు పాల్గొన్నారు.



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డీఎస్పీ తదితరులు

డీఆర్‌డీఏ జాబ్‌మేళాకు విశేష స్పందన



దరఖాస్తుదారులను ప్రశ్నిస్తున్న అధికారులు

పుత్తూరు: జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ శ్రీసిటీలోని స్మార్ట్ మొబైల్ కంపెనీ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన జాబ్‌మేళాకు విశేష స్పందన కన్పించింది. పుత్తూరు మండల పరిషత్ కార్యాలయంలో ఈ జాబ్‌మేళాకు వివిధ మండలాల నుంచి 300 మంది అభ్యర్థులు హాజరయ్యారు. వారిలో 62 మంది యువతులను ఉద్యోగాలకు ఎంపిక చేశారు. ఈ జాబ్‌మేళాలో ఎంపీపీ మాధవయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ప్రతి నెలా ఇటువంటి మేళాలను నిర్వహి స్తోందని తెలిపారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ కోఆర్డినేటర్ అరుణ, మొబైల్ కంపెనీ ప్రతినిధులు హేమంత్, మురళి, వెలుగు ఏపీఎం మునెయ్య పాల్గొన్నారు.

ఇంటి స్థలాల కోసం గిరిజనుల ధర్నా


ధర్నా చేస్తున్న గిరిజనులు

పుత్తూరు రూరల్: తమకు ఇంటి స్థలాలు చూపాలంటూ మండలంలోని గోపాలకృష్ణాపురం గిరిజనులు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. మూడు విడతల జన్మభూమి గ్రామసభల్లో ఇంటి స్థలాలు పంపిణీ చేయాలని వినతిపత్రాలు అందించినా ఇప్పటి వరకు పట్టించుకోలేదని మండిపడ్డారు. ఒక్కో ఇంట్లో రెండు, మూడు కుటుంబాలు నివసిస్తూ ఇబ్బంది పడుతున్నామని వాపోయారు. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా పట్టించుకోకపోవడంతో ధర్నా చేపట్టామన్నారు. సమస్యను పరిష్కరిస్తామని తహసీల్దార్ రంగస్వామి ఆందోళనకారులకు హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రామయ్య, సంజీవి, పండయ్య, అన్నపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

నారాయణవనం: ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనారిటీ కార్పొరేషన్ రుణాలకు మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు పరిధిలో దరఖాస్తు చేస్తున్న 130 మందికి ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇందులో 17 మంది ఎస్టీలకు గానూ ఏడుగురు హాజరయ్యారు. బీసీలు కాను 148 మందికిగానూ 95 మంది, 35 కాపు యూనిట్లకు 19 మంది, మైనారిటీనుంచి ఒకకిరి ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు మేనేజర్, ఎంపీడీవో ఆధ్వర్యంలో ఈ ఇంటర్వ్యూలు జరిగాయి. 20న ఎస్బీఐ పరిధిలోని వారికి ఇంటర్వ్యూలు నిర్వహించిన విషయం విదితమే.

వేడుకగా గంగజాతర



పుత్తూరు: పుత్తూరు పట్టణంలో జరుగుతున్న నడివీధి గంగమ్మ జాతర సందర్భంగా మంగళవారం ఆరేటమ్మకు మహిళలు పొంగళ్లు పెట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా గెరిగెకు విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో రాజేంద్ర ఆచారి, కౌన్సిలర్ గోపీచారి, ఆరేటమ్మ ఆలయ ఉపాధ్యక్షుడు ఓంకారాచారి, మురళీ ఆచారి, గంగజాతర కమిటీ ఛైర్మన్ గజేంద్ర, వైస్‌ఛైర్మన్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు ఎన్టీఆర్ గృహాలు


మంజూరుపత్రం అందిస్తున్న ఎంపీపీ

పుత్తూరు: అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఎన్టీఆర్ గృహాన్ని నిర్మించి ఇస్తామని ఎంపీపీ గంజిమాధవయ్య తెలిపారు. మంగళవారం పుత్తూరు మండల పరిషత్ కార్యాలయంలో ఎన్టీఆర్ గృహ నిర్మాణం పథకం కింద మంజూరైన పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్లు లేని ప్రతి ఒక్కరికి పక్కా గృహం నిర్మించడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈలు దామోదర్, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

మద్యం సేవించి గొడవ చేస్తే ఊరుకోం

శ్రీరంగరాజపురం: గ్రామాల్లో మద్యం సేవించి గొడవ చేస్తే కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ వాసంతి హెచ్చరించారు. మంగళవారం ఎస్ఆర్‌పురం మండలం కటికపల్లెలో గ్రామస్తులకు చట్టాలపై అవగాహన కల్పించారు. అలాగే కటికపల్లె సమీపంలో ఉన్న క్వారీల్లో ఇతర ప్రాంతాలకు చెందిన వారు అధికంగా ఉన్నారని, వారు రాత్రి వేళలో ఎక్కడబడితే అక్కడ తాగి గొడవలు చేస్తున్నట్లు గతంలో పిర్యాదులు ఉన్నాయని, శాంతిభద్రతలకు భంగం కల్గించిన వారిపై చట్టం మేరకు చర్య తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ జనార్దన్, సీపీవో మణి, సర్పంచ్ దీప, ఎంపీటీసీ సభ్యుడు రవి, శేఖర్, బాబు పాల్గొన్నారు.

సినిమా గైడ్

పుత్తూరు

శాంతి	జయ జానకి నాయక
విష్ణుమహల్	లై
శ్రీనివాస	నేనే రాజు నేనే మంత్రి

ఉద్యోగుల సమ్మెతో మూతపడ్డ బ్యాంకులు



కార్వేటినగరం: ప్రజా వ్యతిరేక బ్యాంకింగ్ వ్యవస్థ, కార్పొరేట్ సెక్టార్‌తో విలీన ప్రతిపాదనను వ్యతిరేకంగా ఉద్యోగులు నిరసన చేపట్టడంతో మంగళవారం బ్యాంకులు మూతపడ్డాయి. విత్ డ్రా పేరుతో ఖాతా దారులపై అదనపు భారం మోపడాన్ని నిరసిస్తూ, రుణ ఎగవేతదారులపై చర్యలు తీసుకునేందుకు ప్రత్యేక చట్టం రూపొందించాలని బ్యాంకు సిబ్బంది నిరసన వ్యక్తం చేశారు.

పుత్తూరు: కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక చర్యలను నిరసిస్తూ కేంద్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం పుత్తూరులో ఫోరం ఆఫ్ బ్యాంకు యూనియన్ ఆధ్వర్యంలో బ్యాంకు ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. ధర్నానుద్దేశించి యూనియన్ నాయకురాలు శ్రీలక్ష్మి మాట్లాడుతూ ఖాతా దారులపై సర్వీసు చార్జీల పేరుతో భారం మోపడం దారుణమన్నారు. దామోదర్, వర్మ తదితరులు పాల్గొన్నారు.

నల్లబ్యాడ్జిలతో అధ్యాపకుల నిరసన


నిరసన తెలుపుతున్న అధ్యాపకులు

పుత్తూరు రూరల్: 7వ వేతన సవరణ అంశాలను కేంద్రప్రభుత్వం బహిరంగ పరచడంలో జాప్యాన్ని వ్యతిరేకిస్తూ మంగళవారం పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. 7వ వేతన సవరణ అంశాలను బహిరంగ పరచి తక్షణమే అమలు పరచాలని, కొత్త పెన్షన్ విధానం, ఏపీఐ స్కోరు రద్దు చేయాలని, ఆర్‌సీ, ఓసీ చేసేందుకు సమయాన్ని పొడిగించాలని కోరారు. కార్యక్రమంలో జేసీటీఏ రాష్ట్ర కార్య దర్శి వేణుగోపాల్, అధ్యాపకులు భాస్కర్, రెడ్డినాయక్, వెంకటకృష్ణయ్య, కృష్ణయ్య, మురళి, శైలజ, అరుణకుమారి, స్వాతి పాల్గొన్నారు.

ఘనంగా చిరంజీవి జన్మదినం

పుత్తూరు రూరల్: పుత్తూరులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మెగాస్టార్ చిరంజీవి 62వ జన్మదిన వేడుకలను పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. అనంతరం స్థానిక ఆలయాల్లో చిరంజీవి పేరిట ప్రత్యేక పూజలు, అర్చనలు జరి పించారు. ప్రభుత్వాస్పత్రిలో రోగులు, బాలింతలకు పండ్లు, రొట్టెలు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గోపిరాయల్, నాయకులు నరసింహులు, కేశవులు, కార్తికేయన్, నారాయణ ప్రసాద్, రావు, ఆశీర్వాదం, హరిరాయల్, నస్రేఖాన్, సంధ్య, జ్యోతి, రాణి తదితరులు పాల్గొన్నారు.



మిట్టావాండ్లపల్లెలో ఇంకుడు గుంతకు మార్కింగ్ చేస్తున్న అధికారులు

బోర్ల పరిసరాల్లో ఇంకుడు గుంతలు

పెద్దమండ్యం: తాగునీటి బోర్ల పరిసరాల్లో ఇంకుడు గుంతల ఏర్పాటు చేస్తామని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ లక్ష్మీపతి తెలిపారు. ఈ మేరకు పెద్దమండ్యం, పాపేపల్లె, మిట్టావాండ్లపల్లె గ్రామాల్లో ఆయన మంగళవా రం పర్యటించారు. బోర్ల వద్ద ఇంకుడు గుంతలకు మార్కింగ్ ఇచ్చారు. అనంతరం ఎంపీడీవో యుగంధర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ హరి కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. అధికారులు, సర్పంచ్ లు నులక సాంబశివారెడ్డి, గుడి రెడ్డెమ్మ, హుస్సేన్ బీ, ఏఈ హరి, పాల్గొన్నారు.

అతిగా మద్యం సేవించి యువకుడు మృతి

కురబలకోట: అతిగా మద్యం సేవించి మండలంలోని అంగళ్లు పంచాయతీ నందిరెడ్డిగారిపల్లెకు చెందిన మస్తాన్ వలి(28) మృతి చెందాడని ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. ఎస్ఐ కథనం ప్రకారం.. ముదివేడు పంచాయతీ సాహేబులవారిపల్లెకు బంధువు ఇంటికి మస్తాన్‌వలి సోమవారం సాయంత్రం వెళ్లాడు. అక్కడ చేపలు పట్టడానికి ఇంట్లోవాళ్లకు చెప్పి వెళ్లాడు. మద్య అతిగా సేవించి స్పృహ కోల్పోయాడు. దీంతో అతని గమనించిన కుటుంబీకులు 108లో మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఇక్కడి వైద్యులు పరీక్షించి అక్కడి నుంచి పంపేశారు. అయితే ఆసుపత్రిలోనే ఓ చెట్టు వద్ద అతను మృతి చెందినట్లు మంగళవారం గుర్తించారు. పోస్టుమార్టం చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

ఇన్వర్టర్లు ఆఫ్ చేయండి

వాల్మీకిపురం: విద్యుత్ సరఫరా నిలిపివేసినప్పుడు ఇన్వర్టర్లు ఆఫ్ చేయాలని ట్రాన్స్‌కో ఏఈ శ్రీనివాసులు వినియోగదారులను కోరారు. విలేకరులతో ఆయన మంగళవారం మాట్లాడుతూ ఇన్వర్టర్లు ఆఫ్ చేస్తే ప్రమాదాలు జరగవన్నారు. విద్యుత్ లైన్లు పునరుద్దరిస్తున్నప్పుడు ఇన్వర్టర్లు ఆఫ్ చేయకపోవడంతో రిటర్న్ సప్లై వల్ల విద్యుత్ షాక్‌కు గురై సిబ్బంది ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు.

ఘనంగా శంకరయ్యస్వామి ఆరాధనోత్సవాలు

బి.కొత్తకోట: శంకరాపురంలో శ్రీశంకరయ్యస్వామి ఆరాధనోత్సవాలు మంగళవారం ఘనంగా జరిగాయి. మూడో రోజైన రుద్రాభిషేకం, సహస్త్రనామార్చనలు, వరుణ యాగం, భజన కార్యక్రమాలు, అన్నదానం చేశారు. బుధవారం పూర్ణాహుతి, జరుగుతుంది.

మహిళకు పాముకాటు

వాల్మీకిపురం: గుర్రంకొండ మండలం పంచాయతీ శీలంవారిపల్లెలో పొలం వద్ద గడ్డి కోస్తుండగా ఎస్.రేవతి(28) పాము కాటు కు మంగళవారం గురైంది. జరిగింది. చెందిన పొలం వద్ద గడ్డి కోస్తుండగా పాము కాటువేసింది. వెంటనే వాల్మీకిపురం, అక్కడి నుంచి మదనపల్లెకు తరలించారు.

వాటర్‌షెడ్ ద్వారా చెట్ల పెంపకం

నిమ్మనపల్లె: వాటర్‌షెడ్ ద్వారా చెట్ల పెంపకాన్ని వేగవంతం చేస్తామని వాటర్ షెడ్ జేఈ సురేష్ తెలిపారు. తవళం, వెంగంవారిపల్లె మైక్రో వాటర్‌షెడ్ పరిధిలో చెట్ల పెంపకంపై రైతులకు అవగాహన మంగళవారం కల్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ పారిజాత, సర్పంచ్ లు రుకియా బేగం, రెడ్డెప్ప,వాటర్‌షెడ్ అధికారులు రేఖ, గోపి, రెడ్డెప్ప, తదితరులు పాల్గొన్నారు

వివాదాస్పద బోరు సీజ్

పెద్దతిప్పసముద్రం: మండలంలోని ఎర్రబల్లి వద్ద ఉన్న వివాదాస్పద బోరును అధికారులు మంగళవారం సీజ్ చేశారు. పక్క గ్రామానికి చెందిన ఓ రైతు ప్రభుత్వ స్థలంలో బోరు వేయడంతో గ్రామానికి నీటి సరఫరా నిలిచి పోయింది. గ్రామస్థ ఫిర్యాదు మేరకు ఎంపీడీవో వేణయ్య, ట్రాన్స్‌కో, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు పోలీసుల సాయంతో ఎర్రబల్లికి వెళ్లి వివాదాస్పద బోరును బోరును సీజ్ చేశారు.

‘మన భూమి’ని సద్వినియోగం చేసుకోండి



వాల్మీకిపురంలో రైతులతో మాట్లాడుతున్న జేసీ గిరీషా

భూములను పరిశీలించిన జేసీ గిరీషా

తంబళ్లపల్లె: వలసల నివారణకు నిర్వహిస్తున్న మన భూమి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్సీ, ఎస్టీలు, పేదలకు జాయింట్ కలెక్టర్ గిరీషా సూచించారు. మండలంలోని 135 ఎకరాల భూమిని ఎస్సీ, ఎస్టీలకు ప్రభుత్వం కొని ఉచితంగా అందజేస్తోందన్నారు. ఈ పథకం ద్వారా సుమారు 75 మంది లబ్ధిపొందుతున్నారన్నారు. ప్రభుత్వం ఇస్తున్న భూమిలో వేరుశనగ, పళ్లతోటలు తదితర పంటలు వేసి ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ఈనెల 30న సీఎం చేతుల మీదుగా మండలంలో భూమిలేని నిరుపేద ఎస్సీ, ఎస్టీలకు పట్టాలు అందజేస్తామన్నారు. సబ్ కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలతోపాటు భూమిలేని నిరుపేదలైన బీసీలకు ఈ పథకాన్ని వర్తింపజేయాలని ఉత్తర్వులు పంపామన్నారు. మూడెకరాలలోపు భూమి ఉన్న రైతులకు కూడా భూమి పంపిణీ చేస్తామన్నారు. అనంతరం స్థానిక వడ్డెపల్లె సమీపంలోని 20 ఎకరాల భూమిని విక్రయించిన, లబ్ధిదారులతో కలసి భూమిని సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. రోడ్డుకు ఇరువైపులా విద్యుత్ సదుపాయం ఉన్న భూములు విక్రయించేందుకు ముందుకు వస్తే ప్రభుత్వ నిర్ణీత ధరలను అనుసరించి వారికి రుసుము చెల్లిస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ డీడీ కనక నరసారెడ్డి, తహసీల్దార్ సురేష్‌బాబు, వీఆర్వో శ్రీనివాసులు పాల్గొన్నారు.

28 లోగా భూమి కొనుగోలు చేయండి

వాల్మీకిపురం: భూమి కొనుగోలు పథకం కింద గుర్తించిన భూములను ఈనెల 28వ తేదీలోగా కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తహసీల్దార్ ప్రమీలను జేసీ గిరీషా ఆదేశించారు. మండలంలో భూమి కొనుగోలు పథకం కింద గుర్తించిన భూములను ఆయన పరిశీలించారు. లబ్ధిదారులు, భూములను రైతులతో నేరుగా మాట్లాడారు. భూమి కొనుగోలు చేసి ఇవ్వాలని మండలానికి చెందిన 35 మంది గతంలో కలెక్టర్‌కు దరఖాస్తు చేసుకున్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు మంచూరు, చింతలవారిపల్లె, జర్రావారిపల్లె, పంచాయతీల్లో అమ్మకానికి సిద్ధంగా ఉన్న 25 ఎకరాల భూములను గుర్తించారు. వాటిని ఎస్సీ కార్పొరేషన్ డీడీతో కలసి జేసీ పరిశీలించారు. భూములను రెండురోజుల్లోగా సబ్‌డివిజన్ చేయాలని సర్వేయర్లను ఆదేశించారు. రిజిస్ట్రేషన్ అయిన వెంటనే లబ్ధిదారులకు భూమిని పంపిణీ చేస్తామన్నారు. ఆర్ఐ ఫిరోజ్‌ఖాన్ పాల్గొన్నారు.

వెంటనే ఇళ్ల పట్టాలు మంజూరు చేయండి

ఎన్టీఆర్ గృహకల్ప, స్వగృహ పథకంలో ఇళ్లు మంజూరైన వారికి వెంటనే ఇంటి పట్టాలు మంజూరు చేయాలని జాయింట్ తహసీల్దార్లను జేసీ గిరీషా ఆదేశించారు. గుర్రంకొండ, కలకడ, కలికిరి, కేవీపల్లె, వాల్మీకిపురంతహసీ ల్దార్లతో వాల్మీకిపురంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. రెండు రోజుల్లోగా పట్టాలు పంపిణీ చేసి, గృహ నిర్మాణాలు వేగవంత చేయాలన్నారు. సమావేశంలో తహసీల్దార్లు ప్రమీల, నటరాజన్ , నిర్మలాదేవి, రాము, సిబ్బంది పాల్గొన్నారు.



తంబళ్లపల్లెలో కొనుగోలు చేసిన భూమిని పరిశీలిస్తున్న జేసీ గిరీషా, సబ్‌కలెక్టర్ వెట్రిసెల్వి

ముదివేడు క్రాస్ వద్ద స్థల పరిశీలన

కురబలకోట: మండలంలోని ముదివేడు క్రాస్ వద్ద ఉన్న ప్రభుత్వ స్థలాన్ని జేసీ గిరీషా పరిశీలించారు. తంబళ్లపల్లె ఎమ్మెల్యే శంకర్ ముదివేడు క్రాస్ వద్ద హౌసింగ్ కాలనీ ఏర్పాటు కోసం కలెక్టర్, జేసీ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో జేసీ ఆ స్థలాన్ని పరిశీలించి కాలనీ ఏర్పాటుకు సన్నాహాలు చే పట్టనున్నట్లు చెప్పారు. ఆయన వెంట తహసీల్దార్ మునిప్రతాప్, ఆర్ఐ గోపేష్కర్‌రెడ్డి, వీఆర్వో మోహన్ పాల్గొన్నారు.

కూలిన రేకుల షెడ్డు గోడ

కూలడానికి సిద్ధంగా ఉన్న పాఠశాల భవనం



పెద్దమండ్యం: మండలంలో సోమవారం రాత్రి కురిసిన వర్షానికి పలుచోట్ల శిధిలావస్థకు చేరుకున్న రేకుల షెడ్లుకుప్ప కూలాయి. పోలీస్‌స్టేషన్ సమీపంలోని పాత రేకులషెడ్డు గోడ కుప్పకూలింది. దీంతో వాహన రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఎస్ఐ శంకర మల్లయ్య ఆధ్వర్యంలో రోడ్డుపై కూలిన గోడను తొలగిం చారు. కాగా స్థానిక ప్రాథమిక పాఠశాల, అంగన్ వాడీ కేంద్రం మధ్యలో పాతగోడ శిధిలావస్థకు చేరుకుంది. శివపురం, రెక్కలకొండపల్లె పాఠశాలల పక్కనే శిథిలావస్థకు చేరుకున్న భవనాలు దర్శనమిస్తున్నాయి. ఈ పాఠశాలలో సుమారు 300 మంది విద్యార్థులున్నారు. ప్రమాదం జరగకముందే భవనాలను తొలగించి కొత్త భవనాల ఏర్పాటు నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.

సమ్మెతో స్తంభించిన బ్యాంకు లావాదేవీలు



ములకలచెరువులో మూతబడ్డ ఇండియన్ బ్యాంకు

ములకలచెరువు: ఉద్యోగుల సమ్మెతో బ్యాంకులు మూతబడ్డాయి. సమ్మె కారణంగా బ్యాంకు లావాదేవీలు స్తంభించాయి. ప్రభుత్వ రంగ బ్యాంకులను నిర్వీర్యం చేసి ప్రైవేటీకరించేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను మానుకోవాలని డిమాండ్ చేస్తూ బ్యాంకు ఉద్యోగులు సమ్మెకు దిగారు. దీంతో ఖాతాదారులు ఇబ్బందులు పడ్డారు.

కళాశాలలో సంకల్పసిద్ధి దీక్ష



మాట్లాడుతున్న సర్పంచ్ రవీంద్రారెడ్డి

ములకలచెరువు: సామాజిక రుగ్మతలను పారదోలడానికి స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం సంకల్ప సిద్ధిదీక్ష చేపట్టారు. సర్పంచ్ దిన్నెపాటి రవీంద్రారెడ్డి, ఈవోఆర్డీ అబ్దుల్‌షికూర్, ఎంఈవో వెంకటరమణ, సర్పంచ్ రవీంద్రారెడ్డి, కార్యదర్శి మురళీమోహన్ , ప్రిన్సిపాల్ రెడ్డిశివశేఖర్‌రెడ్డి, పాల్గొన్నారు.● **బి.కొత్తకోట:** మండలంలో సంకల్ప సిద్ధి దీక్షను బుధవారం నిర్వహిస్తామని ఎంపీడీవో ధనలక్ష్మి తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

రాయితో దాడి..

ఒకరికి గాయం

వాల్మీకిపురం: అడ్డొచ్చిన వ్యక్తిపై రాయితో దాడి చేసి తీవ్రంగా గాయపరచిన సంఘటన మంగళవారం వాల్మీకిపురం మండలంలో జరిగింది. గంగాదొడ్డికి చెందిన రవి కూరపర్తి గ్రామానికి చెందిన రెడ్డిప్రసాద్ వద్ద నుంచి ఆటో టైర్ బదులు తీసుకున్నాడు. తీసుకున్న టైర్‌ను అడిగేందుకు మంగళవారం రవి ఇంటికి వచ్చిన రెడ్డిప్రసాద్‌పై అదే గ్రామానికి చెందిన సురేష్ గొడవ పెట్టుకున్నాడు. ఇద్దరూ ఘర్షణ పడుతుండగా మధ్యలో నివారించడానికి వెళ్లిన రవిపై సురేష్ బండరాయితో దాడి చేయడంతో తలకు బలమైన గాయమైంది. వెంటనే స్థానికులు రవిని 108లో వాల్మీకిపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అధికారుల సూచనలతో ఎరువులు వాడాలి



వరి పొలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

నిమ్మనపల్లె: వ్యవసాయ అధికారుల సూచనల మేరకే ఎరువులు వాడాలని రైతులకు చిత్తూరు రైతు శిక్షణ కేంద్రం ఏడీ భాస్కరరావు సూచించారు. అగ్రహారం పంచాయతీ చెరువు ముందరపల్లెలో రైతుల తో సమావేశం నిర్వహించారు. వేరుశనగ పూత దశలో జిప్సం, వరిలో చిరు పొట్ట దశ ఉన్నప్పుడు యూరియా, 20 కేజీల పొటాషియం ఎకరాకు వాడాలని ఏడీ సూచించారు. కార్యక్రమంలో ఏఈవో వెంకటేశ్వరరెడ్డి, ఎంపీఈవోలు పాల్గొన్నారు.

విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకోవాలి



ప్రసంగిస్తున్న రిసోర్సుపర్సన్ మధుసూదన్ బాబు

కురబలకోట: విద్యార్థులు నైపుణ్యాలు పెంపొందించుకోవాలని రిసోర్సుపర్సన్ మధుసూదన్ బాబు పేర్కొన్నారు. మండలంలోని అంగళ్లు సమీపంలోని మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం కెరియర్ గైడెన్స్ అనే అంశంపై విద్యార్థులకు అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ఆటో మొబైల్, థర్మల్‌పవర్‌ప్లాంట్ ఉద్యోగావకాశాలు ఎక్కువ గా ఉన్నాయన్నారు. సదస్సులో విభాగాధిపతి సూర్యనారాయణరాజు, వైస్‌ప్రిన్సిపాల్ సదాశివప్రసాద్ పాల్గొన్నారు.

గాయపడిన యువకుడి మృతి



మస్తాన్ వల్లి మృతదేహం

మదనపల్లె అర్బన్: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన కురబలకోట మండలం తెట్టు పంచాయతీ నందిరెడ్డిగారిపల్లెకు చెందిన మస్తాన్ వల్లి(30) స్థానిక ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందారు. ఆయన భవన నిర్మాణ కార్మికుడు. తన స్నేహితుడు ములకలచెరువు మండలం బురకాయలకోటకు చెందిన రత్నయ్య బుధవారం పనులు చేసేందుకు బైక్‌పై నందిరెడ్డిగారిపల్లె నుంచి కురబలకోటకు బయలుదేరారు. మార్గమధ్యంలో రైల్వే స్టేషన్ వద్ద వాహనం అదుపుతప్పి బోల్తాపడటంతో తీవ్రంగా గాయపడ్డారు. వారిని స్థానికులు 108లో మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మస్తాన్ కు భార్య షబానా, ఏడాది వయసు గల కుమారుడు ఉన్నారు. కేసు నమోదు చేశామని ముదివేడు ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

ఆంధ్రజ్యోతి
చిత్తూరు
శ్రీకాళహస్తి జోన్
4 | ఏర్పేడు • బుచ్చినాయుడుకండ్రిగ • వరదయ్యపాళెం • కేవీబీపురం • తొట్టంబేడు | బుధవారం 23 ఆగస్టు 2017

కళత్తూరులో జోరుగా పారిశుధ్య పనులు

కేవీబీపురం : మండలంలోని కళత్తూరు దళితవాడలో సర్పంచ్X రజిత పారిశుధ్య పనులపై దృష్టి పెట్టారు. ఎప్పటి నుంచో చెత్తతో పేరుకుపోయిన మురుగు కాలువలను శుభ్రం చేయించడానికి శ్రీకారం చుట్టారు. వీధుల్లోని చెత్తను కూడా తొలగించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతకు అందరూ సహకరించాలన్నారు.

కాలువ బాగుచేస్తున్న సిబ్బంది →



ఉపాధి రుణాల ఇంటర్వ్యూలకు స్పందన

తొట్టంబేడు: మండలంలోని బోనుపల్లె, గుండేలిగుంట, విరుపాక్షిపురం, పూడి, శేషమనాయుడుకండ్రిగ పంచాయతీల పరిధిలోని నిరుద్యోగ యువతీ, యువకులకు మంగళవారం స్వయం ఉపాధి రుణాలకు ఇన్X ఛార్జి ఎంపీడీవో అలీ ఇంటర్వ్యూలు నిర్వహించారు. శ్రీకాళహస్తి ఏడీబీ బ్యాంకు పరిధిలోని ఈ ఐదు పంచాయతీలకు సంబంధించి 150 మంది ఉపాధి రుణాలకు దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో 142 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. అయితే మంగళవారం బ్యాంకుల సమ్మె కారణంగా బ్యాంకు అధికారులు ఇంటర్వ్యూలకు హాజరు కాలేదు. దీంతో ఇన్X ఛార్జి ఎంపీడీవో అలీ, జన్మభూమి కమిటీ సభ్యులే తూతూ మంత్రంగా ఇంటర్వ్యూలు నిర్వహించారు.



తొట్టంబేడులో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న అధికారులు

నేడు 'సంకల్పసిద్ధి'

తొట్టంబేడు: స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద బుధవారం 'సంకల్పసిద్ధి' కార్యక్రమం నిర్వహించనున్నట్టు ఇన్X ఛార్జి ఎంపీడీవో అలీ తెలిపారు. ఉదయం 10 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి మండలంలోని అధికారులు, సర్పంచ్X లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు తప్పక హాజరు కావాలని ఆయన కోరారు.

ఆస్తిని తీసుకుని గెంటేశారు

● తహసీల్దార్ వద్ద ఓ వృద్ధురాలి మొర

బుచ్చినాయుడుకండ్రిగ: తన ఆస్తిని తీసుకుని తన కుమారులే ఇంటి నుంచి తనను గెంటేశారని పల్లమాల గ్రామానికి చెందిన చెంచమ్మ (90) తహసీల్దార్ జయచంద్రకు మంగళవారం మొరపెట్టుకుంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... తన భర్త గంగయ్య పది సంవత్సరాల క్రితం మృతి చెందాడని తెలిపింది. తనకు నలుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారని, తన పేరుతో ఉన్న ఇంటి స్థలాన్ని ఇద్దరు కుమారులు అమ్ముకున్నారని చెప్పింది. ఒక ఎకరం పొలం ఉండగా దాన్ని పెద్ద కుమారుడు ఆక్రమించుకుని తన బాగోగులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేసింది. ప్రస్తుతం చిన్న కుమార్తె దగ్గర ఉంటున్నానని, తన ఎకరం భూమి తనకు ఇప్పించి న్యాయం చేయాలని వేడుకుంది. తహసీల్దార్ జయంద్ర స్పందిస్తూ తప్పక న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.



తహసీల్దార్‌కు సమస్యను వివరిస్తున్న వృద్ధురాలు

జోరందుకున్న ఉపాధి పనులు



శ్మశానంలో కంప తొలగిస్తున్న ఉపాధి కూలీలు

కేవీబీపురం: మండలంలోని కోటమంగాపురం పంచాయతీలో ఉపాధి హామీ పనులు జోరందుకున్నాయి.ఇందులో భాగంగా స్థానిక పాఠశాల ఆవరణంలో ఉన్న మట్టి కుప్పలను తొలగించారు. శ్మశానవాటికలో పెరిగిపోయిన ముళ్లకంపను కూడా పూర్తిగా తొలగించారు. కాగా, మండలంలోని పలు చోట్ల కూడా ఉపాధి హామీ పథకం కింద పనులు చురుగ్గా సాగుతున్నట్లు ఏపీవో కృష్ణయ్య చెప్పారు.

పోలి నాంచారమ్మకు ప్రత్యేక పూజలు



ప్రత్యేకాలంకారంలో నాంచారమ్మ

ఏర్పేడు: మండలంలోని కోబాక గ్రామంలో కొలువైన పోలి నాంచారమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం అమ్మవారికి వివిధ అభిషేకాలు నిర్వహించారు.

టాస్క్‌ఫోర్సు పోలీసులపై దాడి కేసులో మరో ఇద్దరు అరెస్టు

బుచ్చినాయుడుకండ్రిగ: వినాయక చవితి చందాల విషయమై పోలీసులపై దాడి చేసిన పద్మావతీపురం గ్రామానికి చెందిన మరో ఇద్దరిని మంగళవారం అరెస్టు చేసినట్లు ఎస్ఐ రామ్‌మోహన్ తెలిపారు. మండలంలోని పద్మావతీపురం గ్రామం వద్ద కొంతమంది యువకులు వినాయక చవితి చందాల కోసం గత ఆదివారం టాస్క్‌ఫోర్సు పోలీసులపై దాడి చేసిన సంగతి విదితమే. ఈ కేసులో సోమవారం 8 మందిని అరెస్టు చేశారు. కాగా మంగళవారం చందు, గురవయ్య అనే మరో ఇద్దరిని అరెస్టు చేసి శ్రీకాళహస్తి కోర్టుకు తరిలించినట్లు చెప్పారు. మరి కొందరిని అరెస్టు చేయవలసి ఉందన్నారు.

వరకట్న వేధింపులపై ఫిర్యాదు

ఏర్పేడు: వరకట్న వేధింపులపై మంగళవారం ఏర్పేడు పోలీసులకు ఫిర్యాదు అందింది. ఏఎస్ఐ విజయలక్ష్మి కథనం మేరకు... మండలంలోని ముసలిపేడు బీసీకాలనీకి చెందిన గుమ్మడి సుబ్బరామయ్య, పార్వతమ్మల పెద్దకుమారుడైన బత్తెయ్య (32)కు కేవీబీపురం మండలం గరణిమిట్ట గ్రామానికి చెందిన లలితాంబిక (25)తో 2010 ఫిబ్రవరిలో వివాహం జరిగింది. వీరికి హర్షిత(6) అనే కుమార్తె ఉంది. వీరి కాపురం 2013 వరకు సజావుగా సాగింది. అనంతరం మద్యానికి బానిసైన బత్తెయ్య అదనపు కట్నం కోసం తనను వేధిస్తున్నాడని లలితాంబిక ఏర్పేడు పోలీసులకు మంగళవారం ఫిర్యాదు చేసింది. పోలీసులు విచారణ చేపట్టనున్నారు.

ద్విచక్ర వాహనాలఢీ ఒకరికి తీవ్రగాయాలు

ఏర్పేడు: మండలంలోని చింతలపాళెం గ్రామానికి చెందిన శివయ్య(32),మణి (33) మంగళవారం ద్విచక్రవాహనంలో సమీపంలోని పల్లంగ్రామానికి వెళ్ళారు. తిరిగి వస్తూ ఏర్పేడు - వెంకటగిరి జాతీయ రహదారిపై రోడ్డు దాటుతుండగా వెంకటగిరివైపు ద్విచక్రవాహనంపై వెళుతున్న నరసింహమూర్తి (44) ఢీకొన్నాడు. దీంతో మణి తీవ్రంగా గాయపడ్డాడు. శివయ్య, నరసింహమూర్తికి స్వల్పగాయాలయ్యాయి. వీరిని తిరుపతి రుయాకు తరలించారు. ఏర్పేడు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బాల్య వివాహాలకు యత్నం

● అధికారుల విచారణ

కేవీబీపురం: మండలంలోని కోవనూరు దళితవాడలో బాల్య వివాహాలు జరిపిస్తున్నట్లు అధికారులకు ఫిర్యాదు అందింది. వారి కథనం మేరకు... కోవనూరు ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న ఓ బాలిక ఇటీవల పాఠశాలకు అర్ధాంతరంగా మానేసింది. ఆ బాలికకు బుధవారం వివాహం చేయనున్నట్లు అధికారులకు సమాచారం అందింది. అదే విధంగా ఇదే పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న మరో బాలికకు కూడా ఈ నెల 31న వివాహం చేయాలని నిర్ణయించారు.

ఆ బాలిక కూడా రెండు రోజులుగా పాఠశాలకు రాకుండా ఆగిపోయింది. ఈ ఘటనపై స్థానికులు ఫిర్యాదు చేయడంతో అధికారులు విచారణ చేపట్టారు.

ఉపాధి పనుల్లో బయటపడ్డ పానమట్టం

కేవీబీపురం: మండలంలోని కోటమంగాపురం గ్రామంలోని పాఠశాల ఆవరణంలో మంగళవారం ఉపాధి పనులు చేస్తుండగా ఓ శివలింగం అడుగుభాగం (పానమట్టం) బయట పడింది. గతంలో ఈ ప్రాంతంలో అగస్తీశ్వరాలయం, కోట ఉండేదని గ్రామస్థులు చెబుతున్నారు. కాలక్రమేణ ఆ కోట శిథిలావస్థకు చేరుకుంది. దాంతో పాటు అక్కడి ఆలయం కూడా శిథిలమైపోయిందన్నారు. ఈ పానమట్టం కూడా అగస్తీశ్వరాలయానికి సంబంధించిందే అయి ఉండవచ్చని వారు చెబుతున్నారు.



బయటపడిన పానమట్టం

ఇసుక తరలిస్తున్న 13 ట్రాక్టర్ల పట్టివేత

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలో అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న 13 ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్ఐ రామ్‌మోహన్ తెలిపారు. ఆలత్తూరు, శ్రీకాళహస్తి ప్రాంతాల నుంచి మంగళవారం 13 ట్రాక్టర్లు అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తుండగా పట్టుకున్నట్లు చెప్పారు. పట్టుబడిన ట్రాక్టర్లను తహసీల్దార్‌కు అప్పగిస్తున్నట్లు తెలిపారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



పనులను పర్యవేక్షిస్తున్న దాసాజీ

బుచ్చినాయుడుకండ్రిగ: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అమ్మా భగవాన్ సేవా ట్రస్టు సభ్యుడు వెంకటశ్రీనివాస్ దాసాజీ తెలిపారు. సమస్యల పరిష్కారానికి తమవంతు కృషి చేస్తామని తెలిపారు. మండలంలోని కారణిమిట్టలోని వీధుల్లో ఉన్న ముళ్లచెట్లును ట్రస్టు ఆధ్వర్యంలో ఎక్స్‌కవేటర్‌తో మంగళవారం శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో హ్యామనిటి కేర్ యువత రమణ, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఈ రోడ్డుపై నడిచేదెలా!

వరదయ్యపాళెం: వరదయ్యపాళెం-కాంబాకం రోడ్డు ఇటీవల కురుస్తున్న వర్షాలకు బురదమయంగా మారింది. దీంతో ఆ మార్గంలో ఎలా ప్రయాణించాలంటూ విచిత్రపురం, రామిరెడ్డిపాళెం, బీసీకాలనీ, కాంబాకం, దళితవాడ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుంతలమయంగా ఉన్న ఈ రోడ్డులో ఆపద సమయాల్లో సకాలంలో ఆసుపత్రికి చేరుకోలేక అవస్థలు పడుతున్నామన్నారు. అధికారులు స్పందించి ఈ రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.



బురదమయంగా ఉన్న కాంబాకం రోడ్డు



స్టాల్స్‌చూస్తున్న కమిషనర్ మహేష్

మహిళల ఆర్థికాభివృద్ధికి తోడ్పడాలి : కమిషనర్ మహేష్

మదనపల్లె టౌన్: మహిళలు తయారుచేసిన ఉత్పత్తులను కొనుగోలు చేసి వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పడాలనిమున్సిపల్ కమిషనర్ పీవీఎస్ మహేష్ పిలుపునిచ్చారు. రైతుబజార్‌లో ఏర్పాటు చేసిన మెప్మా బజార్‌ను ఆయన మంగళవారం పరిశీలించి మాట్లాడారు. మహిళలు తయారు చేసిన వస్తువులతో ప్రతి నెలా మూడో మంగళవారం ఉదయం 9 నుంచి సాయంత్రం 6 వరకు మెప్మా బజార్ వుంటుందన్నారు. కార్యక్రమంలో మెప్మా అధికారులు అబ్బాస్ అలీ, హరిప్రసాద్‌రెడ్డి, సీవోలు, ఆర్పీలు, సంఘమిత్రలు పాల్గొన్నారు.

ఉన్నత విద్య ప్రైవేటీకరణ వద్దు
బీటీ కళాశాల అధ్యాపకుల నిరసన



మదనపల్లె రూరల్: ఉన్నత విద్యను ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా బీటీ కళాశాల అధ్యాపకులు మంగళవారం భోజన విరామ సమయంలో అధ్యాపకులు నల్లబాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏపీటీఏ ఎస్వీయూ ఏరియా కార్యదర్శి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ ఏడవ వేతన సంఘం(యూజీసీ) సిఫార్సు లు వెంటనే అమలు చేయాలని కోరారు. ఏపీటీఏ యూనిట్ కార్యదర్శి నాగేంద్ర పాల్గొన్నారు.

అల్లుడిపై అత్తింటివారి దాడి

మదనపల్లె అర్బన్: భార్యను కాపురానికి తీసుకొచ్చేందుకు అత్తారింటికి వెళ్లిన ఓ అల్లుడిపై అత్తింటివారు దాడిచేసి గాయపరిచారు. బాధితుని కథనం మేరకు..మదనపల్లె పట్టణం చంద్రాకాలనీకి చెందిన విజయ్‌కుమార్ నాయక్(28)కు రెండునెలల కిందట పట్టణంలోని రామారావుకాలనీకి చెందిన ఆదిలక్ష్మితో వివాహమైంది. కాగా విజయ్ కుమార్ టెలికామ్ కో-ఆర్డినేటర్‌గా పనిచేస్తుండగా, ఆదిలక్ష్మి పుంగనూరులోని కస్తూర్బా గురుకుల పాఠశాల్లో టీచర్‌గా పని చేస్తున్నారు. కాగా శనివారం ఉదయం స్కూలుకు వెళ్లిన ఆదిలక్ష్మి ఆ సాయంత్రం భర్తకు చెప్పకుండా పుట్టింటికి వెళ్లింది. విషయం తెలుసుకుని భార్యను తీసుకొచ్చేందుకు అత్తారింటికి వెళ్లిన విజయ్‌కుమార్, అతని అత్తింటివారి మధ్య సోమవారం రాత్రి వాగ్వాదం చోటు చేసుకుంది. దీంతో ఆవేశానికి గురైన అత్తింటివారు అల్లుడిపై దాడిచేసి గాయపరిచారు. గమనించిన స్థానికులు బాధితుడిని 108లో ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈమేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు టూటౌన్ పోలీసులు తెలిపారు.

కట్నం వేధింపుల కేసు నమోదు

బి.కొత్తకోట: మండల కేంద్రంలోని పంజూరమ్మ వీధికి చెందిన నీరుగట్టి ధనశేఖర్‌పై కట్నం వేధింపుల కేసు నమోదు చేశామని ఎస్ఐ మల్లికార్జున తెలిపారు. ధనశేఖర్, రూపలకు 15ఏళ్ల క్రితం వివాహమైంది. వారికి ఒక కుమార్తె, ఒక కుమారుడు ఉన్నారు. కొన్ని రోజులుగా మరింత కట్నం కోసం తన భర్త వేధిస్తున్నాడని రూప ఫిర్యాదు చేసిందని, ఈ మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.

సినిమా గైడ్
మదనపల్లె

ఏఎస్ఆర్	: ఆనందో బ్రహ్మ
ఎంఎస్ఆర్	: జయ జానకి నాయక
సిద్ధార్థ	: ప్రతిక్షణం
మినీసిద్ధార్థ	: నేనే రాజు నేనే మంత్రి
శ్రీకృష్ణ	: నిన్ను కోరి
సాయిచిత్ర	: నేనే రాజు నేనే మంత్రి
రవి	: జయ జానకి నాయక
సునిల్	: ఫిదా
తంబళ్లపల్లె	
విజయ టాకీస్	: లై

బ్యాంకింగ్ రంగాన్ని నిర్వీర్యం చేసే చర్యలు విరమించుకోవాలి



ఎస్బీఐ ఎదుట బ్యాంకు ఉద్యోగుల నిరసన

మదనపల్లె టౌన్: బ్యాంకింగ్ రంగాన్ని నిర్వీర్యం చేసే చర్యలను ప్రభుత్వం వెంటను మానుకోవాలని డిమాండ్ చేస్తూ యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంకు యూనియన్ ధర్నా చేపట్టింది. స్థానిక ఎస్బీఐ మెయిన్ బ్రాంచ్ ఎందుట బ్యాంకుల ఉద్యోగుల నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ కార్పొరేట్ సంస్థల నిరర్థక ఆస్తుల రుణమాఫీ ప్రకటించడం ద్వారా బ్యాంకింగ్ వ్యవస్థ తీవ్రంగా దెబ్బతింటుందన్నారు. పార్లమెంటరీ కమిటీ ఏర్పాటు చేసి కార్పొరేట్ సంస్థలపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. దీర్ఘకాల పెండింగ్‌లో ఉన్న రుణాల రికవరీకి సరైన చర్యలు తీసుకోవాలని, ఎఫ్ఆర్‌డీఐ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని, ప్రభుత్వ రంగ బ్యాంకుల ప్రైవేటీకరణ చేసే విధానాలను మానుకోవాల నికోరారు. కార్యక్రమంలో ఎంవీ రాజు, ఎన్.బాలాజీభాస్కర్, జగదీష్, మంచూరి మారప్ప, సందీప్, శివాజీ, హరినాథ్, భానుప్రకాష్, మంజునాథ్, గోవింద్, వెంకటనారాయణ, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నా
ఎమ్మెల్యే దేశాయ్‌తిప్పారెడ్డి



మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

మదనపల్లె రూరల్: నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నానని ఎమ్మెల్యే దేశాయ్ తిప్పారెడ్డి అన్నారు. ఎమ్మెల్యేగా మూడేళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా స్థానిక దేశాయ్ ఫంక్షన్ హాల్లో ఆయనతో మదనపల్లె వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ మీట్ ది ప్రెస్ కార్యక్రమం మంగళవారం ఏర్పాటు చేసింది. నియోజకవర్గ అభివృద్ధి విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబును మూడు సార్లు కలిసానని, కాని విపక్ష ఎమ్మెల్యేలకు నిధులు కేటాయించకుండా ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని కాలరాసిందన్నారు. అసైన్‌మెంట్ కమిటీ, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ, అంగన్‌వాడీ సెల క్షన్ కమిటీల చైర్మన్ గా ఎమ్మెల్యేలను తొలగించడం, ఎసీడీపీ నిధులు కేటాయించకుండా విపక్ష ఎమ్మెల్యేలకు అధికారాలు లేకుండా చేశారన్నారు. మూడేళ్ల లో చిన్నచిన్న సమస్యలు పరిష్కరించానని సంతృప్తి వుందన్నారు. ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తున్నానన్నారు. మున్సిపల్ పారిశుధ్యం లో జరుగుతున్న అవినీతిని తాను ఆధారాలతో ప్రభుత్వా నికి ఫిర్యాదు చేస్తే, ఈ ప్రభుత్వం అక్రమార్కులను వెనకే సుకొస్తోందని ఆరోపించారు. మదన పల్లె బైపాస్‌రోడ్డులోని వంద ఎకరాల డీకేటీ భూములను భూ మాఫియా నుంచి కాపాడటంలో కృషి చేశానన్నారు.

ఆరోగ్యం, విద్యతోనే ఆర్థిక స్వావలంబన

మదనపల్లె రూరల్: మహిళలకు ఆరోగ్యం, విద్యతోనే ఆర్థిక స్వావలంబన చేకూరుతుందని ఎమ్మెల్యే దేశాయ్‌తిప్పారెడ్డి సూచించారు. స్థానిక ఇందిరా వార్డులో మంగళవారం నిర్వహించిన మెప్మా మహిళా సమాఖ్య సమావేశం ఆయన మాట్లాడారు. పావలా వడ్డీ పథకం అమలులో ప్రభుత్వం విఫలమవుతోందన్నారు. పక్కాఇళ్లు కేటాయించాలని మహిళలు కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ మహ్మద్‌రఫీ, మెప్మా పీఆర్‌పీ అబ్బాస్‌అలీఖాన్, సీవో మాధవి, వైఎస్‌ఆర్‌సీపీ కార్మిక విభాగం ఉపాధ్యక్షుడు షరీఫ్, నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

డ్రైవర్లపై అక్రమ సస్పెన్షన్ ఎత్తివేయాలి : ఎన్ఎంయూ



వన్‌డిపో కార్యాలయం ముందు ఎదుట ఎన్ఎంయూ నాయకుల నిరసన

మదనపల్లెటౌన్: అన్యాయంగా డ్రైవర్లపై విధించిన సస్పెన్షన్ ఎత్తివేయాలనిఎన్ఎంయూ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక ఆర్టీసీ వన్‌డిపో కార్యాలయం ఎదుట వారు మంగళవారం ధర్నా చేశారు. బస్సు డ్యామేజ్ అయిందని ముగ్గురు డ్రైవర్లపై ఏకపక్షంగా సస్పెన్షన్ చేయడం దారుణమని ఎన్ఎంయూ నాయకులు మండిపడ్డారు. సస్పెన్షన్ ఎత్తివేయని పక్షంలో జిల్లా స్థాయిలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రాధాకృష్ణ, వేణుగోపాల్, బాబ్జి, కేడీఎన్ రెడ్డి, వెంకటస్వామి, అమరనాథ్, శేఖర్, సీతారామయ్య, చలపతి, మస్తాన్, బావాజాన్ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్‌లో దళారీ వ్యవస్థను రద్దు చేయండి : రైతు సంఘం

మదనపల్లె టౌన్: మదనపల్లె వ్యవసాయ మార్కెట్‌లో దళారీ వ్యవస్థను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక మార్కెట్ కార్యాలయం ఎదుట ఏపీ రైతు సంఘం నాయకులు మంగళవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం నాయకుడు పీఎల్ నరసింహులు మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్‌లో ఏటా రూ.2400 కోట్లు రైతుల శ్రమను దోచుకుంటున్నారని ఆరోపించారు. ఉత్పత్తులను రైతుల నుంచి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. మార్కెట్ చట్టానికి విరుద్ధంగా నాలుగు శాతం కమిషన్‌కు బదులు మదనపల్లె మార్కెట్‌లో పదిశాతం వసూలు చేస్తున్నా అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపించారు. మార్క్‌ఫెడ్ ద్వారా రైతులకు రుణాలు మంజూరు చేయాలన్నారు. ధర్నాలో హైదర్‌ఖాన్, సాంబశివ, క్రిష్టప్ప, చంద్రశేఖర్, కుమార్, భాస్కర్, లక్ష్మీనారాయణ, రెడ్డెప్ప పాల్గొన్నారు.



ఏపీ రైతు సంఘం నాయకుల ధర్నా

లఘు చిత్రాలు చైతన్యవంతంగా ఉండాలి



లఘు చిత్ర నటులకు ప్రశంసాపత్రం అందజేస్తున్న సీఐ శ్రీనివాసులు

మదనపల్లె టౌన్: ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేలా లఘు చిత్రాలు నిర్మించాలని ట్రాఫిక్ సీఐ శ్రీనివాసులు సూచించారు. పట్టణానికి చెందిన ప్రజా చైతన్య స్రవంతి సంస్థ నిర్మించిన అతివేగం-యమపురికి మార్గం, అవినీతి-అధోగతి, అదే అధారం వంటి లఘు చిత్రాలను మంగళవారం ప్రదర్శించారు. ఇందులోని నటులకు జ్ఞాపిక, ప్రశంసా పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో గొల్లపూడి తిరుపతిరావు, డైరెక్టర్ సత్యనారాయణ, కెమెరామెన్ నారాయణరావు, సభ్యులు కృష్ణమూర్తి, మునిగోటి సుందరరామశర్మ, పఠాన్ ఖాదర్‌వలీ, రాజాఅశ్వత్థ, ముత్యాల విజయ్, శంభుప్రసాద్ పాల్గొన్నారు.

కోర్టుకు హాజరుకాకపోతే ఆస్తులు జప్తు



నోటీసును గోడకు అంటిస్తున్న పోలీసులు

మదనపల్లె అర్బన్: ప్రకటన వెలువడిన 30 రోజుల్లోపు నిందితుడు కోర్టు వాయిదాలకు హాజరుకాకపోతే కోర్టు ఆదేశాల మేరకు అతనికి సంబంధించిన ఆస్తులను జప్తు చేస్తామని టూటౌన్ ఎస్ఐ గంగిరెడ్డి హెచ్చరించారు. మదనపల్లె పట్టణం కమ్మవీధికి చెందిన అట్లూరి రమేష్(45)గతంలో ఓ మీ-సేవ కేంద్రం మేనేజరుగా 2004 మార్చి 22న వివిధ బిల్లుల నగదును ప్రభుత్వానికి జమచేయకుండా ఖర్చు చేశాడు. ఆ తరువాత పరారీలో ఉండటంతో, మీ-సేవ నిర్వాహకుడి ఫిర్యాదు మేరకు టూటౌన్ పోలీసులు కేసునమోదు చేశారు. అతనికి కోర్టు రిమాండు విధించింది. బెయిల్‌పై బయటకు వచ్చిన అతను కోర్టు వాయిదాలకు హాజరు కావడంలేదు. రెండునెలల తరువాత అతనికి కోర్టు అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. పోలీసుల కళ్లుగప్పి తప్పించుకుని తిరుగుతున్నాడు. ఇదిలావుండగా న్యాయస్థానం ఇటీవల నిందితుడిని నేరస్తుడిగా పరిగణిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని ఎస్ఐ పేర్కొన్నారు. ఈ మేరకు రమేష్ ఇంటికి టూటౌన్ పోలీసులు మంగళవారం వెళ్లి నోటీసును గోడకు అంటించారు.

కడుపునొప్పి భరించలేక రైతు ఆత్మహత్యాయత్నం

మదనపల్లె అర్బన్: కడుపునొప్పి భరించలేక పెద్దతిప్పసముద్రం మండలం మల్లెల పంచాయతీ పెద్దమేకలవారిపల్లెకు చెందిన రైతు బయారెడ్డి(50) ఆత్మహత్యకు యత్నానికి పాల్పడ్డారు. ఎన్ని ఆసుపత్రుల్లో చికిత్స చేయించినా కడుపునొప్పి నయం తగ్గలేదు. ఈక్రమంలో నొప్పి మంగళవారం తీవ్రం కావడంతో మనస్థాపం చెంది ఇంటిలోనే పురుగుల మందు తాగి అఘాయిత్యానికి పాల్పడ్డారు. దీంతో అకస్మాత్తుగా పడిపోవడంతో గమనించిన కుటుంబసభ్యులు 108లోమదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

ద్విచక్రవాహనాల ఢీ..ముగ్గురికి తీవ్ర గాయాలు

మదనపల్లె అర్బన్: రెండు ద్విచక్రవాహనాలు ఎదురెదురుగా వస్తూ ఢీకొనడంతో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. మదనపల్లె మండలం కొత్తపల్లె సమీపంలో సోమవారం రాత్రి ప్రమాదం జరిగింది. దేవళంవీధికి చెందిన షాన్ వాజ్, అతని స్నేహితుడు మధు, మరో ద్విచక్రవాహనదారుడు తీవ్రంగా గాయప డ్డారు. వీరిని స్థానికులు 108లో ప్రభుత్వాసుపత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన మరో ద్విచక్రవాహనదారుడి తిరుపతికి తీసుకెళ్లారు.

ముక్కంటి సేవలో ఐఈఎస్ అధికారి

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరుడిని మంగళవారం న్యూఢిల్లీకి చెందిన ఇండియన్ ఇంజనీరింగ్ అధికారి జుగల్ కిషోర్‌కుమార్ దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు.ఆర్ఐ సుబ్రహ్మణ్యం, ఏఎస్‌వో సనత్ , పీఆర్వో హరిబాబు యాదవ్ పాల్గొన్నారు.


ముక్కంటి దర్శనానికి విచ్చేసిన జుగల్ కిషోర్‌కుమార్

కరకట్టపై అక్రమ నిర్మాణాలు పట్టదా!


కరకట్టపై ఉన్న అక్రమ నిర్మాణాలు

శ్రీకాళహస్తి: స్వర్ణముఖి నది కరకట్ట ఆక్రమణకు గురవుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. శ్రీకాళహస్తి పట్టణ నడిబొడ్డున స్వర్ణముఖి నది ప్రవహిస్తున్న సంగతి తెలిసిందే. నదిలో ప్రవాహం ఎక్కువగా ఉన్న సమయంలో ఇళ్లపైకి వరద నీరు రాకుండా ఉండేందుకు గతంలో కరకట్ట నిర్మాణం చేపట్టారు. అయితే ఈ కరకట్ట నేడు ఆక్రమణకు గురవుతోంది. పొన్నాలమ్మగుడికి వెళ్లే నూతన వంతెన నుంచి రామసేతు వంతెన, ప్రాజెక్టు వీధికి వెళ్లే మార్గంలో ఉన్న కరకట్టను కొందరు ఆక్రమించుకుని నిర్మాణాలు చేపడుతున్నారు. ముఖ్యంగా రామసేతు వంతెన వద్ద స్వర్ణముఖి నది లోనికి వ్యర్థపదార్థాలు వేసి పూడ్చివేస్తున్నారు.అనంతరం ఆ స్థలాన్ని ఆక్రమించుకుని ఇళ్లు, దుకాణాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. తిరుపతి - శ్రీకాళహస్తి ప్రధాన రహదారి పక్కనే పట్టణ నడిబొడ్డున ఈ ఆక్రమణలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడంలేదు. దీంతో పోటీలు పడి కరకట్టను ఆక్రమించుకుంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారులు తక్షణం స్పందించి స్వర్ణముఖి నది కట్టపై ఉన్న ఆక్రమణలను తొలగించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

వినాయక చవితికి మట్టి ప్రతిమలనే వాడండి


ర్యాలీలో పాల్గొన్న పౌరసంక్షేమ సంస్థ సభ్యులు

శ్రీకాళహస్తి: వినాయక చవితి సందర్భంగా మట్టి వినాయక ప్రతిమలనే వాడాలని పౌరసంక్షేమ సంస్థ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. ఆ మేరకు సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రసాయనాలతో తయారు చేసే ప్రతిమలను వాడటం వలన పర్యావరణం కలుషితమవుతుందని చెప్పారు. కనుక ప్రతి ఒక్కరూ మట్టి వినాయక ప్రతిమలను వాడి కాలుష్యాన్ని అరికట్టాలని కోరారు. ఇందులో భాగంగానే తాము ఉచితంగా మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు విశ్వనాధం, చిన్న, తదితరులు పాల్గొన్నారు.

అధ్వానంగా గ్రామీణ రోడ్లు

శ్రీకాళహస్తి రూరల్: మండలంలోని గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే రోడ్లు అధ్వానంగా మారాయి. రెండు రోజుల క్రితం కురిసిన వర్షాలకు రోడ్లు దెబ్బతిన్నాయి. పలుచోట్ల రోడ్లపైనే వర్షపు నీరు నిల్వ చేరడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా తొండమనాడు, ముచ్చివోలు, వాగివేడు, శెనగలమిట్ట, వేడాం, వెంకటాపురం తదితర గ్రామాలకు వెళ్ళే మార్గాలు దుస్థితికి చేరాయి. అధికారులు స్పందించి ఈ మార్గాలలో కనీసం తాత్కాలిక మరమ్మతులైనా చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.


తొండమనాడు మార్గంలో నిలిచిన వర్షపునీరు

ఘనంగా మెగాస్టార్ జన్మదినం

శ్రీకాళహస్తి: ప్రముఖ సినీహీరో మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. శ్రీకాళహస్తి మండలంలోని రాచగున్నేరి వద్ద చిరంజీవి అభిమానులు కేక్ కట్‌చేసి పంచిపెట్టారు. చిరంజీవి ఇలాంటి జన్మదినాలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో దారా పాండు, మధు, భాస్కర్, చలపతి, రాజా, సురేష్, శివశంకర్, వినయ్, ఎల్లప్ప, అనిల్, సుధాకర్, చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.


వేడుకల్లో చిరంజీవి అభిమానులు

బొక్కిసంపాళెంలో శ్రమదానం

శ్రీకాళహస్తి: మండలంలోని బొక్కిసంపాళెం గ్రామంలో స్వచ్ఛభారత్ లో భాగంగా వన్నెకులక్షత్రియ యువజన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం శ్రమదానం చేశారు. గ్రామంలో పారిశుధ్యం అధ్వానంగా ఉండటంతో రోడ్డుకు ఇరువైపుల ఉన్న మట్టి, రాళ్ల తొలగించారు.గ్రామంలో పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని తొలగించారు.కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు మహేశ్వరరెడ్డి పాల్గొన్నారు.


రోడ్డు శుభ్రంచేస్తున్న యువత

దోబీ కార్మికుడిపై దాడి అమానుషం

శ్రీకాళహస్తి అర్బన్: దోబీ కార్మికుడిపై దాడి చేసి, అతడి ఇల్లు కూల్చివేయడం అమానుషమని ఆంధ్రప్రదేశ్ రజక సంఘాల ఐక్యవేదిక జిల్లా కార్యదర్శి మునికృష్ణ పేర్కొన్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోని కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ... అగ్రవర్ణాల ఆగడాలతో ఈ నెల 14న పెనుమూరు మండలం మన్యంపల్లెలో బాలయ్య అనే రజక కుటుంబం వీధిన పడిందని గుర్తు చేశారు. ఈ ఘటన జరిగి రోజులు గడుస్తున్నా బాధ్యులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు. దోబి కార్మికుడిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

ఎంఆర్ టీకాను సద్వినియోగం చేసుకోండి

శ్రీకాళహస్తి అర్బన్: పిల్లల్లో మిజిల్స్, రుబెల్లా నివారణకు ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న ఎంఆర్ టీకాను అందరూ సద్వినియోగం చేసుకోవాలని శ్రీకాళహస్తి పట్టణ ఆరోగ్యకేంద్రాల ఇన్‌ఛార్జి వైద్యాధికారిణి మృదుల పిలుపునిచ్చారు. పట్టణంలోని ప్రాజెక్టు వీధి అంగన్‌వాడీకేంద్రంలో మంగళవారం ఎంఆర్ టీకాలు వేసే కార్యక్రమాన్ని ఆమె పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 9 నెలల నుంచి 15 ఏళ్ల లోపు పిల్లలందరూ తప్పక ఈ టీకాలు వేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ ఆర్గనైజర్ సుజాత, వైద్య సిబ్బంది విజయ, గుణభూషణ, గంగమ్మ, ఆరోగ్యకార్యకర్తలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.


చిన్నారికి టీకా వేస్తున్న సిబ్బంది

వాహనం ఢీకొని ఆవుకు గాయాలు

శ్రీకాళహస్తి అర్బన్: గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ ఆవు తీవ్రంగా గాయపడిన ఘటన మంగళవారం శ్రీకాళహస్తి పట్టణంలోని అగ్నిమాపక కార్యాలయం ఎదుట చోటు చేసుకుంది. గుర్తు తెలియని ద్విచక్ర వాహనదారుడు రోడ్డు పక్కన ఉన్న ఆవును ఢీకొని వెళ్లిపోయాడు. దీంతో గాయపడిన ఆవు విషయాన్ని స్థానికులు శ్రీకాళహస్తీశ్వరాలయ అధికారులకు తెలిపారు. ఆలయ గోశాల నిర్వాహకులు ఆవును గోశాలకు తీసుకెళ్లినట్లు స్థానికులు తెలిపారు.

గురువులకు ఘన సన్మానం


సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు

శ్రీకాళహస్తి రూరల్: మండలంలోని తొండమనాడు జడ్పీ ఉన్నత పాఠశాల నుంచి బదిలీపై వెళుతున్న 8మంది ఉపాధ్యాయులను మంగళవారం ఘనంగా సన్మానించారు. సన్మానం పొందినవారిలో మునిలక్ష్మి, రోహిణి, సరస్వతి, విజయభాస్కర్‌రెడ్డి, కుమార మోహన్ రావు, పద్మావతి, హేమలత, మునిపరశురాం ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో భువనేశ్వరి పాల్గొన్నారు. కాగా, పూర్వ విద్యార్థిని జ్యోత్స్న, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యంల ఆర్థిక సాయంతో 250 మంది విద్యార్థులకు టైలు,బెల్టులు, బ్యాడ్జీలు అందించారు. అలాగే గ్రామానికి చెందిన వినాయక యూత్ అసోసియేషన్ వారు రూ.3 వేల విలువైన గార్డెనింగ్ పరికరాలను అందజేశారు. అదే విధంగా గ్రామంలోని ప్రాథమిక పాఠశాల నుంచి బదిలీపై వెళుతున్న రమణ, రాధిక, రమ అనే ఉపాధ్యాయులను ఎంఈవో భువనేశ్వరి సన్మానించారు.ఈ కార్యక్రమాల్లో హెచ్ ఎం పురుషోత్తంరాజు, సీఆర్పీలు, ఎస్ఎంసీ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.




యోగాలో గణేష్ ప్రతిభ

శ్రీకాళహస్తి: పట్టణంలోని రాయలసీమ జూనియర్ కళాశాలలో సీనియర్ ఇంటర్మీడియట్ చదువుతున్న వి.గణేష్ యోగాలో ప్రతిభ కనబరచి జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి సాధించాడు. యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో తిరుపతిలో ఈ పోటీలు జరిగాయి. ప్రతిభ కనబరచిన గణేష్‌ను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా అతడిని కళాశాల నిర్వాహకులు అభినందించారు.

కాంగ్రెస్ నేత గురవయ్య మృతి

శ్రీకాళహస్తి: మండలంలోని ముచ్చివోలుకు చెందిన కాంగ్రెస్‌పార్టీ జిల్లా నేత కోగిల గురవయ్య (65) మంగళవారం ఆకస్మికంగా మృతి చెందారు. పలువురు కాంగ్రెస్ నాయకులు గురవయ్య మృతదేహానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి బత్తెయ్య నాయుడు, చెంగల్రాయులు, నాగరాజు నాయుడు, రవికుమార్, విజయశేఖర్, వెంకటశ్వర యాదవ్, తదితరులు పాల్గొన్నారు.


గురవయ్య (పాతచిత్రం)

రేపు కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

శ్రీకాళహస్తి: పురపాలకసంఘ పరిధిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకున్న వారికి గురువారం పురపాలక సంఘ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్టు ఇన్‌ఛార్జి కమిషనర్ రవీంద్రరెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

సినిమా గైడ్

శ్రీకాళహస్తి

సాయిరాం	: లై
బలరాం	: గౌతమ్‌నందా
శ్రీనివాస	: ఫిదా
విజయలక్ష్మి	: నేనే రాజు నేనే మంత్రి
ఆర్.ఆర్	: ధర్టీగేమ్
రామచంద్ర	: జయ జానకీ నాయక

'మెప్మా బజారు'ను సద్వినియోగం చేసుకోండి

శ్రీకాళహస్తి: మెప్మా బజారును సద్వినియోగం చేసుకోవాలని పురపాలక సంఘ వైస్‌చైర్మన్ పార్థసారథి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఆయన శ్రీకాళహస్తి పురపాలక సంఘ పరిధిలో మెప్మా సభ్యులు చేసిన వస్తువులతో ఏర్పాటు చేసిన మెప్మా బజారును పురపాలక సంఘ కార్యాలయ ఆవరణంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్థసారథి మాట్లాడుతూ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో మహిళా సంఘాలు రుణాలు పొంది, ఆర్థిక స్వావలంబన సాధిస్తున్నారని చెప్పారు.

మెప్మా సభ్యులు కలంకారీ, జరీ చీరలు, గాజులతో పాటు వివిధ రకాల వస్తువులను చక్కగా తయారు చేశారన్నారు. ఆ వస్తువులను మెప్మా బజారు ద్వారా విక్రయించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి కమిషనర్ రవీంద్రరెడ్డి, మెప్మా సీఎంఎం ప్రమీల, దివాకర్, కౌన్సిలర్లు సుప్రజ, బషీర్, విజయకుమార్, గురు నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.


మెప్మా బజారులోని వస్తువులను పరిశీలిస్తున్న పార్థసారథి, కౌన్సిలర్లు

యోగాలో పీలేరు విద్యార్థుల ప్రతిభ

పీలేరు: జిల్లా యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో తిరుపతిలో నిర్వహించిన జిల్లా స్థాయి ఛాంపియన్‌షిప్ పోటీల్లో పీలేరు కోటపల్లె బీసీ బాలుర వసతిగృహం, వీఎస్ఎన్ సిద్ధార్థ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపారని యోగా అసోసియేషన్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు నాయుడు తెలిపారు.విద్యార్థులు రామ్మోహన్, రెడ్డిశేఖర్, యేసేపు వివిధ విభాగాల్లో ప్రతిభను ప్రదర్శించి విజేతలుగా నిలిచారన్నారు.


పతిభ చాటిన విద్యార్థులతో శ్రీనివాసులునాయుడు

ప్రిన్సిపాల్ వైఖరికి నిరసనగా ధర్నా

పీలేరు : స్థానిక ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు వైఖరికి నిరసనగా కళాశాల సిబ్బంది మంగళవారం ధర్నాకు దిగారు. ప్రిన్సిపాల్ సిబ్బందిని వేధిస్తున్నారని ఆరోపిస్తూ కళాశాల ఎదురుగా పీలేరు -తిరుపతి రహదారిపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బంది మాట్లాడుతూ... కళాశాలలో విధుల పరంగా ప్రిన్సిపాల్ తీవ్ర ఒత్తిడికి గురిచేస్తున్నారని వాపోయారు. విద్యార్థుల చేత కళాశాల ఆవరణంలో పనులు చేయిస్తున్నారన్నారు. విద్యార్థులు, సిబ్బంది రాస్తారోకో చేయడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది.ఎస్ఐ సుధాకర్‌రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని విద్యార్థులకు సర్దిచెప్పి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. ఈ విషయమై ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాలలో ఎవరిపని వారు చేసుకోవాలని సూచించామని, ఎవరినీ ఇబ్బంది పెట్టలేదని వివరించారు. సక్రమంగా విధులు నిర్వహించాలని సిబ్బందికి గట్టిగా చెప్పడంతో విద్యార్థులను ఉసిగొలిపి రోడ్డెక్కడం బాధాకరమన్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు నివేదిస్తామని తెలిపారు.


నిరసన కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, సిబ్బంది

మేలు జాతి పశుసంతతిని అభివృద్ధి చేస్తాం

భాకరాపేట: అధిక పాల దిగుబడిని ఇచ్చే మేలు జాతి పశుసంతతిని అభివృద్ధి చేయడమే పీటీపీ లక్ష్యమని జిల్లా పశు సంవర్ధకశాఖ జేడీ వెంకట్రావు అన్నారు. మంగళవారం చిన్నగొట్టిగల్లు మండలం దిగవూరు పంచాయతీ మట్లివారిపల్లెలో జెర్సీ సంకరజాతి పేయదూడల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నామినేటెడ్ గర్భదారణ ద్వారా పుట్టిన అధిక జన్యు సామర్థ్యం గల సంకర జాతి కోడెదూడలను గుర్తించి కోడెల పెంపక కేంద్రానికి పంపిస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఛైర్మన్ తిరుమలనాధ్, పీటీపీ ఉపసంచాలకుడు హనీఫ్, సీఈవో గోవిందయ్య, రీజనల్ కో-ఆర్డినేటర్ జయకిషోర్, వైద్యులు నాగశిల్ప, సతీష్, ఆదిత్య, గోపాలమిత్రలు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న వెంకట్రావు

రేపు మట్టి గణపతి విగ్రహాల పంపిణీ

పీలేరు : మల్లారపు రవిప్రకాష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం గణపతి మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు సంఘం ప్రధాన కార్యదర్శి నఫీస్ తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపు మేరకు మట్టి విగ్రహాల పంపిణీకి సమాయత్తం అయినట్లు, స్థానిక పంచాయతీ మిట్ట ప్రాంతంలో ఈ విగ్రహాలను పంపిణీ చేయనున్నట్లు వివరించారు. కాలుష్యాన్ని నివారించేందుకు ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలతో వినాయకచవితి జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సుభాష్, వెంకటరెడ్డి, మోదీన్‌బాషా, తదితరులు పాల్గొన్నారు.

పీఎంపీల జీవితాల్లో వెలుగు నింపిన సీఎం

పీలేరు/కలికిరి : ఆర్ఎంపీ, పీఎంపీలకు చట్టబద్ధత కల్పించడం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు పీఎంపీల జీవితాల్లో వెలుగు నింపారని పీలేరు డివిజన్ పీఎంపీల సంఘం అధ్యక్షుడు సురేష్‌బాబు, పీడబ్ల్యూప అధ్యక్షుడు రామ్మోహన్ అన్నారు. మంగళవారం పీలేరు, కలికిరిలలో జరిగిన సమావేశాల్లో నాయకులు మాట్లాడుతూ 40 సంవత్సరాలుగా ఆర్ఎంపీలు, పీఎంపీలు చట్టబద్ధత కోసం సాగించిన పోరాటం ఎట్టకేలకు ఫలించిందన్నారు. తమ సేవలను గుర్తిస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసినందుకు ముఖ్యమంత్రికి, వైద్య ఆరోగ్యశాఖా మంత్రి శ్రీనివాసులుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశాల్లో యూనియన్ నాయకులు ఆదినారాయణ, చలపతి, మస్తాన్, కృష్ణమూర్తి, హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో పాల్గొన్న సురేష్‌బాబు తదితరులు

పిల్లలకు టీకాలు విధిగా వేయాలి

కేవీపల్లె: చిన్న పిల్లలు, గర్భిణులకు ప్రతినెలా టీకాలు క్రమం తప్పకుండా వేయాలని గర్నిమిట్ట పీహెచ్‌సీ వైద్యాధికారిణి లక్ష్మీనరసమ్మ సిబ్బందికి సూచించారు. మంగళవారం ఆమె ఔట్‌రీచ్‌లో టీకాలు వేసే కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏఎన్ఎంలు ఆశావర్కర్ల సాయంతో క్రమం తప్పకుండా టీకాలు వేయాలన్నారు. గ్రామాల్లో పర్యటించి సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఆమెతోపాటు సూపర్‌వైజర్లు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

1న మిలియం మార్చ్

భాకరాపేట: సీపీఎస్ విధానానికి వ్యతిరేకంగా సెప్టెంబరు 1న విజయవాడలో జరిగే మిలియం మార్చ్‌ను విజయవంతం చేయాలని ఎంఈవో సత్యనారాయణ తెలిపారు. మంగళవారం చిన్నగొట్టిగల్లు ఎమ్మార్సీ కార్యాలయం వద్ద మిలియం మార్చ్ గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలన్నారు. సీపీఎస్ జిల్లా కోశాధికారి లక్ష్మీనారాయణ, మండల అధ్యక్షుడు నాగార్జునబాబు, షానవాజ్, తదితరులు పాల్గొన్నారు.

ఆలయానికి గేటు వితరణ

కలికిరి : మండలంలోని గుండ్లూరు గ్రామంలో ఉన్న చెన్నకేశవస్వామి ఆలయానికి దాతలు సురేష్, కళావతి దంపతులు రూ. 10 వేల విలువ చేసే గేటును వితరణగా అందజేశారు. మంగళవారం ఆలయంలో ఈ గేటును ఏర్పాటు చేసి, అర్చకుడు వెంకటశాస్త్రి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం అందజేశారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు శ్రీనివాసులు, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.


గేటు వితరణగా ఇచ్చిన దాతలతో భక్తులు

ఘనంగా 'సంకల్ప దీక్ష' ప్రతిజ్ఞ

కలకడ : కలకడ, బాలయ్యగారిపల్లె పంచాయతీ కార్యాలయాల్లో ఈవోపీఆర్ఆర్‌డీ నారాయణ ఆధ్వర్యంలో మంగళవారం సంకల్పదీక్ష ప్రతిజ్ఞ చేశారు. నవభారత్ మంతన్ ఉద్యమంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచX రామయ్య, జేఎస్పీ నాయకుడు జిలానీబాషా, ఏపీఎం ఖిజ్జర్, పంచాయతీ కార్యదర్శులు లీలాకృష్ణ, నందిని, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

ఉలవల కోసం రైతుల ధర్నా

పీలేరు : పట్టణంలోని మార్కెట్ యార్డు ఎదుట ఉలవల కోసం మంగళవారం రైతులు ధర్నా నిర్వహించారు. ప్రతి రైతుకు పాతిక కిలోలు చొప్పున ఉలవలు పంపిణీ చేయాలని, పది కిలోలు మాత్రమే ఇవ్వడం తగదని ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు అరగంట పాటు ఆందోళన చేపట్టారు. ఉన్నతాధికారుల ఆదేశానుసారం ప్రతి రైతుకు పది కిలోలు చొప్పున ఇస్తున్నామని అధికారులు సర్దిచెప్పినప్పటికీ రైతులు శాంతించకపోవడంతో ఉత్కంఠ నెలకొంది. సమాచారం అందుకున్న పీలేరు, భాకరాపేట, ఎర్రావారిపాళెం ఎస్ఐలు సుధాకర్‌రెడ్డి, శ్రీనివాసులు, గోపి యార్డు వద్దకు చేరుకున్నారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని చెప్పడంతో రైతులు ధర్నాను విరమించారు.


రైతులతో మాట్లాడుతున్న ఎస్ఐ

అంగన్‌వాడీ కేంద్రాలకు పాత్రల పంపిణీ


పాత్రలు అందజేస్తున్న సురేంద్రారెడ్డి

పీలేరు: మండలంలోని బాలంవారిపల్లె పంచాయతీ పరిధిలో ఉన్న మూడు అంగన్‌వాడీ కేంద్రాలకు మంజూరైన గ్యాస్ సిలిండర్లు, స్టౌలు, వంట సామగ్రిలను సర్పంచX సురేంద్రారెడ్డి పంపిణీ చేశారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమాల్లో ఎంపీడీవో వసుంధర అంగన్‌వాడీ కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

రుణమేళాకు భారీ స్పందన

ఎర్రావారిపాళెం: రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, కాపు కార్పొరేషన్ల ద్వారా అందిస్తున్న రుణాల ఇంటర్వ్యూలకు మంగళవారం అధిక సంఖ్యలో అభ్యర్థులు హాజరయ్యారు. మండల కేంద్రంలో మండల స్థాయి అధికారులు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో మురళి, బ్యాంకు మేనేజర్లు చెంగల్రావు పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాలు మంజూరు చేయండి

కలికిరి: ఎన్టీఆర్ పక్కా గృహ నిర్మాణ పథకం ద్వారా మంజూరైన పక్కా గృహాలకు పట్టాలు మంజూరు చేయాలని మండలంలోని అద్దంవారిపల్లె, ఎర్రదొడ్డిపల్లె పంచాయతీల లబ్ధిదారులు కోరుతున్నారు. స్థలాలకు పట్టాలు జారీ చేయకపోవడంతో ఇళ్ల నిర్మాణం చేపట్టలేకపోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు.



అంతర్జాతీయ ప్రమాదకర క్రీడ బ్లూవేల్‌తో ఎందరో యువత ప్రాణాలను బలిగొన్న తీరును వ్యక్తీకరిస్తూ కలికిరి సైనిక స్కూల్ ఆర్ట్ టీచర్ శ్రీరాములు గీసిన కార్టూన్.
- కలికిరి

సినిమా గైడ్

షకూర్	లై
ఎస్వీ మహల్	నక్షత్రం
ఎస్వీ డీలక్స్	నేనే రాజు నేనే మంత్రి
అజంతా	జయ జానకి నాయక

విద్యార్థులకు ప్రత్యేక బస్సులు నడపాలి

పీలేరు : పట్టణంలోని వివిధ విద్యాలయాల్లో చదువుతున్న విద్యార్థుల సౌకర్యార్థంగా ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులు నడపాలని నవసమాజ ఫెడరేషన్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు నగేష్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విద్యార్థుల సమస్యలపై ఎన్ఎస్ఎఫ్ కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాలయాల పనివేళల్లో తగిన బస్సులు లేకపోవడంతో విద్యార్థులు అవస్థలకు గురవుతున్నారన్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో విద్యార్థులకు అనుగుణంగా బస్సులను నడపాలని కోరారు. ఆర్టీసీ అధికారులు సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు. ఈ సమావేశంలో ఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నాగార్జున, సురేష్‌నాయక్, నాగేంద్ర, నవీన్, తదితరులు పాల్గొన్నారు.


కరపత్రాలు విడుదల చేస్తున్న నాయకులు

శ్రీసాగుతో అధిక దిగుబడులు

పీలేరు : శ్రీసాగు విధానంలో తక్కువ నీటితో ఎక్కువ దిగుబడులు సాధించవచ్చని ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ దొరసాని అన్నారు. మంగళవారం పీలేరు మండలం దొడ్డిపల్లె గ్రామంలో ఆత్మ పీడీ పర్యటించి రైతు వాసుదేవరెడ్డి శ్రీసాగు విధానంలో సాగు చేసిన వరిపంటను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులను అడిగి శ్రీసాగు విధానంలో పొందుతున్న ప్రయోజనాలు, సమస్యలను తెలుసు కున్నారు. ఈ విధానం ద్వారా పంటలపై చీడపీడల ప్రభావాన్ని తగ్గించవచ్చునని, పెట్టుబడి కూడా తగ్గుతుందన్నారు. అనంతరం బాలంవారిపల్లెలోని రైతు వెంకటరమణారెడ్డి మామిడి తోటలో అంతరపంటగా సాగు చేసిన వేరుశనగ పంటను పరిశీలించారు.కార్యక్రమంలో ఆత్మ బీటీఎం జ్యోత్స్నకుమారి, ఏటీఎం నరేష్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.


వరిపంటను పరిశీలిస్తున్న దొరసాని తదితరులు

మూతపడ్డ బ్యాంకులు

నగరి: నగరిలో మంగళవారం బ్యాంకులు మూతపడడంతో ఖాతాదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దేశవ్యాప్త బ్యాంకు ఉద్యోగుల సమ్మెలో భాగంగా బ్యాంకులు మూతపడ్డాయి. పట్టణంలోని ఎస్‌బీఐ, ఆంధ్రాబ్యాంకు, ఇండియన్‌ బ్యాంకు, కెనరా బ్యాంకు, సెంట్రల్ బ్యాంకులన్నీ మూతపడ్డాయి.



సబ్సిడీ రుణాలకు ఇంటర్వ్యూలు



దరఖాస్తులు పరిశీలిస్తున్న అధికారులు

నాగలాపురం: ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనార్టీ కార్పొరేషన్లకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూలు జరిగాయి. ఎస్బీఐ, సప్తగిరి గ్రామీణబ్యాంకు అధికారులు నిర్వహించిన ఈ ఇంటర్వ్యూలకు బీసీకార్పొరేషన్‌ రుణాలకు 26 మంది, ఎస్సీ కార్పొరేషన్‌ కు 44 మంది, ఎస్టీ రుణాలకు ముగ్గురు, మైనారిటీకి నలుగురు, కాపు రుణాలకు ఆరుగురు హాజరయ్యారు. అలాగే సప్తగిరి గ్రామీణబ్యాంకుకు సంబంధించి బీసీ రుణాలకు 13 మంది, ఎస్సీకి 23 మంది, ఎస్టీకి 63 మంది, మైనారిటీకి 7గురు, కాపు రుణాలకు 7గురు హాజరయ్యారు. ఎంపీపీ కల్పన, ఎంపీడీవో కలీల్‌సాహెబ్, ఈవో ఆర్డీ లక్ష్మీపతి దరఖాస్తులను పరిశీలించారు. అర్హులకు రుణాలను అందిస్తామన్నారు.

విద్యార్థినికి ఆర్థిక సాయం



ఆర్థికసాయం అందిస్తున్న చిరంజీవి

నిండ్ర: మండల కేంద్రం నిండ్ర ఉన్నత పాఠశాలకు చెందిన జ్యోతి ట్రిపుల్ ఐటీలో ప్రవేశం పొందడంతో జిల్లా యానాది సంఘం ఆర్థిక సాయం అందించింది. ఈ సందర్భంగా సంఘ నాయకుడు చిరంజీవి మాట్లాడుతూ జిల్లాలో యానాది విద్యార్థుల అభివృద్ధి కోసం సంఘం కృషి చేస్తుందని, విద్యార్థి విద్యాభ్యాసం పూర్తయ్యే వరకు దాతల సాయం అందేలా కృషి చేస్తామన్నారు. అదే విధంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు జ్యోతికి ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో యానాది సంఘ నాయకులు మునిరత్నం, రాము, హెచ్‌ఎం మనోహరమ్మ, భార్గవి పాల్గొన్నారు.

అన్నదానం

నగరి: పోలీస్ టెన్నిస్ పోటీల్లో సెంట్రల్ బ్రాంచి డీఎస్పీ రామ్‌కుమార్ స్వర్ణ పతకం సాధించినందుకు మంగళవారం నగరి పోలీసుల ఆధ్వర్యంలో అన్నదానం జరిగింది. లాస్ ఏంజెల్స్‌లో జరిగిన పోలీసు టెన్నిస్ డబుల్స్ విభాగంలో స్వర్ణ పతకం సాధించడంపై ఎస్ఐ వెంకటేశ్వర్లు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

రేపు ఇంటర్వ్యూలు

నగరి: రుణాల కొరకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు నగరి మున్సిపల్ కార్యాలయంలో ఈనెల 24న ఇంటర్వ్యూలకు హాజరు కావాలని కమిషనర్ వెంకటేశ్వర్లు కోరారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ రుణాల కొరకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఇంటర్వ్యూకు హాజరు కావాలని కమిషనర్ కోరారు.

పక్కదారి పట్టిన ఏటి ఇసుక!

పక్క పొలం రైతు ఫిర్యాదుతో స్పందించిన అధికారులు



సత్యవేడు: సత్యవేడు మండల పరిధిలోని రేపల్లెవాడ సమీపంలో ఏటి ఇసుకను ఓ రైతు విక్రయిస్తుండగా పక్క పొలం రైతు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశాడు. ఏటి పోరంబోకును ఆక్రమించుకుని సాగు చేస్తున్న ఓ రైతు కొద్ది రోజుల క్రితం ఎక్స్‌కవేటర్ బావి తవ్వకం చేపట్టాడు. అక్కడ ఇసుక అధికంగా ఉన్నట్టు గుర్తించిన ఆయన సమీపంలోని రాజగోపాలపురం ట్రాక్టర్ యజమానులకు సమాచారం ఇచ్చాడు. దీంతో ఇసుక అక్రమ రవాణా ప్రారంభమైంది. రోజుకి 10 ట్రాక్టర్లకు తగ్గకుండా విక్రయిస్తున్నట్టు తెలిసింది. దీంతో తన పొలం కోతకు గురయ్యే ప్రమాదం ఉందని ఆ రైతు వాపోతున్నాడు. దీనిపై రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశాడు. ఏఆర్ఐ సదయయ్య, హెడ్‌కానిస్టేబుల్ షణ్ముగం తమ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని ఇసుక తరలిస్తున్న ఆరు ట్రాక్టర్లను అదుపులోకి తీసుకున్నారు. అప్పటికే మరో నాలుగు ట్రాక్టర్లు అక్కడ నుంచి వెళ్లినట్టు గుర్తించారు. ఆ ఇసుకను రోడ్డు పనులకు వినియోగిస్తున్నామని ఓ సర్పంచ్‌ బంధువులు పేర్కొనడం గమనార్హం. అయితే ఇక్కడినుంచి తరలించిన ఇసుకను వరదయ్యపాళ్యం మండలం అంబికాపురం మీదుగా రాజగోపాలపురంలో డంప్‌చేసి రాత్రికి రాత్రే వేరే ప్రాంతాలకు తరలిస్తున్నట్టు వరదయ్యపాళ్యం పోలీస్‌స్టేషన్‌ లో సంబంధిత రైతు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని తెలిసింది. ఈ సంఘటనపై మరిన్ని వివరాల కోసం ప్రయత్నించినా సంబంధిత అధికారులు అందుబాటులోకి రాలేదు.

ఉజ్వల భవిష్యత్తుకు పరితపించండి



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న గిరిజ

పుత్తూరు రూరల్: విద్యార్థి దశలో ప్రతి విద్యార్థి తమ ఉజ్వల భవిష్యత్తు కోసం పరితపించాలని పుత్తూరు సీఐ ఇన్‌ చార్జి గిరిజ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని శ్రీ వెంకటేశ పెరుమాళ్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు ర్యాగింగ్ నిర్మూలన అవగాహన సదస్సులో ఆమె ప్రసంగించారు. ర్యాగింగ్ క్షణికానందం కలిగిస్తుందని అదే సమయంలో తమ విలువైన జీవిత నాశనమవుతుందని చెప్పారు. తల్లిదండ్రుల ఆశయాలకు విరుద్ధంగా నడుచుకోవడం మంచి పద్ధతి కాదని హితవు పలికారు. కళాశాల ప్రిన్సిపాల్ నవీన్‌ కిలారి మాట్లాడుతూ విద్యార్థి దశలో తాము క్రమశిక్షణ కలిగి భవిష్యత్‌ ప్రణాళికాబద్ధంగా చదువుకుని ఉన్నత స్థితికి చేరుకున్నట్టు వివరించారు. కళాశాలలో వసతి గృహాల్లో ప్రయాణించే మార్గంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు నిత్యం ప్రతి విద్యార్థి నడవడికను రికార్డు చేస్తుందని వివరించారు. అలాగే కళాశాల యాంటీ ర్యాగింగ్ కమిటీ నిత్యం విద్యార్థులను పరిశీలిస్తోందని నడవడికలో తేడా కనిపిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎస్ఐ హనుమంతప్ప 1997లో రూపొందించిన ఏపీ ర్యాగింగ్ నియంత్రణ చట్టాన్ని వివరించారు. ఈ సదస్సులో ఎస్ఐ హనుమంతప్ప, వైస్ ప్రిన్సిపాల్ మధురాంతకం, ఎన్‌ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ప్రకాష్‌బాబు, డిప్లమా వైస్ ప్రిన్సిపాల్ జీలాన్‌ పాల్గొన్నారు.

జోరుగా వినాయక విగ్రహాల విక్రయాలు





విక్రయానికి సిద్ధంగా ఉన్న వివిధ రకాల బొజ్జగణపయ్య విగ్రహాలు

పిచ్చాటూరు: ఈ నెల 25 తేదీ శుక్రవారం వినాయక చవితిని పురస్కరించుకుని పిచ్చాటూరు పట్టణంలో వినాయక విగ్రహాల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. పలు ప్రాంతాల నుంచి వ్యాపారులు విగ్రహాలను ఇక్కడికి తీసుకొచ్చి విక్రయిస్తున్నారు. కొందరు చెన్నై, పాండిచ్చేరిలనుంచి ముడి సరకులు తీసుకొచ్చి ఇక్కడే తయారు చేసి విక్రయిస్తున్నారు. రెండు అడుగుల విగ్రహాలు నుంచి 15 అడుగుల విగ్రహాలను విక్రయిస్తున్నారు. ఈ సందర్భంగా త్యాగరాజు అనే వ్యాపారి మాట్లాడుతూ... ఇప్పటి వరకు రూ.10 లక్షల వెచ్చించి ముడిసరకు తీసుకువచ్చానని, ఇంకా రూ.2లక్షల సరకు మిగిలి ఉందని చెప్పారు. తమ వద్ద రూ.5 వేలనుంచి రూ.20 వేల వరకు విగ్రహాలు ఉన్నాయన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న అధ్యాపకులు

వేతన సవరణను అమలు చేయాలంటూ అధ్యాపకుల నిరసన

నగరి: కేంద్రప్రభుత్వ ఉద్యోగులకు ప్రకటించిన 7వ వేతన సవరణలను యూనివర్సిటీ డిగ్రీ కళాశాలకు కూడా అమలు చేయాలని నగరి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రాజేంద్రనాయుడు డిమాండ్ చేశారు. నగరి డిగ్రీ కాలేజీ వద్ద మంగళవారం కాలేజీ అధ్యాపకులు నల్లబ్యాడ్జీలతో తమ నిరసనను తెలియజేశారు. ఆలిండియా ఫెడరేషన్‌ ఆఫ్ యూనివర్సిటీ అండ్ కాలేజీ టీచర్స్ ఆర్గనైజేషన్‌ పిలుపు మేరకు 7వ వేతన సవరణలను వెంటనే అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆనందరెడ్డి, వేణుగోపాల్, శివశంకర్, నరసింహులు, మునెయ్య పాల్గొన్నారు.

కార్పొరేషన్‌ రుణాలకు నేడు ఇంటర్వ్యూలు

పిచ్చాటూరు: మండల పరిషత్‌ కార్యాలయంలో ఈనెల 21న జరగాల్సిన కార్పొరేషన్‌ రుణాలు ఇంటర్వ్యూలు బ్యాంకు సిబ్బంది సమ్మెతో వాయిదా పడ్డాయి. వాటిని ఈనెల 23న బుధవారం ఉదయం 10 గంటలనుంచి నిర్వహిస్తామని ఎంపీడీవో ఉషాసుందరి తెలిపారు.

నిండ్ర: ఎంపీడీవో కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనారిటీ కార్పొరేషన్‌ ఇంటర్వ్యూలు ఎంపీడీవో కార్యాలయంలో జరుగుతాయని ఇన్‌ చార్జి ఎంపీడీవో సతీష్ చెప్పారు.

విజయపురం: ఉదయం 11 గంటలకు ఎంపీడీవో కార్యాలయంలో కార్పొరేషన్‌ రుణాలకు ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో బాలగణేష్ తెలిపారు. దరఖాస్తు చేసుకున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ అభ్యర్థులు హాజరు కావాలని కోరారు.

● ఉద్యోగ మేళా

శ్రీసిటీలో ఉద్యోగాల కోసం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మేళా జరుగనుంది. పదో తరగతి పాస్/ ఫెయిల్ అయిన 18-32 మధ్య వయసు గల మహిళలు మాత్రమే అర్హులు. వీరు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని యాజమాన్యం కోరింది.

సంకల్ప సిద్ధిని విజయవంతం చేయండి

నిండ్ర/నాగలాపురం/పిచ్చాటూరు: సంకల్ప సిద్ధి కార్యక్రమాన్ని మండల స్థాయి అధికారులు విజయవంతం చేయాలని పాల్గొని విజయవంతం చేయాలని నిండ్ర ఇన్‌ చార్జి ఎంపీడీవో సతీష్ చెప్పారు. ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఉదయం పది గంటలకు జరిగే సంకల్ప సిద్ధి కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు హాజరు కావాలని కోరారు. ఎంపీడీవో ఆవరణలో ఉదయం 10 గంటలకు సంకల్పసిద్ధి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు ఎంపీడీవో కార్యాలయ సూపరింటెండెంట్ కోమలేశ్వరి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు తప్పకుండా హాజరు కావాలని ఆమె కోరారు. అలాగే పిచ్చాటూరు ఎంపీడీవో కార్యాలయంలో కూడా ఉదయం 10 గంలకు సంకల్ప సిద్ధి కార్యక్రమం జరగనుంది.

జీడీఎస్‌ల అర్ధనగ్న ప్రదర్శన



నగరి: నగరిలో మంగళవారం తపాలా ఉద్యోగులు అర్ధనగ్న ప్రదర్శన జరిపారు. తమ డిమాండ్ల పరిష్కారం కోసం గత వారం రోజులుగా దేశవ్యాప్త సమ్మె చేస్తున్న సంగతి విదితమే. ఇందులో భాగంగానే నగరి తపాలా కార్యాలయం వద్ద అర్ధనగ్న ప్రదర్శన చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరవాలని తమ సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నగరి, నిండ్ర, విజయపురం మండలాల గ్రామీణ తపాలా ఉద్యోగులు పాల్గొన్నారు.

వెనకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

సదుం: స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో మంగళవారం 2017 నేషనల్ అసెస్మెంట్ సర్వేపై ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు విద్యాశాఖ రాష్ట్ర సంచాలకులు సంధ్యారాణి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. విద్యార్థుల్లో సామర్థ్యాలు గుర్తింపు, వెనకబడిన విద్యార్థులకు ప్రత్యేకంగా నిర్వహించాల్సిన కృత్యాలు, టీచర్స్ లర్నింగ్ మెటీరియల్స్, డిజిటల్ బోర్డుల వినియోగం, బోధనలో మెలకువలు తదితర ప్రధానాంశాలపై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంఈవో శ్రీరాములు, సీఆర్పీలు, ఎమ్మార్సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో రేషన్ సరఫరా చేయాలి



పుంగనూరు రూరల్ : సకాలంలో కార్డుదారులకు నిత్యావసర వస్తువులను రేషన్‌షాపు డీలర్లు సరఫరా చేయాలని సీఎస్ డీటీ హరిప్రసాద్ సూచించారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన డీలర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉదయం నుంచి రాత్రి 7 గంటల నుంచి ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. సరుకుల పంపిణీలో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. డీలర్లు ప్రతి నెల 25లోపు బ్యాంకుల్లో డీడీలు తీసి కార్యాలయంలో ఇవ్వాలన్నారు.

ఆర్టీసీ రాయితీలను సద్వినియోగం చేసుకోవాలి



పుంగనూరు రూరల్ : ఆర్టీసీలో ఉన్న రాయితీ పథకాలను ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని మదనపల్లె ఆర్టీసీ-2 డిపో మేనేజర్ కె.పెద్దన్నశెట్టి సూచించారు. మంగళవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికులను కలిసి వనితా కార్డు తీసుకోవడం వల్ల లభించే ప్రయోజనాలను వివరించారు. ఆయన మాట్లాడుతూ రూ. 250 చెల్లించి నవ్య క్యాట్‌కార్డు తీసుకుంటే చార్జీలో 10 శాతం రాయితీ ఉంటుందన్నారు. ఆర్టీసీలో ప్రయాణించి ప్రమాదం జరిగితే రూ. 1.75 లక్ష చెల్లిస్తారన్నారు. నవ్య కార్డును రూ. 150 చెల్లించి రెన్యువల్ చేసుకుంటే బీమా రూ. 2 లక్షలు వర్తిస్తుందన్నారు. వనితా ఫ్యామిలీకార్డుకు రూ. 100 చెల్లిస్తే అన్ని రాయితీలు పొందవచ్చునన్నారు. రూ. 600 చెల్లించి విహారీ కార్డు కొనుగోలు చేస్తే 50 శాతం రాయితీ పొందవచ్చునన్నారు.

స్కూల్ బస్సుకు తృటిలో తప్పిన ప్రమాదం

చౌడేపల్లె : మండలంలోని ఓ ప్రైవేటు స్కూల్‌కు చెందిన బస్సు ప్రమాదానికి గురైంది. కాగతి పంచాయతీ అన్నెపల్లె నుంచి కెంగనపల్లెకు విద్యార్థులను తీసుకురావడానికి వెళుతుండగా అదుపుతప్పి పొలంలో కంచె కోసం ఏర్పాటు చేసిన రాతిస్తంభాలకు ఢీకొని ఒరిగిపోయింది. స్తంభాలు లేకపోయి ఉంటే బోల్తాపడి ప్రమాదం జరిగి ఉండేది. ఆ సమయంలో బస్సులో 35 మంది విద్యార్థులున్నారు. డ్రైవర్ రెడ్డెప్ప(22)ను గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు దేహశుద్ధి చేయడంతో పరారయ్యాడు.

మట్టి వినాయకులతో పర్యావరణాన్ని కాపాడుదాం



చౌడేపల్లె: మట్టి వినాయకులను వాడి పర్యావరణాన్ని కాపాడుదామని రూరల్ అవేర్‌నెస్ ఫోక్ ఆర్గనైజేషన్ సభ్యులు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక బస్టాండ్‌లో వారు మాట్లాడుతూ రసాయనాలతో తయారు చేసిన వినాయకులను వాడటం వల్ల పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందన్నారు. కార్యక్రమంలో కళాకారులు రవిశంకర్, ప్రశాంత్‌కుమార్, కళ్యాణ్ పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో పాడి ఆవు మృతి



రామసముద్రం: విద్యుదాఘాతంతో పాడి ఆవు మృతి చెందిన ఘటన మంగళవారం రామసముద్రం మండలంలో జరిగింది. మండలంలోని ఆర్.నడింపల్లె పంచాయతీ కమతంపల్లెలో రామకృష్ణకు చెందిన పాడి ఆవు మేత మేస్తుండగా విద్యుత్ వైరు తగిలి షాక్‌కు గురై మృతి చెందింది.

వైసీపీ బలోపేతమే లక్ష్యంగా బూత్ కమిటీలు

సోమల: వైసీపీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేయడానికి బూత్ కమిటీలు ఏర్పాటు చేసినట్లు జడ్పీ మాజీ వైస్ చైర్మన్ పెద్దిరెడ్డి తెలిపారు. మంగళవారం సోమలలో వైసీపీ నాయకులతో ఆయన మాట్లాడుతూ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా బూత్ కమిటీలు ఏర్పాటు చేశామన్నారు. సదుంలో జరిగే బూత్ కమిటీ సభ్యుల సమావేశానికి శనివారం కార్యకర్తలు తరలిరావాలన్నారు. సమావేశంలో సింగల్‌విండో అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రావు, మండల వైసీపీ అధ్యక్షుడు గంగాధరం, నాయకులు నాగేశ్వర్‌రావు, రాజారెడ్డి, సాంబశివయ్య, శ్రీరాములు, ప్రదీప్, సురేంద్రరెడ్డి, రాజ, రవీంద్ర పాల్గొన్నారు.

నవభారత నిర్మాణానికి కృషి చేద్దాం

పుంగనూరు రూరల్/చౌడేపల్లె : నవభారత నిర్మాణ సిద్ధి కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లడానికి కృషి చేద్దామని సర్పంచ్ ప్రేమావతి కోరారు. మంగళవారం మండలంలోని గుడిసెబండ పంచాయతీ కార్యాలయంలో జరిగిన సంకల్పసిద్ధి కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులు, మహిళా సంఘ సభ్యులతో స్వచ్ఛభారత్, పేదరిక రహిత, అవినీతికి వ్యతిరేకంగా నడవాలని, ఉగ్రవాదాన్ని తరిమివేయాలని, కులమతాలకు అతీతంగా జీవిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుజాత, వీఆర్వో వెంకటముని, మహిళాసంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఇదిలావుండగా చౌడేపల్లె ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం సంకల్పసిద్ధి జరుగుతుందని ఎంపీడీవో శంకరయ్య తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మహాత్మాగాంధీ క్విట్ ఇండియా స్ఫూర్తితో పరిశుభ్రత, అందరికీ మరుగుదొడ్లు, పేదరిక నిర్మూలన, అక్షరాస్యత, నీరు మీరు, లంచం ఇవ్వను.. తీసుకోను అనే అంశాలతో అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులతో ప్రతిజ్ఞ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఆయన పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్, కార్యదర్శులు, వెలుగు సభ్యులతో కలిసి మహా సంకల్ప ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సర్పంచ్ మునిరత్నం, ఈవోఆర్డీ విద్యా సాగర్, ఏపీఎం నరోత్తమరెడ్డి పాల్గొన్నారు.





గుడిసెబండలో మాట్లాడుతున్న సర్పంచ్ ప్రేమావతి, చౌడేపల్లెలో మహాసంకల్ప ప్రతిజ్ఞ

బ్యాంకుల విలీనానికి నిరసనగా ధర్నా



పుంగనూరులో ధర్నా చేస్తున్న ఎస్‌బీఐ అధికారులు

పుంగనూరు: బ్యాంకింగ్ రంగంలో కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక సంస్కరణలకు నిరసనగా బ్యాంకు ఉద్యోగులు మంగళవారం పుంగనూరు ఎస్‌బీఐ ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ బ్యాంకులను నిర్వీర్యం చేసి ప్రైవేటీకరించేదుకు ప్రభుత్వం ఈ సంస్కరణలను చేపడుతున్నట్లు ఆరోపించారు. పెద్దపెద్ద కంపెనీలు డబ్బుల ఎగవేతలే ఇందుకు కారణమైతే, అందుకు బ్యాంక్ అధికారులు, సిబ్బందిపై నెట్టడం సరికాదన్నారు. పటిష్టీకరణ పేరుతో పీఎస్‌బీల విలీన ప్రయత్నాలను ఉద్యోగసంఘాలు వ్యతిరేకిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో బ్యాంక్ అధికారులు దేవరాజులు, రామయ్య, రమణ, శరణ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే పుంగనూరు, రామసముద్రం, చౌడేపల్లె, సోమల మండలాల్లోని బ్యాంకులు ఉద్యోగుల సమ్మెతో మూతబడ్డాయి.

ఏడో రోజుకు చేరిన తపాలా సిబ్బంది సమ్మె

చౌడేపల్లె: తపాలా జీడీఎస్ సిబ్బంది సమ్మె ఏడో రోజుకు చేరింది. మంగళవారం తపాలా కార్యాలయం ఎదుట సిబ్బంది కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంతో చర్చలు విఫలం కావడంతో సమ్మెను ఉధృతం చేస్తామన్నారు. కమలేష్ చంద్ర జీడీఎస్ కమిటీ సిఫార్సులకు హామీ ఇచ్చేవరకు సమ్మె కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో తపాలా ఉద్యోగ సంఘ నాయకులు కృష్ణమూర్తి, శివ, ముద్దప్ప, కృష్ణమూర్తి, సుబ్రహ్మణ్యం, వసంత లక్ష్మి, సబీనా, అరుణ పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న తపాలా సిబ్బంది

ఆరోగ్యంపై నిర్లక్ష్యం వద్దు

సోమల: ఆరోగ్యంపై నిర్లక్ష్యం చూపరాదని, చిన్న ఆరోగ్య సమస్య ఎదురైనా వెంటనే వైద్యులను సంప్రదించి చికిత్స పొందాలని సబ్‌యూనిట్ అధికారి రఫి సూచించారు. మంగళవారం నెల్లిమంద పాఠశాలలో విద్యార్థులకు సీజనల్ వ్యాధులపట్ల అవగాహన కల్పించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, జాగ్రత్తలు పాటిస్తే వ్యాధుల నుంచి రక్షించుకునేందుకు వీలుంటుందన్నారు. అలాగే శెట్టిపల్లె, ఎగువపల్లెల్లో సీజనల్ వ్యాధులపట్ల అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీహెచ్‌వో అభిమన్యు, వైద్యసిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

సోమల: ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు కార్పొరేషన్ల రుణాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. నంజంపేట, కందూరు సప్తగిరి గ్రామీణ బ్యాంకుల్లో రుణాల కోసం 216 మంది దరఖాస్తులు చేసుకోగా 122 మంది హాజరయ్యారు. సోమల కార్పొరేషన్ బ్యాంక్, ఎస్బీఐ ఉద్యోగులు సమ్మెలో ఉండటంతో బుధవారం ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో శ్రీనివాసులు తెలిపారు.

ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలి

పుంగనూరు : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వశాఖల్లో ఖాళీ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని డీవైఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ట్రావెలర్స్ బంగ్లాలో వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వశాఖల్లో 16 లక్షల ఉద్యోగ ఖాళీలు ఉన్నాయన్నారు. ప్రతి యేటా డీఎస్సీ విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు జగదీశ్, నవీన్, ఈశ్వర్, శివకుమార్, చరణ్, గిరిబాబు పాల్గొన్నారు.

నడింపల్లె రోడ్డును మరమ్మతు చేయండి



నడింపల్లె రోడ్డులో ధర్నా చేస్తున్న గ్రామస్తులు

రామసముద్రం: మండలంలోని నడింపల్లె రోడ్డును బాగు చేయాలని నడింపల్లె యూత్ సభ్యులు మంగళవారం రోడ్డుకు అడ్డంగా కంపలు, రాళ్లు వేసి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్నేళ్లుగా రోడ్డు మరమ్మతు పనులు చేయకపోవడంతో రోడ్డు గుంతలమయమైందన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి నడింపల్లె రోడ్డుకు మరమ్మతు పనులు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో విశ్వనాథ్, జయకుమార్, వి.ఈశ్వర్, విజయ్‌కుమార్, రాజశేఖర్, రెడ్డిశేఖర్, లక్ష్మీపతి, సీహెచ్.ఈశ్వర్‌రెడ్డి, మధు, వేణు, శంకర్, ఉదయ్‌కుమార్, బాస్కర్, ప్రశాంత్ పాల్గొన్నారు.

సినిమా గైడ్

వెంకటేశ్వర	ఆనందో బ్రహ్మ
తాజ్‌మహల్	జయ జానకి నాయక
గోకుల్	నేనే రాజు నేనే మంత్రి
ఎంఎస్ఆర్	లై